

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 279 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, జనవరి, 11, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసుపై గులాబీ బాస్ ఆరా

### ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్‌ను కలిసిన కేటీఆర్..

**హైదరాబాద్,జనవరి, 10, తెలంగాణ పత్రిక :** ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌లో బీఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సాయంత్రం కలిశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా) ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌ని బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి, బాల్క సుమన్, పట్లోల్ల కార్తీక్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు అంశాలను కేసీఆర్‌కు కేటీఆర్ వివరించారు. నిన్న జరిగిన ఏసీబీ విచారణతో పాటు తాజా పరిమాణలపై గులాబీ బాస్‌తో కేటీఆర్ చర్చించినట్లు సమాచారం. కాగా, ఫార్ములా ఈ-కార్ రేస్‌కు సంబంధించి గురువారం ఉదయం ఏసీబీ విచారణకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరైన విషయం విదితమే. నలుగురు అధికారుల బృందం రెండు సెషన్లలో సుమారు 7 గంటల పాటు విచారణ జరిపారు. రేస్‌కు తర్వాత జరిగిన అగ్రిమెంట్లు, లావాదే వీలపై ఆరా తీసినట్లు సమాచారం. అలాగే.. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానూ కేటీఆర్‌కు అధికారులు ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు కేటీఆర్ ఓపిగ్గా సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. కేసు విషయంలో ఏసీబీ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని కేటీఆర్ చెప్పారు. ఇదిలా ఉం టే.. హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఏసీబీ విచారణకు హాజరయ్యారు.

## కాలుష్యరహిత సిటీగా హైదరాబాద్

### సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్



- -కాలుష్యకారక వాహనాలు అవుటర్ రింగ్ రోడ్డు వెలుపల
- -సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళలకు తోడ్పాటు
- -ప్రపంచ నగరాలకు పోటీగా హైదరాబాదును నిలబెడతాం

**హైదరాబాద్,జనవరి, 10, తెలంగాణ పత్రిక :** హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్ర మండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్లో నిర్వహించారు. ఈ సమావే శానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా సీఐఐ ప్రతినిధులతో ముఖ్య మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనా లను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగా ణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు.

## ఇండియా బ్లాక్ శాశ్వతం



### ఎన్నికల్లో పోటీ కోసం కాదు..: ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్, జనవరి 10 :** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు.

## బెనిఫిట్ షోలు రద్దుచేశామని.. ప్రత్యేక షోలకు అనుమతులేంటి..?



### హైకోర్టు అసంతృప్తి

**హైదరాబాద్,జనవరి,తెలంగాణ పత్రిక :** గేమ్ చేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై తెలంగాణ హైకోర్టులో నేడు విచారణ జరిగింది. సంధ్య థియేటర్ తొక్కిస లాట ఘటన దృష్ట్యా సినిమా ప్రత్యేక ప్రదర్శన లకు అనుమతిపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామ ంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడం ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత తెల్ల వారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునఃసమీక్షించాలని తెలిపింది. ఈ నేపథ్యం లో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఉన్నతన్యాయస్థానం ఆదేశించింది. భారీ బడ్జె ట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి వసూ లు చేయాలనుకోవడం సరికాదని పేర్కొంది. సినిమాలకు వచ్చే ప్రేక్షకుల భద్రతను దృష్టిలో పెట్టుకొని బెనిఫిట్, ప్రత్యేక షోలకు అనుమతించొద్దని ధర్మాసనం సూచించింది. ఈక్రమంలోనే తదుపరి విచారణ ఈ నెల 24వతేదీకి రాష్ట్ర హైకోర్టు వాయిదా వేసింది.కాగా, గేమ్ చేంజర్ సినిమా టికెట్ ధరల పెంపు,స్పెషల్ షోలపై తెలం గాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 8న ఇచ్చిన సినిమా టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతిస్తూ జారీ చేసిన ఉత్వర్వులను సవాల్ చేస్తూ గొర్ల భరత్ రాజ్ అనే వ్యక్తి లంచ్ మోషన్ పిటి షన్ ధాఖలు చేశారు. జస్టిస్ బి.విజ య్‌సేన్ రెడ్డి నిన్న, ఇవాళ విచారణ చేపట్టారు.

## మరోసారి కుంగిన గోషామహల్ చాక్వాడి నాలా

**హైదరాబాద్,జనవరి,తెలంగాణ పత్రిక :** గోషామహల్‌లో స్థానికంగాఉన్న ప్లైవుడ్ దుకాణాల ముందు ఉ న్న చాక్వాడి నాలా మరోసారి కుంగిపోయింది. దీంతో క్రషర్ లారీ నాలాలో కూరుకు పోయింది.

లారీ డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. గతంలో ఇదే ప్రాంతంలో చాక్వాడి నాలా కుంగిపోయింది. ఆ నాలా పనులు చేస్తుం డగా. . ఇప్పుడు మరోసారి నాలా కుంగింది. నాలా పనుల నిమిత్తం క్రషర్‌ను తీసుకొచ్చిన లారీనే కూరుకుపోయింది. నాలాలో ఆ లారీ ఇరుక్కుపోయినప్పటికీ, డ్రైవర్ ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు.



## కేటీఆర్ ఏమైనా ఫ్రీడం ఫైటరా..



- ఆ రెండు పార్టీలు.. పొలిటికల్ డ్రామాలు
- కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు మళ్లించిన కేటీఆర్
- చర్యలు తీసుకునే ధైర్యం లేని సీఎం
- అడ్డగోలుగా తిడుతున్నా.. చలనం లేని రేవంత్
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్,జనవరి,10, తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేబినెట్ ఆమోదం లేకుండానే కోట్ల నిధులు దారి మళ్లించిన మాజీ మంత్రి కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమర యోధుడా? ఈ ఫార్ములా రేస్ స్కాంలో కేటీఆర్ వ్యవహరిస్తున్న తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం కరీంనగర్‌లో మీడియా తో మాట్లా డారు. కేబినెట్ అనుమతి లేకుండా సర్కార్ సొమ్మును అప్పనం గా ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు.

ఆర్థిక శాఖ అనుమతి లేకుండా నిధులు ఎలా విడుదల చేశా రని, తప్పు చేసి కప్పి పుచ్చుకోవడానికి రూ.700 కోట్ల లాభం వచ్చినట్లు డ్రామాలా డుతు న్నారన్నారు. రూ.700 కోట్ల లాభం ఎట్లా వచ్చిందో లెక్క చెప్పాలని, లాభం వచ్చినసొమ్ము యాడఉ ందో ప్రజల ముందుంచాలని అన్నారు.

**అడ్డగోలుగా తిడుతున్నా.. చలనం లేని రేవంత్:**

ఒక సీఎంను లొట్టపీసు సీఎం, చిట్టినాయుడు, సన్నాసి అంటూ తిడుతున్నాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవ డం లేదో అంతు చిక్కడం లేదని సంజయ్ అన్నారు. కేటీఆర్ తిడుతున్నా సీఎంలో చలనంలేదని, అరెస్ట్ చేయకుండా విచారణ పేరుతో జాప్యం చేయడాన్ని చూస్తుంటే అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కేసీఆర్‌తో రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నట్లు అనుమానం వస్తుందన్నారు.

**ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్న కేసీఆర్:**

బీఆర్ఎస్ సర్కార్ చేసిన స్కామ్‌లు తెరపైకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టి వస్తున్నారని బండి ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఈ రెండు పార్టీల రాజకీయ డ్రామాలను ఎండగడతామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల అవినీతిని, కేసీఆర్ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు.



## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్ న్యూస్..

### భారీగా నిధులు విడుదల

**హైదరాబాద్,జనవరి,తెలంగాణ పత్రిక :** దేశంలోని వివిధ రాష్ట్రాలకుకేంద్రం శు భవార్త చెప్పింది.పన్నుల్లో వాటా కింద శు క్రవారం రాష్ట్రాలకు నిధులు విడుదల చేసిం ది. మొత్తం రూ.1,73,030 కోట్లు విడుద ల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందు లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.7002 కోట్లు, తెలంగాణకు రూ.3,637 కోట్లు విడుదల చేసింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా.. నిధుల కేటా యింపుపై తెలంగాణ ప్రభుత్వంఅసహనం గా ఉన్నట్లు తెలుస్తోంది. అందులో సగం కూడా తెలంగాణకు కేటాయించక పోవడంపై సీఎం సహా మంత్రులు కూడా మండిపడుతున్నట్లు తెలుస్తోంది.

## యాదగిరిగుట్టలో వైభవంగా ఉత్తర ద్వార దర్శనం..



**యాదగిరిగుట్ట,జనవరి, 10, తెలంగాణ పత్రిక :** తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టశ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పురస్కరి ంచుకుని స్వామివారి ఉత్తర ద్వార దర్శనం వేడుక వేలాది మంది భక్త జనం మధ్య వైభవంగా సాగింది. వేకువ జామున 5: 30గంటలకు స్వామివారు ఆలయ ఉత్తర రాజగోపురం నుంచి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి ఉత్తరద్వార దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి చలిని సైతం లెక్క చేయకుం డా తరలివచ్చిన భక్తులు ఉత్తర రాజగోపురం నుంచి శ్రీవారు దర్శనం లభించగానే గోవింద నామస్మరణల తో భక్తీ పారవశ్యంతో పులకించారు. భక్తుల గోవింద నామస్మరణలు,నామో నారసింహ స్మరణలతో యాద గిరికొండ ప్రతిధ్వనించింది. స్వామివారి ఉత్తర ద్వారా దర్శనానికి స్థానిక ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిలు హాజరయ్యా రు. ఉత్తర ద్వార దర్శనానికి భారీ సంఖ్యలో తరలివ చ్చిన భక్తులకు దేవస్థానం అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఇబ్బంది కల్గకుండా లక్షపుష్పార్చన, ఆర్జిత సేవలు రద్దు చేశారు. దేవ స్థానంలో నేటి నుంచి ఈనెల 15 వరకు అధ్యయనోత్సవాలు కొనసాగను న్నాయి.

## శ్రీ కరిగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10( తెలంగాణ పత్రిక)వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉప్పల్ లోని శ్రీ వేంకటేశ్వరుని ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ నిర్వాహకులు శ్రీనివాస్ శర్మ వెంకటేశ్వర పంతులు శ్రీనివాస్ పంతులు ,మధుకర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి హనుమంత్ ,శ్రీనివాస్ రెడ్డి , ఆంజనేయులు గౌడ్ , ఆనంద్ , సంతోష్ ,చారి రాఘవేందర్ పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా :ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 ( తెలంగాణ పత్రిక)ఆశ వర్కర్ల సమస్యల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. డాక్టర్ ఏ ఎస్ ఆర్ నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశావర్కర్లు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తమ డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తాలని వారు అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆశా వర్కర్లవి న్యాయమైన డిమాండ్ అని వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ నియోజకవర్గ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీజేపీ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన చెప్యాల వెంకట్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గజ్వేల్ పట్టణానికి చెందిన చెప్యాల వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డిని గజ్వేల్ లో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నేతలు అందరితో కలిసి, సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, మెదక్ పార్లమెంట్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు, సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ కు, గజ్వేల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు అందరికీ, గజ్వేల్ పట్టణ బీజేపీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్వామి, వెంకటేష్ చారి, వెన్నెల స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 ( తెలంగాణ పుత్రిక): వైకుంఠ ఏకాదశి సందర్భంగా రామంతాపూర్ లోని శ్రీ రామసహిత సత్య నారాయణ స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఈఓ విజయ భారతి,దేవాలయ ట్రస్టీ ఛైర్మెన్ నర్సింహా రెడ్డి ,ఆలయ ధర్మకర్తలు గూడా మణి విజయ్ భాస్కర్ గంగ పుత్ర ,ముత్యాల బాబు ,బులెట్ అశోక్ ,పూస సత్యనారాయణ,అంబికా ,కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్ , వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,నామ్ రాజీరెడ్డి సతీష్ గౌడ్ ,సత్తి రెడ్డి షాగా శ్రీధర్ , సందీప్ ,భాస్కర్ ,జిల్ల ,అరుణ్ సాయి ,లింగం సంధ్య రాణి ,శంకర్ ,పాల్గొన్నారు.



## భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ. 12000 ల హామీని వెంటనే అమలు చెయ్యాలి

### - లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో ఎంపిక చేయాలి

### - అమ్ముల బాల్ నర్సయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు

కుకునూరుపల్లి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ. 12000 లు ఇస్తామన్న ప్రభుత్వ హామీని వెంటనే అమలు చెయ్యాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం సిపిఎం పార్టీ తిప్పారం గ్రామ శాఖ సమావేశం సాయికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బాల్ నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు రూ. 12000 లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తీరా అమలు చేయడానికి ఉపాధిహామీ పనిదినాలు కొలమాణంగా తీసుకోవడం సరికాదని అన్నారు. ఉపాధిహామీలో కనీస వేతనం లేక, సకాలంలో డబ్బులు రాక, పనులు కల్పించక పోవడం, పని ప్రదేశాలలో సౌకర్యాలు లేని కారణంగా, భూమిలేని పేదలు ఇతర పనులకు వెళుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు భూమిలేని పేదలకు, వ్యవసాయ కూలీలకు రూ. 12000 లు ఇస్తామని చెప్పితే, ప్రజలు నమ్మి, ఓట్లు వేసి కాంగ్రెస్ ను గెలిపించారని గుర్తు చేసారు. ఉపాధిహామికి సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలకు రూ. 12000 లు ఇవ్వాలని, లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చెయ్యాలని కోరారు. కుంటి సాకులతో



లబ్ధిదారులను కుదించే చర్యలు చేపట్టవద్దని అన్నారు. మున్సిపాల్టీలలో చేర్చిన గ్రామాలు, పట్టణాలలో, పనులు లేక ప్రజలు ఉపాధి కోల్పోయారని, వారిని కూడ వ్యవసాయ కూలీలుగా గుర్తించి అర్హులైన వారందరికి న్యాయం చెయ్యాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూమిలేని పేదలకు, వ్యవసాయ కూలీలకు రూ. 12000 ల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొమురయ్య, ప్రభాకర్, కనకయ్య, శాఖ కార్యదర్శి నరహరి, సభ్యులు అమృత్, బాగ్యవ్వ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

### బిఆర్ఎస్ నాయకులు అలుగునూరి ఈదయ్య

తెలంగాణ పత్రిక,మాడ్గులపల్లి జనవరి 10:రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి బిఆర్ఎస్ నాయకులు అలుగునూరి ఈదయ్య.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 18 కి ఎకరాకు 7500 చొప్పున రైతులకు అందిస్తామని చెప్పి సంవత్సరం పూర్తయిన ఒక్క నయా పైసా ఇవ్వకుండా సర్వేల పేరుట కాలయాపన చేస్తూ, వానాకాలం పంటకు రైతు భరోసా, ఈ యాసంగి పంటకు కూడా రైతు భరోసా, ఇవ్వకుండా సంక్రాంతికి ఇస్తాం 26 జనవరి కి ఇస్తామని కాలయాపన చేయడం రైతులను ఇంకా మోసం చేయడమేనని, మరో కొద్ది రోజులలో స్థానిక సంస్థల ఎలక్షన్లు నోటిఫికేషన్ విడుదలవుతుంది అప్పుడు మళ్ళీ కొత్త డ్రామా చేయడానికి,ఎలక్షన్ కోడ్ పడ్డది మేము రైతు భరోసా అందిద్దామంటే ప్రతిపక్షాలు



ఇవ్వొద్దంటున్నారు అని రాజకీయం చేయటం కొరకే ఈ కాలయాపనని అన్నారు, రైతులు పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద అప్పు చేసి సాగు చేస్తున్నారని ఇప్పటికే 80 శాతం వరి నాట్లు పూర్తయిన నేటికీ రైతులకు ఇవ్వాల్సిన వానాకాలం యాసంగి రెండు పంటలకు ఇవ్వాల్సిన 15 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు,అదేవిధంగా ప్రభుత్వం సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులకు క్వింటాకు 2320 రూపాయలు మాత్రమే మద్దతు ధర మాత్రమే ఖాతాలో జమ చేసి ఇవ్వాల్సిన 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాలో జమ కాలేదని అవి కూడా జమ చేయాలని రైతు అలుగునూరి ఈదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అభాగ్యులను ఆదుకోవడమే ఎస్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

### - ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):అనాథలు, అభాగ్యులకు మానవత్వంతో ఆదుకొని తమ వంతు సహాయం చేస్తూ భవిష్యత్తుపై భరోసాను కల్పించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో తల్లి మరణించి తండ్రి మతిస్థిమితం కోల్పోయిన ముగ్గురు పిల్లలకు నిత్యావసర సరుకులు, బట్టలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబం దర్శనం నాగమణి, నర్సి%శీ%లు దంపతులకు రాజేందర్, హరికృష్ణ, చందు ముగ్గురు పిల్లలు ఉన్నారని, భార్య భర్తలు రోజు వారి కూలీ చేసుకుంటూ బ్రతుకుతుండేవారని, పది రోజుల క్రితం అనారోగ్యంతో నాగమణి అస్వస్థకు గురై ఆరు రోజుల క్రితం గాంధీ ఆసుపత్రిలో మరణించడం చాలా బాధాకరం అన్నారు. నాగమణి భర్త నర్సింలు మతిస్థిమితం కోల్పోయి నాగమణి అంత్యక్రియలు కూడా పాల్గొనకుండా ఎక్కడికో వెళ్లిపోయడని, గురువారమే గ్రామస్తులు ఇంటికి తీసుకొచ్చారని, అతనికి భార్య మరణించిన విషయం కూడా తెలియకపోవడం ఎంతో విషాదకరం అన్నారు. వీరిది కడుపేదరిక కుటుంబం కావడంతో నాగమణి



అంత్యక్రియలు గ్రామస్తులు చాందాలు వేసుకొని నిర్వహించారని, వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని, కనీసం నివాసం ఉండే ఇల్లు కూడా శిధిలావస్థలో అధ్వానంగా ఉందని, కాబట్టి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా మా వంతు సహాయం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ముగ్గురు అబ్బాయిలను ఆదుకోవడానికి మానవతవాదులు, ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, జర్నలిస్ట్ మన్నె గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు బాకి నర్సింలు, బాకీ బాలేష్, పిట్ల స్వామి గ్రామస్తులు స్రవంతి, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల కొరకు ప్రత్యేక రైలు భోగి ఏర్పాటు..

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపిన గురు స్వాములు...

హుజురాబాద్ జనవరి 10 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి స్థానిక రైల్వే స్టేషన్ వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్రను నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలలు ధరించి 41 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను తీసుకొని ప్రతినిత్యం అయ్యప్ప స్వామిని స్మరించుతూ భక్తిపారవశంతో భజన కార్యక్రమాలను, పడిపూజలను నిర్వహించిన అయ్యప్ప స్వాములు ఇరుముడిని కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనం కోసం అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పాదయాత్రగా రైల్వే స్టేషన్ వరకు బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు అయ్యప్ప స్వాములకు భారీగా స్వాగతం పలికారు. జమ్మికుంట పట్టణం నుండి శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రైల్వే అధికారులతో ప్రత్యేక చొరవ తీసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి భోగిని జమ్మికుంట నుండి ఏర్పాటు చేసి దానిని వరంగల్ లో అటాచ్




చేసే విధంగా మాట్లాడి ఒప్పించి అయ్యప్ప స్వాముల కోరికను మన్నించి వారికోసం భోగిని ఏర్పాటు చేయడం పట్ల గురుస్వాములు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## బీరప్ప గడ్డ శ్రీ తేనె లక్ష్మీనరసింహస్వామి , ఉప్పల్ సీత రామచంద్ర స్వామి, కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం ల లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 (తెలంగాణ పత్రిక) వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ శ్రీ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో , ఉప్పల్ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు ఉప్పల్ శ్రీరామ కాలనీ లోని శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముషం శ్రీనివాస్ ,ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , ముషం, బాచుపల్లి నిరంజన్, జట్ట కిషోర్, శ్రీనివాసరెడ్డి, పంగ మహేందర్ రెడ్డి ,చింతల నరసింహారెడ్డి దేవాలయ నిర్వాహకులు మొదలగుర పాల్గొన్నారు



## నేడు విద్యుత్తు బంద్

తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (జనవరి 10) వైరా సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి,సుందర్ కుమార్ పత్రిక ప్రకటనలో శుక్రవారం, వైరా టౌన్ –1ఫీడర్ లో మరమ్మతుల కారణంగా లీల సుందరయ నగర్, మధు కాన్వెంట్, కాలేజీ,బ్రాహ్మణ పల్లి, బోడేపూడి కాలనీ, మధిర రోడ్,వాసవి సినిమా హాల్, ఎంపీడీవో ఆఫీస్ పరిసర ప్రాంతంలో ఉదయం 8.30నుండి 11.30వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి

## ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయండి :ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సదర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయం ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 ( తెలంగాణ పత్రిక) :రామాంతపూర్ డివిజన్ వైకుంఠ ఏకాదశి సదర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి ఇంద్రానగర్ శ్రీ రమాసహితా సత్యనారయణ స్వామీ అలయం లో, గొఖలే నగర్ వేంకటేశ్వర స్వామీ అలయాలను సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్ ,చాంద్ పాషా ,వెంపటి శ్రీను,ఆలే రమేష్ ,మద్దురి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,రవి,గౌతమ్,జెసిబి రాజు,సురేష్ ,వంశీ యాదవ్ తదితరులు పాల్గోన్నారు

## సింగరేణి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




మందమర్రి టౌన్ జనవరి 10 (తెలంగాణ పత్రిక)సింగరేణి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మందమర్రి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాల (ఎయిడెడ్) ఆవరణలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు జే.పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించిన ఈ పోటీలో 128 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 26 రిపబ్లిక్ డే వేడుకలలో సింగరేణి అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దయాకర్, ఏ.శ్రీనివాస్, జయశ్రీ, దేవి, అనిత, మాధవి, అనుపమ, కల్పలత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు.



పోతంగల్ ( తెలంగాణా పత్రిక) జనవరి 10: మండల కేంద్రంలో భూదేవీ, శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. భక్తులు ఉత్సవ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పంచా అమృత నైవేద్యాలతో స్వామివారికి, అమ్మవారికి బక్తులు పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయాలన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. శనివారం నిర్వహించే స్వామీ వారి కళ్యాణానికి ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా బక్తులు స్వామివారి కళ్యాణానికి అదిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు కోరారు.

# సంపాదకీయం

## రష్యా గ్యాస్ రవాణా నిలిపివేత!

మరికొద్ది వారాల్లో ఉక్రెయిన్–రష్యా సంక్షోభం నాలుగో సంవత్సరంలో ప్రవేశించనుంది. ఒప్పంద గడువు ముగియటంతో తూర్పు ఐరోపా దేశాలకు సరఫరా అవుతున్న రష్యా సహజవాయువును తమ భూభాగంలోని పైప్‌లైన్ నుంచి జనవరి ఒకటి నుంచి నిలిపి వేస్తున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. ఒప్పంద పునరుద్ధరణ సంప్రదింపులకు ససేమిరా అంది. ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమైన దిగా వర్ణించింది. ఈ చర్య ద్వారా రష్యాను ఆర్థికంగా దెబ్బ తీసి, పోరు నిలిపివేసేందుకు ఒత్తిడికి పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఇప్పటికే అనేక ఐరోపా దేశాలు ఆంక్షల అమల్లో భాగంగా రష్యా నుంచి గ్యాస్ కొనుగోళ్లు నిలిపివేసిన సంగతి తెలిసిందే. చట్టపరంగా లేదా సాంకేతికంగా చేయగలిగిందేమీ లేదని రష్యా పేర్కొన్నది. ఈ పరిణామంతో ఇప్పటికే గణనీయంగా పడిపోయిన ఎగుమతులు మరింతగా తగ్గనున్నాయి. దీని వలన రష్యాకు జరిగే నష్టం కంటే గ్యాస్ దిగుమతి చేసుకొనే దేశాల మీద ఆర్థిక భారం పడనుందని విశ్లేషణలు వెలువడ్డాయి. మూడు సంవత్సరాలుగా పశ్చిమ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షల వలన తనదైన తీరులో పుతిన్ పరిస్థితికి తగినట్లుగా కొత్త మార్కెట్లను వెతుకుతున్నాడు. ఈ పైప్‌లైన్ ద్వారా రష్యాకు ఏటా ఐదు బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్‌కు ఒక బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చేది. టర్కీ ద్వారా మరోపైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న రష్యన్ గ్యాస్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఐరోపాకు రష్యా నుంచి జరుగుతున్న 35 శాతం సరఫరాలకు ఇప్పుడు పదికి పడిపోయాయి. తమ రెండు దేశాల మధ్య సాగుతున్న పోరుకు త్వరలో ముగింపు పలకనున్నట్లు రష్యా అధినేత పుతిన్, ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ 2024 సంవత్సర ముగింపులో ప్రకటించారు తప్ప ఎలా అన్నది చెప్పలేదు. తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ పోరుకు స్వస్తి పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. మరోవైపు పదవి నుంచి దిగిపోతున్న తరుణంలో జో బైడెన్ ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో ఆయుధాలతో పాటు ఆరుబిలియన్ డాలర్ల గ్రాంట్ అందచేయనున్నట్లు ప్రకటించాడు. మూడు సంవత్సరాల సైనిక చర్యను చూసినపుడు పశ్చిమ దేశాల మీడియా ఎన్నిక కట్టుకథలు చెప్పినప్పటికీ ప్రారంభ దినాలతో పోలిస్తే రష్యా ఆధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలు పెరిగాయి. జనం నమ్మక పోవటంతో ఇప్పుడు తగ్గించాయి. రష్యా 2023లో స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంతో పోల్చితే 2024లో ఏడు రెట్లు అదనంగా నాలుగు వేల చదరపు కిలోమీటర్లలో చొచ్చుకు పోయింది. ప్రారంభంలో చేసిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా వేగాన్ని తగ్గించి మెల్లమెల్లగా ముందుకు పోతున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తున్నది. గతేడాది ఎదురు దాడులకు దిగిన ఉక్రెయిన్ తన సరిహద్దు సమీపంలోని రష్యాలో కొంత ప్రాంతాన్ని ఆక్రమించి అక్కడే తిష్టవేసింది. మూడు సంవత్సరాల రష్యా దాడులకు కొత్త సంవత్సరంలో స్వస్తి పలుకుతామని, ఈ ఏడాది తమదే అని జెలెన్‌స్కీ నూతన సంవత్సర సందేశంలో పేర్కొన్నాడు. ఈ పోరులో అమెరికా తమవెంటే ఉందన్నాడు. తమ భూభాగం నుంచి గ్యాస్ రవాణా నిలిపివేత రష్యాకు అతి పెద్ద ఓటమి అన్నాడు. నూతన సంవత్సరంలో పరిస్థితి నాటకీయంగా మారిపోతుందని పుతిన్ వార్షిక విలేకర్ల సమావేశంలో చెప్పాడు. మూడేళ్ల పోరులో పది లక్షల మంది మరణిం చటం లేదా గాయపడినట్లు, ఉక్రెయిన్ ఓటమి బాటలో ఉన్నట్లు బిబిసి పేర్కొన్నది. ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటల్లోనే యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన మీద సందేహాలు తలెత్తుతున్నాయి. అయితే పైకి ఏం మాట్లాడినప్పటికీ విశ్వసనీయత లేని ట్రంప్ మాటలను ఎవరూ పెద్దగా పట్టించుకోవటం లేదు. తొలి విడత అధికారానికి వచ్చినపుడు నాటో ఏర్పాటుతో లబ్ధి పొందుతున్నది ఐరోపా కాగా దాని కోసం తామెందుకు ఖర్చు పెట్టాలంటూ ట్రంప్ మాట్లాడిన సంగతి తెలిసిందే. ట్రంప్ తీరుతో గడచిన నాలుగు సంవత్సరాలుగా అనేక దేశాలు నాటో కూటమితో పాటు తమ మిలిటరీ బడ్జెట్‌లను కూడా గణనీయంగా పెంచాయి. ఉక్రెయిన్ పోరులో ఉక్రెయిన్ ఓడిపోతే ఐరోపా దేశాలకు రష్యా నుంచి ముప్పు పెరుగుతుందని అమెరికా భయపెడుతోంది. పశ్చిమ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షల వలన తనదైన తీరులో పుతిన్ పరిస్థితికి తగినట్లుగా కొత్త మార్కెట్లను వెతుకుతున్నాడు. ఈ పైప్‌లైన్ ద్వారా రష్యాకు ఏటా ఐదు బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్‌కు ఒక బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చేది. టర్కీ ద్వారా మరోపైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న రష్యన్ గ్యాస్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఐరోపాకు రష్యా నుంచి జరుగుతున్న 35 శాతం సరఫరాలకు ఇప్పుడు పదికి పడిపోయాయి. తమ రెండు దేశాల మధ్య సాగుతున్న పోరుకు త్వరలో ముగింపు పలకనున్నట్లు రష్యా అధినేత పుతిన్, ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ 2024 సంవత్సర ముగింపులో ప్రకటించారు తప్ప ఎలా అన్నది చెప్పలేదు. తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ పోరుకు స్వస్తి పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. మరోవైపు పదవి నుంచి దిగిపోతున్న తరుణంలో జో బైడెన్ ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో ఆయుధాలతో పాటు ఆరుబిలియన్ డాలర్ల గ్రాంట్ అందచేయనున్నట్లు ప్రకటించాడు. మూడు సంవత్సరాల సైనిక చర్యను చూసినపుడు పశ్చిమ దేశాల మీడియా ఎన్నిక కట్టుకథలు చెప్పినప్పటికీ ప్రారంభ దినాలతో పోలిస్తే రష్యా ఆధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలు పెరిగాయి. జనం నమ్మక పోవటంతో ఇప్పుడు తగ్గించాయి. రష్యా 2023లో స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంతో పోల్చితే 2024లో ఏడు రెట్లు అదనంగాఅయితే అవగాహనకు విరుద్ధంగా ఉక్రెయిన్‌కు నాటో తీర్థమిచ్చి తమ ముంగిట్లోకి ముప్పు తెస్తున్నారనే కారణంతోనే అడ్డుకొనేందుకు పుతిన్ సర్కార్ మిలిటరీ చర్యకు పూనుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ పైకి ఏమి చెప్పినప్పటికీ నాటో రంగం నుంచి అమెరికా తగ్గి ఐరోపాను స్వతంత్రంగా పని చేయనివ్వటం కలలో మాట. పశ్చిమ దేశాలను ఎదుర్కొనేందుకు రష్యా–చైనా మరింత సన్నిహితం అవుతున్నాయి. ఈ పూర్వ రంగంలో ట్రంప్ యంత్రాంగం అదిరించి బెదిరించి ఐరోపాను తమ పరిధిలో ఉంచుకుంటుంది తప్ప వదలి వేసే అవకాశమే లేదు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు




నార్సింగి జనవరి 10 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ఎస్బిఐ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంచనూరి రాజేష్,జప్తి శివునూరు లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని, రాజకీయ పరంగా మరెన్నో పెద్ద పెద్ద పదవులను అలంకరించాలని, ఎంతో ఎత్తులకు ఎదగాలని ఆకాంక్షించారు. మైనంపల్లి జన్మదిన వేడుకలలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఎమ్.ఎస్.ఎస్.ఓ నాయకుడు చందూ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మండల మైనారిటీ నాయకుడు రఫీఖ్, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, జహీర్, రాములు నాయక్, , రుక్మద్దీన్, ప్రభాకర్, రాయుడు, సంతోష్, బాలు నాయక్, స్వామి, యెమికే రాజు, మహేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు :బద్దం మోహన్ రెడ్డి, గడ్డం రవికుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, జనవరి 10 (తెలంగాణ పత్రిక )రామంతపూర్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం మోహన్ రెడ్డి, రాష్ట్ర యూత్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి , అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, తవిడి బోయిన గిరిబాబు,మోహన్ రెడ్డి,రాఘవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కోటేశ్, షర్ఫుద్దీన్, బిక్షపతి చారి తదితరులు హాజరై మైనంపల్లి హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైనంపల్లి హనుమంతరావు ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడుతూ పరిష్కారం కోసం కృషి



చేస్తున్న, పార్టీ అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న ఆయనకు పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నిరుద్యోగ రహిత మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 10(తెలంగాణ పత్రిక)తొమ్మిది అసెంబ్లీ( ఎల్బీ నగర్, ఉప్పల్, మల్కాజగిరి, మేడ్చల్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, హుజూరాబాద్, గజ్వేల్) నియోజకవర్గాల్లో నిరుద్యోగ సర్వే మొదలు పెట్టిన ఈటల రాజేందర్. నెలకు వెయ్యి ఉద్యోగాల కల్పన లక్ష్యం. నిరుద్యోగ రహిత నియోజకవర్గాలుగా తీర్చిదిద్దడం నా లక్ష్యం అంటున్న ఈటల. ఇందుకోసం నిపుణ ఎన్జీఓ సమన్వయంతో ఎంప్లాయిమెంట్ సెల్ ను ప్రారంభించారు. నిరుద్యోగరహిత మల్కాజ్గిరి పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా షామీర్ పేట నివాసంలో ఆయన మాట్లాడుతూ నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రతి నిత్యం ఎదురుకుంటున్న సమస్య నిరుదోగ్య సమస్య. ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ చదువుకుంటున్నారు.కానీ అందరికీ ఉద్యోగ అవకాశాలు రావడం లేదు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సమస్య పరిష్కారానికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టారు. ఈ యువతకు పని కలిపించాలి దేశ నిర్మాణంలో భాగస్వామ్యులను చేయాలని సంకల్పించారు. నేనుగా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, హుజూరాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లోశుక్రవారం నుండి ఇంటింటికి సర్వే నిర్వహిస్తారు. ఎవరెవరు నిరుద్యోగులున్నారు వారికి ఎలాంటి ఉద్యోగాలు కావాలి నివేదిక రూపొందిస్తారు. ప్రతి నెల వెయ్యికి తగ్గకుండా ఉద్యోగాలు కలిపించడమే ఈ సంస్థ లక్ష్యం. మా నియోజకవర్గంలో అనేక కంపెనీలు ఉన్నాయి వాటిల్లో ఉద్యోగాలు కల్పించడమే మా ఎజెండా. నిరుద్యోగ రహిత పార్లమెంట్ నియోజకవర్గంగా తయారుచేయడమే నా లక్ష్యం. దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ కూడా పెడతాం. ఇక్కడే కాదు విదేశాల్లో కూడా నర్సులు, ఇతర టెక్నికల్ ఉద్యోగాలు కల్పించే ఏర్పాటు చేస్తున్నాం.

## రైతు బాంధవుడు, , సీఎం రేవంత్ రెడ్డి వేములకొండ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల వెంకటేశం

తెలంగాణ పత్రిక వలిగొండ జనవరి 10:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ . గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల వెంకటేశం ,విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని. రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని. జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో



ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది గానికాలువ పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, మీడియా ద్వారా అన్నారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :హైదరాబాద్‌లో ఆదివారం టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్,
రఘు ముదిరాజ్, మరియు ఏ. సంపత్ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు (ఎమ్మెల్సీ) కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, ఎమ్మెల్సీ కవిత, కు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులు, ఆర్గనైజేషన్ క్రియాకలాపాలు, మరియు భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. ఎమ్మెల్సీ కవిత, ఆర్గనైజేషన్ అభివృద్ధి కోసం తమ విలువైన సూచనలు అందించారు. అలాగే, వ్యూహాత్మక అభివృద్ధి కోసం ముఖ్యమైన ఆలోచనలు పంచుకున్నారు. టీఎస్ఎస్ఓ నాయకులు ఈ సమావేశం ఆర్గనైజేషన్ భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పనలో కీలకంగా నిలుస్తుందని, ఇది వ్యూహాత్మక అభివృద్ధికి మైలురాయిగా ఉండనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## పుస్తకం తల్లి లాంటిది -ప్రముఖ కవి జనజ్వాల



ఎబ్బేరు ప్రతినిధి, జనవరి 10 (తెలంగాణ పత్రిక) పెబ్బేరు మండల పరిధిలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపార్లలో శుక్రవారం రోజు,లైబ్రరీని సందర్శించిన ప్రముఖ కవి జనజ్వాల. ఈ సందర్భంగా విద్యార్థులతో జనజ్వాల మాట్లాడుతూ, పుస్తకం తల్లి లాంటిది. ప్రతి విద్యార్థి పుస్తకాలు చదివే అలవాట్లు చేసుకోవాలన్నారు. గాంధీజీ, అంబేద్కర్, లాంటి గొప్ప నాయకులు అందరు పుస్తకాలు చదవడం వల్ల గొప్ప నాయకులు అయ్యారు.మీ స్కూల్ లైబ్రరీ లోని కథల పుస్తకాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు చదవండి. విద్యార్థులు చదివిన పుస్తకాలు గుర్చి తెలుసుకున్నారు. పుస్తకాలు చదివినా వారే జీవితం ఎదిగారు. కావున విద్యార్థులు పుస్తకాలు చదివి నైతిక విలువలను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ, బాలమ్మ, రమేష్, ఆంజనేయులు, శివాని పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహణ.

### గుప్పెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పలుసం స్వామి



తెలంగాణ పత్రిక వలిగొండ జనవరి 10.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా, పంతులు సేనాపతి వెంకటేశ్వర చారి మీడియాతో మాట్లాడుతూ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్నారని. మరి కుటుంబ సభ్యుల పేర్లతో గోత్రములు పేర్లతో అర్చన చేయించుకున్నారని,వచ్చిన భక్తులకు భగవంతున్ని దైవ సన్నిధిలో ప్రసాదము అందించినామని, ప్రతి సంవత్సరము ఈ దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమం ఉంటుందని, దేవాలయం నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి రంజిత్ రెడ్డి వెంకట్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మాట్లాడినరు, రోజు ఈ కార్యక్రమంలో దుపెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పలుసం స్వామి కుటుంబ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..యువజనోత్సవ విజేతలకు అభినందన..:ఎస్సై రమేష్ బాబు.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి10: రోడ్ సేఫ్టీ పై స్థానిక జిజెసి స్టూడెంట్స్ కు ఎస్ఐ చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు.మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు .లైసెన్స్,హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయొద్దని సూచించారు.డ్రగ్స్ కు దూరంగా ఉండాలని చెప్పారు.కాకతీయ యువజన ఉత్సవాలలో విజేతలైన జిజెసి విద్యార్థులను ఎస్సై తో పాటు అధ్యాపకులు అభినందించారు.చదువు తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించాలని ఎస్సై చెప్పారు.కార్యక్రమంలో పోలీసులతోపాటు ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్,కవిరాజ్ ,మహేందర్,నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో మకర సంక్రాంతి ఉత్సవాలు

(తెలంగాణ పత్రిక )చేగుంటజిల్లా పరిషత్ ఉన్నత చేగుంట పాఠశాలో ఘనంగ సంక్రాంతి సంబరాలు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని నిర్వహించడం వల్ల మన సంస్కృతి, సాంప్రదాయాలు,
పట్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని, వారు భవిష్యత్తులో అనుసరించడానికి అవకాశం ఉంటుందని, రంగవల్లుల పోటీల వల్ల, విద్యార్థుల సృజనాత్మకత ప్రదర్శించడానికి చక్కటి అవకాశం గా ఉంటుదని అన్నారు. రంగవల్లులు, గాలిపటాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రఘుపతి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, సురేందర్, లక్ష్మణ్, వెంకటేష్, మనోహర్, రాధా, సరస్వతి, రమా, రమాదేవి, శారద, శ్రీ వాణి ఉమామహేశ్వరి, రేఖ, శృతి, సత్తయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పార్టీ ఆఫీసులపై, వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కందుల తానేష గౌడ్ మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్ర బిజెపి ఆఫీస్ పై చేసిన దాడి సరైనదికాదని,పార్టీ ఆఫీసులపై వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావని, తెలంగాణ లో,కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తర్వాత శాంతిభద్రతలు కరువైనయని , కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలో, విఫలమైందని ,ఇలాంటి భౌతిక దాడులు చేసి ప్రజలను ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నిమేనని హెచ్చరించినారు,.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ మాట్లాడినారు,

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి నీ దర్శించుకున్న రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 10 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండలం హస్తాన్పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నాలుగో వార్షికోత్సవం, వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని శ్రీ మాధవానంద స్వామి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషరైన్ కార్పరేషన్ డైరెక్టర్ కృష్ణ గౌడ్ ,పోతిరెడ్డి హస్తాల్ పూర్ మాజీ ఉపసర్పంచ్ రమేష్, సరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ధర్మారంలో షార్ట్ సర్క్యూట్ తో రెండు పెంకుటిల్లు దగ్ధం



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 10 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన టం టం నవీన్, టంటం ప్రభాకర్ అనే వ్యక్తులకు చెందిన పెంకుటిల్లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఇంట్లోని బట్టలు, బియ్యం,నిత్యవసర సరుకులు, టీవీ కాలిపోయి సుమారు 50 వేల నష్టం జరిగింది. ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాధితుల కు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా కుటుంబ సమేతంగా పూజలు చేసిన ప్రతాపరెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వంటేరు ప్రతాపరెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించుకున్నట్లు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక ప్రతినిధి, జనవరి10(తెలంగాణ పత్రిక):వైకుంఠ ముక్కోటి ఏకాదశిని సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామిని సతీ సమేతంగా కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కాకతీయ విద్యాసంస్థల క్రీడోత్సవ్ సంబరాలు....

**- మూడు రోజులుగా కాకతీయ విద్యాసంస్థలలో సంబరాలుం-పోటీలలో గెలిచిన - విద్యార్థులకు బహుమతులు అందజేత- ముందస్తు సంక్రాంతి పండగ సంబరాలు...**





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 10:నిజామాబాద్ నగరంలోని కాకతీయ విద్యాసంస్థలు ప్రగతి- నగర్ %ఉ% సుభాష్ నగర్ క్యాంపస్) లలో గత 3 రోజులుగా జరుగుతున్న క్రీడోత్సవ్ పోటీలు శుక్రవారం జరిగిన బవలమతి ప్రధానోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో భాగంగా వివిధ ఆటలలో జరిగిన పోటీల్లో గెలిచిన పలు విభాగాలకు చెందిన విజేతలకు ప్రధమ, ద్వితీయ స్థానాలకు ట్రోఫీని, విద్యార్థులకు మెడల్స్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ రామోజీరావు మాట్లాడుతూ.... గత 3 రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో విద్యార్థులంతా చాలా ఉత్సాహంగా పాల్గొని, చక్కని ప్రదర్శన కనబరిచారని తెలుపుతూ %-% విజేతలకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ఇంకా ముందు ముందు మరెన్నో విజయాలను సాధించాలని తెలిపారు. ముగింపు కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం " సంక్రాంతి సంబరాలు" పేరుతో వేడుకలను నిర్వహించారు. ఇందులో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగుల పోటీలను నిర్వహించారు. ఆటపాటలతో ఎంతో సంతోషంగా కార్యక్రమాలను ముగించారు. ఈ వేడుకలలో విద్యా సంస్థల డైరెక్టర్ రామోజీ రావు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ప్రిన్సిపాల్ దిగంబర్, ఉపాధ్యాయబృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 ( తెలంగాణ పత్రిక): తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ( టీఎన్జీఓఎస్ ), ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు ఉద్యోగులు సిబ్బంది పాల్గొని, సంఘం యొక్క లక్ష్యాలను పూర్తిగా అనుసరించేందుకు తమ అంగీకారం ప్రకటించారు. ఈ ప్రచారాన్ని ఉద్యోగుల సంఘం జే ఏ సి చైర్మన్ జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్, అసోసియేట్ అధ్యక్షులు శమ్యూల్ పాల్ కార్యదర్శి భరత్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సభ్యత్వం పొందడం వల్ల వచ్చే ప్రయోజనాలు, సమస్యలపై చర్చలు నిర్వహించారు. ఉద్యోగుల హక్కులు సాధించడం, వారి విధి విధానాలను మెరుగుపరచడం ముఖ్యమైన అంశాలుగా సంఘం నేతృత్వం చెప్పారు.ఈ సందర్భంగా ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగులు సిబ్బంది, అధ్యక్షుడు కార్యదర్శికి సన్మానం చేశారు, జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమం కోసం వారి నిరంతర కృషికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బి. రవి ప్రకాశ్, అధ్యక్షుడు మాట్లాడుతూ, ఆర్టీఓ సిబ్బంది అందించిన ఉత్కృష్ట స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన, ఉద్యోగుల అనేకకాలాల సమస్యలను పరిష్కరించడానికి సంఘం పనిచేస్తున్నట్లు తెలియజేసి, ఉద్యోగుల అభ్యర్థనలు, సమస్యల సంబంధిత అధికారుల వద్ద చేరి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, జిల్లా వ్యాప్తిగా ఉద్యోగులందరినీ సంఘంలో చేరి, సంఘం బలాన్ని పెంచడంలో భాగస్వాములుగా ఉండాలని అభ్యర్థించారు.

# డిగ్రీ కాలేజీలో ఫుడ్ కైట్ ఫెస్టివల్స్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 10: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ తోపాటు కైట్ ఫెస్టివల్ ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన డబ్ల్యూటీసి కోఆర్డినేటర్ వి.వాణి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమాలలో విద్యార్థినిలు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వివిధ రకాల వంటకాలతో వివిధ రుచులతో వంటకాలను తయారు చేశారు అబ్బాయిలు ఒకరి కంటే ఒకరు అన్న విధంగా పతంగులను ఎగరవేశారు వారందరికీ కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు ప్రకటించడం జరిగింది కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులంతా ఉత్సాహంగా గడిపారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ ఐక్యు ఏసి కోఆర్డినేటర్ వై అంజనేయులు టీఎస్ కేసి కోఆర్డినేటర్ శ్రవణ్ అది విష్ణు మనోహర్ కృష్ణ ప్రసాద్ మహేష్ శ్రీనివాస్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



హుజురాబాద్ జనవరి 10 (తెలంగాణ పత్రిక):సంక్రాంతి సందర్భంగా హుజురాబాద్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ కోర్టులోని మహిళ న్యాయవాదులతో పాటు వివిధ కోర్టులలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం హుజురాబాద్ సబ్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పి.ఆర్యేష్, మేజిస్ట్రేట్లు గెడెం స్వాతి, పద్మ సాయి శ్రీ లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ప్రకటించారు. కాగా మొదటి బహుమతి మహిళా న్యాయవాదులను వరించగా,రెండవ బహుమతి రెండవ అడిషనల్ కోర్టు సిబ్బంది, మూడవ బహుమతి సబ్ కోర్టు సిబ్బంది గెలుపకోగా జూనియర్ సివిల్ కోర్టు సిబ్బంది, మొదటి అడిషనల్ కోర్టు సిబ్బంది కన్సోలేషన్ బహుమతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షులు బండి రమేష్, పలువురు న్యాయవాదులుకోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారుఆలయ పూజారి గిరీశ్వర శర్మ



వెల్దుర్తి మండలం జనవరి10 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఉత్తర ద్వారం గుండా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. స్వామివారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు అర్చన కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ పూజారి గిరీశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి గుప్తా, సురేష్ గుప్తా, అశోక్ గౌడ్, కెపి ప్రభాకర్ ,గణేష్, సంతోష్ రమేష్ చందర్ ,సంబాద్రి, భైరవదాస్, జనార్దన్ రెడ్డి, శివ గౌడ్, డాక్టర్ వెంకటయ్య ,దశరథ కుమార్ మరియు భక్తులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...





పాలకుర్తి జనవరి 10 (తెలంగాణ పత్రిక ):దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపొందుతుందని సమాజంలో ఉపాధ్యాయుని బాధ్యతలు చాలా కీలకమైనవని సమాజ నిర్మాణానికి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని జెడ్ పి హెచ్ ఎస్ పాలకుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పాయం శోభారాణి అన్నారు. పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థులే ఉపాధ్యాయులై వివిధ సబ్జెక్టులను బోధించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఒరుగంటి రమేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలు అలవర్చుకొని లక్ష్యకంగా విద్యాభ్యాసం చేయాలని సూచించారు . కలెక్టర్ గా కొంగరి అనూష, డీఈవోగా కే. అశ్విక, ఎంఈఓ గా ఎల్ నవిత ,ప్రధానోపాధ్యాయురాలిగా ఎల్. అఖిల వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బలరాం, నరసింహామూర్తి, రవి, మరియా జతురుత, వెంకటయ్య, రామకృష్ణ, మాలతి,మధు అన్నపూర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ముందస్తు సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించారు



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 10 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రంగోలి పోటీ నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలలో విద్యార్థులు మైదానంలో రంగురంగుల రంగవల్లులతో అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవనీత, అమూల్య, రాధిక, వెంకట్ స్వామి, నరసింహారెడ్డి, రాధిక పాల్గొన్నారు

## పోతంగల్ హైస్కూల్ లో ముగ్గుల పోటీలు. శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో...



పోతంగల్ (తెలంగాణ పత్రిక) జనవరి 10: పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ రంగులతో వివిధ వర్ణాలతో వేసిన రంగవల్లులు ఎంతో అలరించాయి. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియచేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్వామి వివేకానంద యూత్ సభ్యులు మోహన్ దత్తు దశరథ్ రాజు పాల్గొన్నారు.

## ముస్తఫానగర్ లో దర్గా ఉర్సు ఉత్సవాలు పూజారి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 10రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంలోని ముస్తఫానగర్ గ్రామంలో దర్గా ఉరుసు ఉత్సవాలు రేపటినుండి మొదలవుతాయని దర్గా పూజారి అబ్దుల్ రహీం తెలియజేశారు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి హమీద్ దర్శించుకుని వారు మాట్లాడుతూ 11వ రోజు శనివారంరోజున మధ్యాహ్నం 4 గంటలకు అబ్దుల్ రహీం పూజారి ఇంటి నుండి గంధం వీధుల గుండా ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అన్నారు అనంతరం 12వ రోజు ఆదివారం రోజున ఉర్సు ఉత్సవాలు వివిధ జిల్లాల కరీంనగర్ కామారెడ్డి నిజామాబాద్ హైదరాబాద్ మెదక్ సిద్దిపేట పరిసర ప్రాంతాల నుండి మండలాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం దాతల సహకారంతో నిర్వాహకులు పూజారి అబ్దుల్ రహీం తో పాటు వారి అన్నదమ్ముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు రహీం మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకి సహకరించే ప్రతి ఒక్కరికి ఆ దేవుని కృప ఎల్లప్పుడూ ఉండేలాగా ప్రార్థిస్తున్నానని పూజారి అబ్దుల్ రహీం అన్నారు



## తెలంగాణను మొదటి స్థానంలో నిలిపిన పెబ్బేరు ప్లేయర్స్

### జాతీయస్థాయిలో విజయం, మోడల్ స్కూల్ విద్యార్థులు



పెబ్బేరు ప్రతినిధి, జనవరి10( తెలంగాణ పత్రిక):ఉత్తర్రప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు జరిగిన అండర్ 15.. టీ%–%10 క్రికెట్ టోర్నీలో తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించిన వనపర్తి జిల్లా పెబ్బేరు ప్లేయర్స్ ఆటలో సత్తా చూపి మొదటి స్థానంలో నిలిచి విన్ అయ్యారు. టీమ్లో తెలంగాణ నుంచి 11 మంది టోర్నీకి వెళ్లగా అందులో వనపర్తి జిల్లా పెబ్బేరు మోడల్ స్కూల్ కు చెందిన టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కెప్టెన్ చరణ్, ప్లేయర్స్ సాక్షిక్, మహేశ్, భీష్మంత్, చందు, పరశురాముడు, అఫ్రోజ్, యోగేశ్వర్, ఫర్హాన్ రేహాన్, గణేశ్ లు ఆటలో చక్కటి ప్రతిభను కనబరిచి టీంను మొదటి స్థానంలో ఉంచారు. ఈ సందర్భంగా టీ 10 టెన్నిస్ క్రికెట్ ఆర్గనైజర్స్ ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్లను స్టూడెంట్స్కు అందజేశారు. వారి వెంట పీటి కమలాకర్, కోచ్ శంకర్, మనోహర్ ఉన్నారు. నేషనల్ లెవెల్లో విన్ అయినందుకు స్కూల్ ప్రిన్సిపల్ నరేష్, టీచర్స్ బృందం స్టూడెంట్స్ ను అభినందించారు.

## బాలికల పాఠశాలలో ముగ్గుల పోటీలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 10:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శుక్రవారం రోజున ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి ఆధ్వర్యంలో, కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వివిధ రకాలుగా వివిధ రంగులతో అందంగా ముగ్గులు వేశారు పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు నిర్ణయించారు ప్రధానోపాధ్యాయురాలు పద్మా దేవి ఉపాధ్యాయులు అశోక్ కృష్ణ హరి రాజశేఖర్ వేణుగోపాల్ భాను రేఖ మరియు జ్యోతి పాల్గొన్నారు న్యాయ నిర్ణేతలుగా రమాలతా వ్యవహరించారు ఇట్టి కార్యక్రమానికి ప్రధాన ఆహ్వానితులుగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆకేరు వాగు వద్ద జెసిబి తో కందకం



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 10: ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా మారిన మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి శివారు ఆకేరు వాగు మామిడి తోట సమీపంలో తాసిల్దార్ కోని చింతల రాజు ఎస్సై రమేష్ బాబుతో కలిసి జెసిబి యంత్రంతో కందకం తవ్వించారు. డిసెంబర్ 19న తహసిల్దార్ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ట్రెంచ్ ను అక్రమ ఇసుక రవాణా దారులు పూడ్చివేయడంతో.. గురువారం సాయంత్రం తహసిల్దార్ వెంటనే కందకం తవ్వించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ట్రెంచ్ పూడ్చి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని కేసులు పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు

వెల్దుర్తి మండలం జనవరి 10తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ముక్కోటి పర్వదినం పురస్కరించుకొని అయ్యప్ప మాలదారులు అనంత పద్మనాభ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. రంగురంగుల పూలమాలలతో పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి రోజు అనంత పద్మనాభ స్వామిని దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని నమ్మకంతో ప్రతి సంవత్సరం స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ముత్తబాయ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి తలారి మల్లేశం అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు




# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక దర్శనం

### - కుటుంబ సభ్యులతో కలిసి,స్వామి వారిని దర్శనం చేసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం (అమ్మపల్లి) వద్ద నేడు వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ తన కుటుంబంతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ వేడుకలో జూకల్ మాజీ ఎంపీటీసీ బుక్క ప్రవీణ్ కుమార్, నర్కుడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు, గ్రామ పెద్దలు, భక్తులు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి



తరలివచ్చి స్వామి వారి ఆశీస్సులను పొందారు. ప్రత్యేక పూజలు, భక్తుల సమూహం, వివిధ కార్యక్రమాలు ఈ వేడుకలకు మరింత భక్తి భావాన్ని, ఆదరణను అందించాయి.

# ఆలయాలకు బారులు తీరిన భక్తులు

### -:శ్రీ వైష్ణవలయాలకు వైకుంఠ శోభ

### -: ఉత్తర ద్వారం గుండా దర్శనం



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 10:ఉమ్మడి పుల్కల్ మండలంలోని శ్రీ వైష్ణలయాలు వైకుంఠ శోభను సంతరించుకున్నాయి వైకుంఠ ఏకాదశి ముక్కోటి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి సింగూరు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి. పెద్ద రెడ్డి పేట. ముదిమాణిక్యం. గ్రామాలలో వెలసిన శ్రీ రామాలయాలు చక్రియాలలోనీ పురాతన శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి. వెండికోల్. గ్రామంలో వెండి కొండపై వెలసిన శ్రీదేవి. భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారంతో మూల వీరాట్ లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు తెల్లవారు జామున నుండే భక్తులు ఆలయాలకు తరలి వెళ్లారు దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ సందర్భంగా పలు ఆలయాల్లో అన్నదాన వితరణ నిర్వహించారు

# వెయ్యిల గొంతులు-లక్షల డప్పులును విజయవంతం చేయండి

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 10(తెలంగాణ పత్రిక):ఫిబ్రవరి 7న జరుగబోయే 'వెయ్యిల గొంతులు –లక్షల డప్పులు' చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పి జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంఆర్ పిఎస్, ఎంఎస్పి గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంఎస్పి నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ, మేకల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో హసన్ పర్తి గ్రామ మాదిగ డప్పు కళాకారుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మేకల బిక్షపతి మాదిగ, అధ్యక్షులుగా మేకల మధు మాదిగ, ఉపాధ్యక్షులుగా జన్ను పూజారి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బోడ సాంబయ్య మాదిగ, సహాయ కార్యదర్శి లుగా జన్ను అరవిందు మాదిగ, మేకల పవన్ మాదిగ, కోశాధికారిగా మేకల సాంసన్ మాదిగ, గౌరవ సలహా దారులుగా జన్మ



మొగిలి మాదిగ, మేకల సారంగపాణి మాదిగ, ఆరేపల్లి సారయ్య మాదిగ, జన్ను సారయ్య మాదిగ, కార్యవర్గ సభ్యులుగా మేకల రవీందర్ మాదిగ, సందెల రాయుడు మాదిగ, మేకల రమేష్ మాదిగ, ఆరపల్లి స్వామి మాదిగ, మేకల కన్నయ్య మాదిగ ఎన్నికయ్యారు.

# మద్యం సేవించి వాహణాలు నడిపిన 21 మందికి రూ. 22,500 జరిమాన

### - గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడి పిన 21 మందికి 22,500 వేల రూపాయల జరిమాన విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. ఆయన ట్రాఫిక్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహణాలు తనిఖీ చేయగా 21మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు వచ్చిందని పేర్కొన్నారు. వారిని శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి 22,500 వేల రూపాయల జరిమాన విధించారని తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి విలేకరులతో మాట్లాడుతూ




మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ -10 లీటర్ల నాటు సారా స్వాధీనం





నంగునూరు, జనవరి 10 (తెలంగాణ పత్రిక):అక్రమంగా నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి నట్లు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్ చెరువు తాండ గ్రామానికి చెందిన గగులోతు శ్రీను అనే వ్యక్తి టీఎస్ 36 ఎం8298 నంబర్ గల మోటార్ సైకిల్ పై ప్రభుత్వం నిషేధించిన 10 లీటర్ల (గుడుంబా) నాటుసారా 10 ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు.

తన గ్రామం నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న క్రమంలో గట్ల మల్యాల గ్రామ శివారులో తనిఖీ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద 10 ప్యాకెట్లలో ఉన్న 10 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకొని నిందితున్ని వాహనాన్ని రాజగోపాలపేట పోలీసులకు అప్పగించి నట్లు తెలిపారు. దీంతో రాజగోపాలపేట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, నిల్వ ఉంచినా, బెల్ట్ షాపులు నడిపినా, గుడుంబా నాటు సారా ఎవరన్నా తయారు చేసినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన బెల్ట్ షాపులు నడిపిన, గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, ఇంకా ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా విద్యార్థులకు ముందస్తు రంగోలి పోటీలు




పాలకుర్తి జనవరి 10 (తెలంగాణ పత్రిక ):జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రములోని సుధా స్కూల్ లో శుక్రవారం రంగోలి పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలలో విద్యార్థులు రంగురంగుల రంగవల్లులతో అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల కోరకు ఎంపికచేశారు .ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అత్యాయత్నం కేసులో నిందితుడి రిమాండ్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 10 :మండలంలోని కోడూరు గ్రామంలో జరిగిన అత్యాయత్నం కేసులో ఒకరిని రిమాండ్ కు తరలించినట్లు పుల్కల్ ఎస్సై క్రాంతికుమార్ పాటిల్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన సుంకరి రాజు. చాకలి మల్లేశం స్నేహితులు ఈ నెల 2వ తేదీన మల్లేశంకు డబ్బులు అవసరం ఉండటంతో ఇతరుల వద్ద చేతి బదులుగా రూ. 20 వేలు అప్పు అడిగాడు. అందుకు రాజు జమునాతు దారుడిగా ఉండాలని కోరగా. ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది ఈ సంఘటనలో చాకలి మల్లేశం సుంకరి రాజు పై మరణ ఆయుధంతో గొంతు పై తీవ్రంగా గాయపరిచారు. తనను ఎలాగైనా హత్య చేయాలన్న ఉద్దేశంతో మల్లేశం కత్తితో దాడి చేశారంటూ రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు చాకలి మల్లేశంను శుక్రవారం రిమాండ్ కు తరలించారు

## వెంకన్నకు తల కొరివి పెట్టిన కూతురు



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 10: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన పెద్దమ్మ గుడి నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన నీలం వెంకన్న ఉన్నట్లుండి గురువారం హఠాత్తుగా కన్నుమూశాడు. ఆయనకు ముగ్గురు కూతుర్లు. వెంకన్న మహాప్రస్థాన యాత్రలో తండ్రికి తలకొరివి పెట్టడానికి పెద్ద కూతురు లావణ్య ముందు నడిచారు. అనంతరం తల కొరివి పెట్టి చితికిని పంపించారు. ఇది చూస్తూ బంధువులు గ్రామస్తులుకన్నీటి పర్యంతమయ్యారు.

## సిమెంట్ ఐరన్ షాప్ ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

కేసముద్రం ప్రతినిధి, జనవరి 10( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండల దన్నసరి గ్రామానికి చెందిన పింగిలి మల్లయ్య మల్లికార్జున ఐరన్ సిమెంట్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి షాపును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం షాప్ యజమాని అభినందిస్తూ కే సముద్రం పట్టణ ప్రజలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యత గల సిమెంట్ ఐరన్ లను విక్రయిస్తూ అందరి ఆదరాభిమానాలు ఉంది షాపును అభివృద్ధి చేసుకోవాలని షాప్ కు వచ్చిన కస్టమర్లను గౌరవిస్తూ వారి అభిమానాన్ని పొందాలని అప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని తెలుపుతూ షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. చైర్మన్ తో పాటు విచ్చేసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య మండల నాయకులను మల్లికార్జున ఐరన్ సిమెంట్ షాప్ యజమాని పింగిలి మల్లయ్య శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు , బండారు దయాకర్ రావు బండారి వెంకన్న,దస్రు నాయక్, కదిరే సురేందర్ భానోత్ చిన్న వెంకన్న, అల్లం వెంకన్న ,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండా సురేష్,గోపాల శ్రీనివాస్ రెడ్డి చింతకుంట్ల వెంకన్న, వేం అజిత్ రెడ్డి తోకల నాగిరెడ్డి, మల్లి సుధాకర్,మిర్యాల సురేష్ కొండేటి దీపక్, తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

వేములవాడ డిసెంబర్ 10 తెలంగాణ దినపత్రికదక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. వేకువ జామునే ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో తులతూగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు



# 10 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జనవరి 10 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో 13 లక్షల నిధులతో బస్తీ దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేసి,వార్డు లో 3 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం,%ఐవీనూ% ప్రమోద్,కమిషనర్చిరంజీవి,ఈఈలక్ష్మణ్రావు,స్థానికకౌన్సిలర్భారతి రాజయ్యకౌన్సిలర్లు,వార్డునాయకులు,మున్సిపల్అధికారులు,ఆశావర్క



ర్లు,వార్డుప్రజలు,తదితరులు పల్గన్నారు.

# 36 వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

జనవరి 10 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 36వ వార్డు టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ స్లాబ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం,కమిషనర్ చిరంజీవి,%ూజు%అనిల్,కౌన్సిలర్లు,వార్డునాయకులు,ప్రజలు,మునిస్పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి...

ధర్మసాగర్ జనవరి 10 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం హనుమకొండ (డిసిసిబి) జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ ధర్మసాగర్ (పి ఎ సి ఎస్)ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ యాద కుమార్ ధర్మసాగర్ పిఏసిఎస్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి డైరెక్టర్లు బొడ్డు లెనిన్ పోలుమారి విజయ బిల్లా అమరేందర్ రెడ్డి మాచర్ల కనకరాజు జంగా వీరయ్య మురావత్ బిక్షపతి మడికండి రాజయ్య శ్యామల రమేష్ రెడ్డి చాడ వెంకట్ రామ్ రెడ్డి పిఏసిఎస్



సిబ్బంది ఆవుల కుమార స్వామి రాజేందర్ బొడ్డు ప్రభుదేవ్ పోలుమారి ప్రవీణ్ రాజు గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రుద్రాక్షల పంపిణీ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10: కామారెడ్డి పట్టణంలో మున్సిపల్ పరిధిలో శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం గ్రామం లింగాపురం లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాశీ నుండి 1100 వందల పంచముఖి రుద్రాక్షలు కోడిప్యాక సాయిరాం కల్కి నగర్ వాస్తవ్యులు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11 వ వార్డ్ కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ హాజీరై మాట్లాడుతూ భగవంతుని కృప ఒక్కరిపై కాకుండా అందరిపై ఉండాలని ఆలోచనతో రుద్రాక్షలను పంపిణీ చేయడం కోడిపాక సాయిరాంకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమిరెడ్డి పెద్ద నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు , నారాయణ రెడ్డి , భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపి మండల అధ్యక్షుడిగా బోర్లాకుంట శంకర్ నియామకం

భీమారం జనవరి 10(తెలంగాణ పత్రిక):బీజేపి సంస్థగత ఎన్నికలలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి బద్దం లింగారెడ్డి. బిజెపి మండల అధ్యక్షుడిగా బోర్లకుంట శెంకర్ ను నియమించారు. ఈ సందర్భంగా బొర్లకుంట శెంకర్ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీలో రెండోసారి మండల అధ్యక్షుడిగా ఎంపిక కావడానికి సహకరించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు బూత్ అధ్యక్షులకు క్రియాశీల సభ్యులకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణలో బీజేపి అధికారం చేపట్టేందుకు ఇప్పటి నుంచే కసరత్తు చేస్తానని అందుకు అనుగుణంగా ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ,సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్నికల్లో అన్నీ స్థానాల్లో నుంచి బీజేపి అభ్యర్థుల పోటీ



చేయించి వారందరి గెలుపుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో తండాల్లో రోడ్లకు మహర్దశ

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోకవర్గ ఇన్చార్జి జనవరి 10మఠంపల్లి మండలం కామాక్షి కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని బోడబండ తండా లో ముత్యాలమ్మ తల్లి గుడి నుండి సిసి రోడ్డు నిర్మాణం రాష్ట్ర నీటిపారుదుల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్ల మాధ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఏం జి ఎన్ ఆర్ జి ఏస్ నిధులతో 2లక్షల రూపాయలతో సీసీ రోడ్డు వేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ నాయక్ పిఎ సిఎస్ వైస్ చైర్మన్ బాబు నాయక్ మాజీ ఎంపిటిసి శౌరి నాయక్ మాజీ సర్పంచ్ గోవింద నాయక్ మాజీ సర్పంచ్ విటి నాయక్ మాజీ ఉపసర్పంచ్ బాలునాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ మఠంపల్లి మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాముడు నాయక్ మాజీ వార్డ్ మెంబర్లు బోడక బాబు భోజ్య బాదావత రవి నాయకులు



మంగల కేసిఆర్ బాలు సోమ్లు బాలు లకుపతి అనిల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..

వైకుంఠ ఏకాదశి / ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలుగు ప్రజలందరు భక్తి, శ్రద్దలతో పవిత్రంగా ఈ వైకుంఠ ఏకాదశి పండుగను జరుపుకుంటారని అన్నారు, మహావిష్ణుమూర్తి స్వయంగా గరుడ వాహనదారుడై ముక్కోటి దేవతలతో కలిసి భూలోకనికి వచ్చి దర్శనం ఇస్తాడనేది ప్రజల విశ్వసం అన్నారు మహాభారత యుద్ధంలో శ్రీ కృష్ణుడు, అర్జునునికి గీత బోధించిన రోజుగా కూడా భావిస్తారని అన్నారు.ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్నందున దీనిని ముక్కోటి ఏకాదశిగా జరుపుకుంటారన్నారు.ముక్కోటి దేవతల ఆశీర్వాదం తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండేలా



ఆశీర్వదించాలని ఆ శ్రీవారిని వేడుకున్నట్లు తెలుపుతు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడ: పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

వేములవాడ, జనవరి 10తెలంగాణ దినపత్రిక వేములవాడ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,గీత విద్యానికేతన్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# రాజన్న సన్నిధిలో భారీ ఫ్యాన్ ఏర్పాటు...

వేములవాడ జనవరి 10తెలంగాణ దినపత్రికవేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో భక్తుల సౌకర్యార్థం నేడు భారీ ఫ్యాన్ ఏర్పాటు చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఈఓ వినోద్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆలయంలో ఈ భారీ ఫ్యాన్ ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు. భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్..

## -డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 4 గురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 16 మందికి జరిమానా

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి10మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 20 మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 16 మందికి 25,500 రూపాయలు జరిమానా విధించి, 1.ఎండి సలీం తండ్రి అబ్బాస్ నివాసము కంటేశ్వర్, 2.ఎస్ సంతోష్ తండ్రి బాబు రాథోడ్ నివాసము వర్ని, 3. బి సంతోష్ తండ్రి ఉమాకాంత్ నివాసము వినాయక్ నగర్, అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష, 4. కమల్ సింగ్ తండ్రి బన్సీ సింగ్ నివాసము గంజి అను వ్యక్తికి



ఒకరోజు జైలు శిక్ష విధించడం అయినది. మిగతా 16 మందికి జరిమానా వేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు అని నిజామాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ మృతి..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10 నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సుంకర విజయ్ గుండెపోటుతో గురువారం మృతి చెందారు. గురువారం ఆయనకు రాత్రి గుండెపోటు రావడంతో నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకోసం ఆయనను హైదరాబాద్కు తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన మృతి పట్ల జర్నలిస్ట్ సంఘాలు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశాయి.



# బట్టల దుకాణంలో భారీ చోరీ...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10నగరంలోని పూసలగల్లీలో గల అరుణ ఫ్యాబ్రిక్ వస్త్ర దుకాణంలో చోరీ జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు షాప్ లోనికి చొరబడి, రూ.3లక్షల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు. ఒకటో టౌన్ ఎస్హెచ్వో రఘుపతి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.



# మల్లాపూర్ లో నమూనా ఎన్నికలు



మల్లాపూర్: జనవరి 10 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని మోడల్ స్కూల్లో నమూనా ఎన్నికలు నిర్వహించారు ఇందులో పిల్లలు నాయకులుగా కాంటెస్ట్ చేయడం మిగతా పిల్లలు వాళ్లని ఎన్నుకోవడం అసెంబ్లీ సాధారణ ఎన్నికలను తలపించేలా నిర్వహించారు ఉపాధ్యాయులు పిల్లలు తమ ఓటు హక్కుని ఉపయోగించుకున్నారు ప్రిన్సిపల్ భూమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల గురించి వాటి నిర్వహణ గురించి క్లుప్తంగా విద్యార్థుల కు తెలియపరచాలని ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు స్థానిక %వా×% రాజు , %వీూణూ% శశి కుమార్ రెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ ఆకుల తేజశ్రీ పాఠశాలను సందర్శించి వారు కూడా ఓటు హక్కుని వినియోగించుకున్నారు..

# జడ్.పి.హెచ్.ఎస్ ఉనికిచర్లలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



ధర్మసాగర్ జనవరి 10 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలకు ముగ్గుల పోటీలు బాలురకు పతంగి ఎగరవేత పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు పతంగి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యపతి శిబారాణి శ్యాం ప్రసాద్ రమేష్ లలిత పద్మ భార్గవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10.శుక్రవారం కామారెడ్డి మార్కెట్ డైరెక్టర్ మాచారెడ్డి మండలం అక్కపూర్ గ్రామానికి చెందిన నాగారపు రాజలింగం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగారపు రాజలింగం మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కురు చంద్రం బట్ట దేవయ్య ,ముత్యాల వెంకటరెడ్డి, సదాశివరెడ్డి బాల్ నర్స్ శంకర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు అండగా బుక్ సెల్లార్ నిర్వాహకులు..



మల్లాపూర్: జనవరి 10 2025 (తెలంగాణ పత్రిక)శ్రీ బాలాజీ బుక్ సెల్లెర్స్ , కోరుట్ల అండ్ ఫ్రెండ్స్ వారు జడ్పీహెచ్ఎస్ గుండంపల్లి, పాఠశాల విద్యార్థుల కొరకు లక్ష రూపాయల విలువగల 26 డెస్క్ లను వితరణ చేసారు, ఇట్టి కార్యక్రమంలో శ్రీ బాలాజీ బుక్ సెల్లెర్స్ యజమాని స్వామి మరియు వారి మిత్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర ప్రకాష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి స్నేహిత,ఉపాధ్యాయులు అంజయ్య, మదు, ఫహీమా, గీత, సంతోష్ కుమార్ మరియు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలియచేసారు, చాలా ఆనందం వ్యక్తం చేసారు.

# శ్రీలక్ష్మీనర్సింహ కార్ యూనియన్ ఎన్నిక..

### -నూతన అధ్యక్షులుగా మలిశెట్టి శోభన్.



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 10: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం వద్దిరాజు గార్డెన్ లో శుక్రవారం శ్రీ లక్ష్మీనర్సింహ కార్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మలిశెట్టి శోభన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బండి సంతోష్,కోశాధికారి కొనుకొట్టి నాగరాజు,లింగాల మహేష్,గౌరవ సలహాదారులు కందునూరి శ్రీను,రమేష్ రెడ్డి,హరిచంద్,మంచాల అశోక్ ల ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శోభన్ మాట్లాడుతూ.. యూనియన్ కైన,ఎవరికైనాసమస్యలున్నా,తలెత్తినా అందరి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ సభ్యులు గడ్డం శ్రీకాంత్,బండి ప్రశాంత్,ఎండి రహీం,గుంద్రపల్లి పవన్,ఎం ప్రశాంత్, ఓరుగంటి రంజిత్,అచ్చిరెడ్డి,హరికృష్ణ,కె ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కిందకు దూసుకెళ్లిన బస్సు..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి10 బైక్‌ను తప్పించబోయి ఆర్టీసీ బస్సు రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటన నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. బోధన్ నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న బస్సు, బైక్‌ను తప్పించే యత్నంలో రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. బస్సులో 20 మంది ప్రయాణికులు డ్రైవర్ నాగేశ్వరరావు, కండక్టర్ పద్మావతి తెలిపారు. ఈ ఘటనలో కొంతమందికి ప్రయాణికులకు చిన్నచిన్న గాయాలు అయ్యాయని పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు.

# చెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు





కొడిమ్యాల జనవరి 10.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం చెప్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీ మరియు వంటల పండగ నిర్వహించడం జరిగింది. ఇట్టి ఉత్సవాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదని ,మన సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉన్నదని,ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని,పంటలు బాగా పండాలని అందరూ ఆరోగ్యంగా,సుఖశాంతులతో జీవించాలని చేసుకునే ఈ సంక్రాంతి పండగ మన తెలంగాణపల్లెల్లోచేసుకుంటారని,పంటలు ఇప్పుడే చేతికి వచ్చి వాటితో పిండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులతో సంతోషంగాగడుపుతారనిపాఠశాలప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రకరకాల పిండి వంటలు ఇంటి వద్ద తయారు చేసుకుని వచ్చి పాఠశాలలో ప్రదర్శించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు తోటి విద్యార్థిని విద్యార్థులకు వడ్డించడం జరిగింది. బాలికలు రంగవల్లుల పోటీలో భాగంగా అందమైన ముగ్గులు వేసి పాఠశాల ఆవరణను అందంగా తీర్చిదిద్దడం జరిగింది. ఇట్టి ఉత్సవాలలో ఉపాధ్యాయులు జి శ్రీనివాస్,జి కిషన్.వెంకటరమణారావు ,రాము,విజయ్ కుమార్,బొమ్మ సురేష్ ,రవీందర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





మల్లాపూర్: జనవరి 10 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శు క్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మెరకు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో, వి.వి రావు పేట లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో, వాల్గొండా గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు వందలాది సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను చెల్లించుకున్నారు. కాగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




కొడిమ్యాల జనవరి 10.(తెలంగాణ పత్రిక ) కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతిసంబరాలలోభాగంగాగురువారంరోజునముందుగాఫుడ్ఫెస్టివల్నిర్వహించారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పిండి వంటకాలు తయారుచేసి తీసుకువచ్చారు తీసుకువచ్చిన పిండి వంటకాలు పాఠశాలలో అందరికీ పంచి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. అనంతరం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం రోజున భోగి మంటలు వేసి చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు భోగి పళ్ళు పోయడం జరిగింది. అనంతరం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఆటపాటలచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన

### -ఏకగ్రతతో చదివితే విజయం సాధ్యం
### -ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక పరిశీలిన అధికారికె.వసుంధర దేవి

కొడిమ్యాల జనవరి 10. తెలంగాణ పత్రిక..జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం రోజున ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు బోర్డు ప్రత్యేక పరిశీలన అధికారి కె. వసుంధర దేవి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలన అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు,సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ప్రతి రోజు కళాశాలకు తప్పకుండా రావాలని, అధ్యాపకుల సూచనలతో విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదవి ఉత్తమ ఫలితాలతో కళాశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుకుంటే ఏదైనా సులువుగా సాధించవచ్చు అని సూచించారు. సందర్భంగా ప్రత్యేక పరిశీలన అధికారి ఎన్ఎస్ఎస్ గీతం ఆలపించి విద్యార్థులు సామాజిక సేవలో,క్రీడలల్లో ముందుండాలని పేర్కొన్నారు. అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు బాధ్యతతో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని,కళాశాలకు రాని విద్యార్థుల ఇండ్లను సందర్శించి వారికి కౌన్సిలింగ్ చేయాలని,వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని,ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చేలా కృషిచేసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె. వేణు,అధ్యాపకులుజైపాల్ రెడ్డి,బాలకృష్ణారెడ్డి జయశీల,అనిల్ కుమార్,తిరుపతి,నర్సయ్య, సుమన్,భాస్కర్,ప్రవీణ్,దీక్షిత,ఆఫీస్ సిబ్బంది బాబుమియా,మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

### -బోయినిపల్లి ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకల నిర్వహణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 10)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించుకున్నారు. అలాగే గాలిపటాలను విద్యార్థులు ఎగరవేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి పండుగ విశిష్టత విద్యార్థి విద్యార్థులకు తెలియజేసేలా రంగవల్లిలు భోగి మంటలు గాలి పటాలు ఎగరవేయడం వంటి వేడుకలు ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ బిల్లా ఆనందం, ఉపాధ్యాయులు చంద్రమౌళి కృష్ణ హరి, రాంప్రసాద్, విజయ,ఉపాధ్యయినిలు ఉన్నారు

# ఘనంగా సింగిల్ విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట రామారావు 80వ జన్మదిన వేడుకలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 10)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక లో సింగిల్ విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట రామారావు 80 వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జోగినిపల్లి వెంకట రామారావు హాజరుకాగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలగొని వెంకటేశ్వర్లు, ముంజ సతీష్ గౌడ్, పెంజర్ల బాలమల్లు, మాందాల వరుణ్, మాందాల వంశీ ల ఆధ్వర్యంలో మెగా రక్తదార శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకట రామారావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కొదురుపాక అల్లుడు అయిన మాజీ సీఎం కేసీఆర్ కొదురుపాక గ్రామాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొదురుపాక గ్రామ అభివృద్ధికి సహకరించేందుకు ముందున్నారని అన్నారు. రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యేకు సహకరించాలని కోరారు. ప్రతి ఊరిలో దేవాలయాలు ఉన్నాయని కోదురుపాక లో మాత్రం ఇంకా పూర్తి కాలేదని గ్రామస్తులు సహకరిస్తే దేవాలయాల నిర్మాణం పూర్తి అవుతాయని అన్నారు. తన వంతుగా తన కుటుంబం వంతుగా నాలుగు లక్షల రూపాయలు ఇస్తారని అన్నారు. గ్రామస్తులందరూ సహకరించి దేవాలయాల నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చూడాలని అన్నారు అలాగే గ్రామంలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించేందుకు సహకరించాలని కోరారు. తనపై అభిమానంతో రక్తదాన శిబిరాన్నీ ఏర్పాటు చేసిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోలుమాల శంకర్ నాగుల వంశీ గౌడ్ తదితరులు ఉన్నారు.



# జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలి

**-అదనపు కలెక్టర్ ఆదేశాలు.**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10:శుక్రవారం కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి నవోదయ ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం లైన్ డిపార్ట్మెంట్స్ తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 18వ తేదీన నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే పరీక్షకు జిల్లాలో 14 సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సెంటర్ కు చీఫ్ సూపరింటెండెంట్ , డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు ఇన్విజిలేటర్లను నియమించడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్స్ అయినా ఎలక్ట్రిసిటీ , మెడికల్ , పోలీస్, మున్సిపల్, వివిధ డిపార్ట్మెంట్స్ తో సమావేశం నిర్వహించి పటిష్ఠమైన ఏర్పాట్లు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి సెంటర్లోనూ విద్యార్థులకు సౌకర్యంగా త్రాగునీరు ఏర్పాటు చేయవలనని మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచవలనని ఆదేశించినైనది. ప్రవేశ పరీక్ష సమయము ఉదయం 11:30 నుండి 1:30 వరకు ఉంటుందని తెలియజేశారు. నవోదయ ప్రవేశపరీక్షకు అన్ని రకాల ఏర్పాట్లను పటిష్ఠంగా పూర్తి చేయవలనని ఆదేశించడం జరిగింది.



# రెండు లక్షల రుణమాఫీ రైతులకు అందజేయాలి..

**-బిజెపి నాయకులు వినతి పత్రం అందజేత.**

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 10 .కోటగిరి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల అధ్యక్షులు వేముల నవీన్ మాట్లాడుతూ.... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీని అమలు చేసి రైతులకు ఆదుకోవాలన్నారు. రైతు భరోసా పథకాన్ని ఎకరాకు 15 వేల రూపాయలు, కౌలు రైతులకు 12000 రూపాయలను అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే ప్రతి పంటకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ బోనస్ వర్తింపజేయాలని వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో బీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నాగం సాయిలు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ ప్రధాన కార్యదర్శి సాయికుమార్ గౌడ్ మహిళా మోర్చా నాయకురాలు శ్యామల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పుప్పల రవి కుమార్ దుబాస్ మహేష్ మేకల గంగాధర్ భాస్కర్ రోహన్ పత్రి శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోరాటయోధుడు పండగ సాయన్న...





**-భూస్వాములకు రజాకర్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం మర్చిపోలేనిది..**
**-ఆయన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం...**
**-సొంత నిధులతో పండగ సాయన్న విగ్రహం..**
**-రాయినిపల్లి లో విగ్రహావిష్కరణ కార్యక్రమం..**
**-భారీ బైక్ ర్యాలీ,మంగళ హారతులతో స్వాగతం పలికిన గ్రామస్థులు..**
**-భారీగా హాజరైన ప్రజలు..**
**-తెనుగోలా సాయన్న ను ఊరూరా ప్రతిష్టించి తెలంగాణ సాయన్నగా తీర్చిదిద్దుదాం..**
**-పాలమూరు యూనివర్సిటీకి పండగ సాయన్న పేరు పెట్టాలని -ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాం..**

నీలం మధు ముదిరాజ్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 10నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పాన్ గల్ మండలం రాయినిపల్లి గ్రామంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన పండగ సాయన్న విగ్రహాన్ని ఆయన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న పేరు వచ్చిందన్నారు. ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పండగ సాయన్న సేవలను భావితరాలకు తెలియజేయాలని సంకల్పంతో పండగ సాయన్న విగ్రహాలను ఊరూరా నెలకొల్పుతామని తెనుగోలా సాయన్న ను తెలంగాణ సాయన్నగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పాలమూరు యూనివర్సిటీ కి పండగ సాయన్న పేరు పెట్టేలా చూడాలని ఆయన దృష్టికి తీసుకుని రాగా అందుకు సానుకూలంగా స్పందించిన నీలం మధు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో డా,, పగిడాల శ్రీనివాసులు, బెక్కం జనార్ధన్, పండగ సాయన్న వారసులు యాదయ్య,నర్సింలు, సభాధ్యక్షులు శివ ప్రసాద్, దర్గేష్,నాయకులు మమత గౌడ్, పెబ్బేటి మల్లికార్జున్, వెంకటస్వామి,వాకిటి ఆంజనేయులు, చెన్న రాములు, పుట్ట బలరాజు, మెట్టుకాడి శ్రీనివాస్,కృష్ణ, పండగ సాయన్న విగ్రహ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోడిమ్యాల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకలు

కొడిమ్యల జనవరి 10( )వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) ని పురస్కరించుకొనిఆలయఅర్చకులుస్వామివారమూలవిరాట్కుగజమాలలు,తోమాలలు,తులసి మాలలచే విశేషంగా అలంకరించి,ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం నిర్వహించి, భక్తులకు ఉత్తర ద్వారం గుండా స్వామి వారి దర్శనానికి అనుమతించారు. ఇట్టి కార్యక్రమాలు ఆలయ నిర్మాణ కమిటీ,అర్చకులు,దాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు ఉదయం 6 గంటల నుండి భక్తులు ఆలయానికి విచ్చేసి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులు భక్తులు,దాతలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడమైనది.ఇట్టి కార్యక్రమానికి ధన, వస్తు, శ్రమ రూపైన సహకరించిన దాతలు అందరికీ ఆలయ నిర్మాణ కమిటీ, అర్చకుల తరఫున పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.



# భావితరాలకు పండగల విశిష్టతను తెలియజేయాలి.





కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 10.భావితరాలకు పండగల విశిష్టతను తెలియజేయాలని కోటగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్లో సంక్రాంతి సంబరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పాతకాలం నాటి సంక్రాంతి వేడుకల వస్తువులను ఆయన పరిశీలించారు. హరిదాసులు గంగిరెద్దులు సంక్రాంతి పిండి వంటలు పండగ విశిష్టతను తెలియజేసేలా ఉన్నాయని ఆయన అన్నారు. పంటలు చేతికి వచ్చే పండగ సంక్రాంతి అని కొనియాడారు. పంట పొలాలలో ఏర్పాటు చేసే మంచెలు బావులు ఎడ్ల బండ్లు పతంగులు పాత రోజులను గుర్తుచేసేలా ఉన్నాయన్నారు. అనంతరం భోగిమంటలను వేసి చిన్నారులకు భోగి పళ్ళను పోశారు. పాఠశాలల్లో పండగల విశిష్టతను తెలియజేసేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు పండగల విశిష్టత తెలియడంతో పాటు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని ఎంఈఓ అన్నారు. పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఎంఈఓ శ్రీనివాసరావును పాఠశాల యాజమాన్యం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ కరస్పాండెంట్ తెల్ల అక్షర ఉపాధ్యాయ బృందం నిర్మల రేష్మ చంద్రకళ నందిని షామిలి సంధ్య నఫీజ్ ఆరతి సునీత రమ్య శిరీష శ్రీలత సంగీత సావిత్రి ప్రవళిక సాయి పవన్ భ్రమావు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

పాలకుర్తి జనవరి 10(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం లోని వల్మీడీ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాటుచేసిన సీతా రామచంద్ర స్వామి వారిని దర్శనం తీసుకొని ఆశీర్వాద వచనం అందుకున్న పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యు రాలు మామిడాల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగని కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, పాలకుర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బొమ్మలు కొలువు సంప్రదాయాలకు నెలవు

తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (జనవరి 10) వైరా లో వాణి వివేకానంద విద్యాలయం లో శుక్రవారం. బొమ్మలకొలువు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వాణి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రకరకాల బొమ్మలను అలంకరణంగా చేశారు అలాగే పాఠశాల ఆవరణలో ముందుగానే సంక్రాంతి తలపించే విధంగా మామిడి తోరణాలు ఆర్టి ఆకులతోనూ లైటింగ్ డెకరేషన్ తో కనువిందుగా తలపిచ్చింది నిజమైన పండగ సంక్రాంతి పండుగ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ దుర్గాదేవి రాక్షస, విజయానికి గుర్తుగా ఈ పండగ జరుపుకుంటారు. అలంకరణ 9 మెట్లు వారి కళా దృష్టి రకరకాల బొమ్మలను అమర్చి ఈ మెట్లపై దేవుని బొమ్మలు అమ్మవారి ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలిచారు ఈ కార్యక్రమంలోని పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు, కన్వీనర్ జింజుపల్లి జనార్ధన్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



# కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రూరల్ శాసనసభ్యులు డాక్టర్: ఆర్ భూపతిరెడ్డి..

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 10 వైకుంఠ ఏకాదశి/ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ :ఆర్. భూపతి రెడ్డి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి,శ్రద్ధలతో పవిత్రంగా ఈ వైకుంఠ ఏకాదశి పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. మహా విష్ణుమూర్తి స్వయంగా గరుడ వాహన దారుడై ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి దర్శనమిస్తాడు అనేది ప్రజల విశ్వాసం అన్నారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశి లతో సమానమైన పవిత్రతను సంతరించుకుందున్న దీనిని ముక్కోటి ఏకాదశిగా జరుపుకుంటారన్నారు. ముక్కోటి దేవతల ఆశీర్వాదం తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ శ్రీవారిని వేడుకున్నట్లు తెలుపుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.



# పోలీసుల పనితీరు,ప్రవర్తన,ఇతర సమాచారం,అబిప్రాయం తెలపడం కోసం కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ సేకరణ...

## -స్కాన్ చేయండి పోలీస్ సేవలపై ప్రజా అభిప్రాయం తెలపండి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.



సిరిసిల్ల, జనవరి 10,(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రం లోని అన్ని పోలీస్ స్టేషన్ ల యందు ఫిర్యాదుదారుల,బాధితులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది పని తీరు,ప్రవర్తన, స్పందించిన విధానం పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు తమ అభిప్రాయం తెలపడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా %రు=% కోడ్ పద్ధతిని శుక్రవారం రోజున డి.జి.పి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ప్రారంభించగా,ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ %రు=% కోడ్ పోస్టర్ ని అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ %రు=%కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్ మరియు పాస్‌పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన మరియు ప్రవర్తనపై ప్రజల ,బాదితుల అభిప్రాయం నమోదు చేయబడుతుందని, జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు సబ్ డివిజన్ కార్యాలయల్లో, సర్కిల్ కార్యాలయల్లో,అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే విధంగా క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ,దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోని పోలీస్ సేవలపై సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.పోస్టర్ నందు గల క్యూఆర్‌కోడ్ లేదా %ట్ట్రజూం://నతీ.ఎవ-నతీ.ఖశీఎ/ట్లమీఇ-ఎణఎ% లింక్ ద్వారా ఓపెన్ చేసి అందులో చూపిన విధంగా సలహాలు సూచనలు ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

# ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉండటమే అభ్యుదయ ఫౌండేషన్ లక్ష్యం - రాథోడ్ యువరాజ్



కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ 10,తెలంగాణ పత్రిక మండల కేంద్రానికి చెందిన పేద రైతు ఆడే ఇందల్ గత కొద్దిరోజుల క్రితం పరమావదించారు. ఈ సందర్భంగా అభ్యుదయ ఫౌండేషన్ సభ్యులు బుధవారం బాధితుని ఇంటికెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు. మృతుని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పెద్దకర్మ కార్యక్రమం కోసం అభ్యుదయ ఫౌండేషన్ గౌరవ సభ్యులు రాథోడ్ యువరాజ్ (ఉపాద్యాయులు), జాధవ్ సుశీల్ కుమార్, జాధవ్ జైల్సింగ్, పార్డే కిరణ్, దవనే విశ్వకాంత్, జాధవ్ మారుతీ, రాథోడ్ ధర్మేందర్, రాథోడ్ రాజేష్ కుమార్, జాధవ్ రంజిత్, జాటోత్ దవిత్ కుమార్ వారి సహకారంతో గురువారం సామాజిక సేవలో భాగంగా బాధిత కుటుంబానికి సహాయం చేయాలనే మానవతా దృక్పథంతో రూ.7000/- వేల రూపాయల నిత్యావసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు, భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబానికి అభ్యుదయ ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ భరోసానిచ్చారు. ప్రజలు ఏ కష్టంలో ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఆడే ఇందల్ గారు మనలో భౌతికంగా లేకపోయినా వారి మానవీయ భావాలు ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటాయని సభ్యులు తెలిపారు. యువత ఇలాంటి సామాజిక సేవలో ముందుండాలని అభ్యుదయ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

# బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గ బొల్లె సునీల్...



వెంకటాపురం, (తెలంగాణ పత్రిక) జనవరి.10 ములుగుజిల్లా వెంకటాపురం మండలం బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా బొల్లె సునీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రంగా కిరణ్ గారి సమక్షంలో నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ గా రాష్ట్ర మరియుజిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రకటించడం జరిగింది జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన బొల్లె సునీల్ మాట్లాడుతూ నన్ను జిల్లా కౌన్సిల్ మెంబర్ గా జిల్లా అధ్యక్షుల వారికి మరియు రాష్ట్ర అధ్యక్షుల వారికి జిల్లా కార్యవర్గ సభ్యులకు నాకు సహకరించిన వెంకటాపురం మండల పార్టీ కుటుంబానికి నా యొక్క ధన్యవాదాలు తెలుపుతున్నాను జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో భారీ మెజారిటీ గ్రామపంచాయతీలు కైవసం చేసుకుంటామని ఆయన అన్నారు

# గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డ యువకులు రిమాండ్



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 10నిజామాబాద్ నగరంలోని నాలుగవ టౌన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్ పేర్కొన్నారు.వివరాల్లోకి వెళ్లితే నగరంలోని వినాయక నగర్ లో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం మేరకు నాలుగవ టౌన్ పోలీసులు టీం తో వినాయక నగర్ లో ఒక ఇంటిపై దాడి చేసి నలుగురు వ్యక్తులు ఆకాష్, రోహిత్ కుమార్, శివరానా రామతేజ్ రెడ్డి,

# కాటిరేవుల(ఎడ్ల పండగ) మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



సిరిసిల్ల ,జనవరి10,(తెలంగాణ పత్రిక)వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలోని రేణుక ఎల్లమ్మ వద్ద మహాలక్ష్మి రైతు మిత్ర సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటిరేవుల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వారు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న కాటిరేవుల పండగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.. రైతులు ఎడ్లను పశుసంపదను తమ ఆస్తిగా భావిస్తారని తెలిపారు.. వ్యవసాయానికి సహాయం చేసే ఎడ్లను దైవంగా భావించి నేడు వాటికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు.. తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆనవాయితీని కొనసాగించడం పట్ల సంఘ సభ్యులు అభినందించారు..

# వైష్ణవ ఆలయాలకు వైకుంఠ ఏకాదశి శోభ ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్న భక్తులు. ఆలయాల వద్ద భారీగా బందోబస్తు.



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 10 వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.వేకువ జాము నుండే పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకొని ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయాల వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఆలయాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. మహావిష్ణువుకు ప్రీతికరమైన ఏకాదశులలో పుణ్యప్రదమైన ఏకాదశిగా వైకుంఠ ఏకాదశని భక్తులు భావిస్తారు.ఏకాదశి రోజున భక్తుల కోసం ఉత్తర ద్వారం నుండి భక్తులకు దర్శనం కల్పిస్తారు.ఈ రోజున యోగ నిద్ర లోంచి లేచిన మహావిష్ణువు ను దర్శించుకోవడం ద్వారా ముక్కోటి దేవతలను భక్తులు భావిస్తారు.ఈ పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవడం అనవక్తిగా వస్తున్న సంస్కృతి. దీంతో ఆలయాలను ముస్తాబు చేయడంతో పాటు అలంకార ప్రయంగా తీర్చిదిద్దారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ దేవాలయాలైన జెండా బాలాజీ మందిరం,సుభాష్ నగర్ లోని రామాలయం,ఖిల్లా రఘునాథ ఆలయం,అయ్యప్ప దేవాలయంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం,శివాజీనగర్‌లోనికృష్ణమందిరం,ఆర్యనగర్‌లోనివెంకటేశ్వరఆలయం,డిచ్పల్లిఖిల్లారామాలయం,ఇందల్వాయి రామాలయం తో పాటు, గంగస్థాన్ లోని ఉత్తర తిరుపతి క్షేత్రం,నర్సింగ్ పల్లి లోని వెంకటేశ్వర ఆలయం, అడవి మామిడిపల్లిలోని అపూర్వ వెంకటేశ్వర ఆలయ%శీ% తదితర వైష్ణవ భక్తులతో కిటకిటలాడాయి.నర్సింపల్లిలోని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది.స్వామివారిని భక్తుల దర్శనార్థం గరుడ వాహనంలో పురవీధుల్లో ఊరేగించారు.స్వామివారిని దర్శించుకునేందుకు నిజామాబాద్ జిల్లాతో పాటు భారీగా భక్తులు తరలివచ్చారు.నిజామాబాద్ ఏ ఎస్ పి రాజా వెంకట్ రెడ్డి నగరంలోని ఉత్తర తిరుపతి క్షేత్రంలోని స్వామివారిని ఉత్తర ద్వారంగుండాదర్శించుకున్నారు.అదేవిధంగా ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.

# సీనియర్ జర్నలిస్టు విజయ్ మృతి బాధాకరం సంతాపం తెలిపిన ప్రెస్ క్లబ్, వెల్ఫేర్ కమిటీ, స్టాపర్స్ అసోసియేషన్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10సీనియర్ జర్నలిస్టు విజయ్ హఠాన్మరణం చెందడం బాధాకరమని, ఆయన సేవలు మరువలేనివని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ అన్నారు.శుక్రవారం ఉదయం విజయ్ గుండె పోటుతో హఠాన్మరణం చెందడంతో నిజామాబాద్ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి ప్రెస్ క్లబ్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ, స్టాఫ్ రిపోర్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనివాళులర్పించారు. సీనియర్ జర్నలిస్టు విజయ్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు విజయ్ కబురు, ఆంధ్రభూమి మన తెలంగాణ, అక్షర విజేత జర్నలిస్టుగా పని చేశారని సమాజానికి ఉపయోగపడే ఎన్నోకథనాలు, వార్తలు రాసారని, ఆయన లేకపోవడం పత్రికా లోకానికి తీరనిలోటని అన్నారు. అందరితో నవ్వుతూ, కలివిడిగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. అకస్మాత్తుగా చనిపోవడం బాధాకరం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.అనంతరం అంత్యక్రియలో నిజామాబాద్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ ఆలేటి ఎల్లమ్మ జాతర వేలంపాట




నేడు శ్రీ ఆలేటి ఎల్లమ్మ జాతర వేలంపాటపాలకుర్తి జనవరి 10(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం బొమ్మెర అయ్యంగారి పల్లి గ్రామ శివారులో పచ్చని పొలాల మధ్య మహిమ కలిగిన మహిమాన్వితమైన శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లి అమ్మవారి జాతర ఎంతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా 16.01.2025 రోజున నిర్వహించుటకై ఆలయ కార్యవర్గం గ్రామ ప్రజలు ఖరారు చేయునైనది.ఇట్టి జాతరలో లడ్డు పులిహోర, పార్కింగ్, షాపులకు వేలంపాతను శనివారం రోజున నిర్వహిస్తున్నారు. కావున వేలంపాటలో పాల్గొని వారు ఐదువేల రూపాయలు చెల్లించి పాల్గొనవలసిందిగా గ్రామ కార్యవర్గం తెలియజేశారు.

# కోటగల్లి పాఠశాలలో రంగోలి పోటీలు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి10 సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీలకు రంగోలి పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. రెండవ తరగతి నుంచి 5వ తరగతి వరకు దాదాపు 40 మంది బాలికలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వారి సృజనాత్మకతో సందేశాత్మక మైన ముగ్గులను రంగు రంగులతో అందంగా వేశారు. ముగ్గుల పోటీలను నిజామాబాద్ రూరల్ ఎంఈఓ సేవుల నాయక్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ నైజర్ పాఠశాలను సందర్శించి ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినీలకు అభినందించారు. సవిత,మమత సౌందర్య న్యాయ నిర్ణయేతలాగా వ్యవహరించారు. రంగోలి పోటీలకు విద్యార్థినీల నుంచి చక్కటి స్పందన వచ్చింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, సవిత, సౌందర్య, మమత, ముకుంద, సంతోష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# బంగారం దుకాణంలో చోరీ...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతి జనవరి10డిచ్‌పల్లి మండల కేంద్రంలోని హేమ శ్రీ సిల్వర్ మర్చంట్ బంగారం దుకాణంలో చోరీ జరిగింది. గురువారం రాత్రి షట్టర్ ధ్వంసం చేసి లోనికి చొరబడ్డ దొంగలు సుమారు అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఉదయం గమనించిన షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు, కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట, జనవరి 10,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో సత్తయ్య,డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు షేక్ గౌస్, చెన్ని బాబు, గుండాడి రామ్ రెడ్డి, నంది కిషన్, మెండే శ్రీను తదితరులు కలిసి పరిశీలించారు. వంటకాలు ఎలా చేస్తున్నారని వంట చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# మీ..అభిప్రాయాలు మాకెంతో విలువైనవి

పోలీస్ సేవలపై..స్కాన్ చేసి తెలుపండి. ఎస్సై రమేష్ బాబు.(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 10: రాష్ట్రవ్యాప్తంగా డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు పోలీసుల సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా మండల ప్రజలు తమ అభిప్రాయాలనుతెలుపాలనిఎస్సైరమేష్‌బాబుసూచించారు.జిల్లాఎస్పీక-ార్యాలయంలోఎస్పిరామ్నాథ్కేకన్ఈమేరకు(%ట్ట్రజూం://నతీ.ఎవనతీ.ఖశీఎ/ట్లమీఇ-ఎణఎ%)ఆవిష్కరించారు.ఇందులో సూచించిన విధంగా ఎఫ్ ఐ ఆర్,ఈ చాలాన్( ట్రాఫిక్ ఉల్లంఘనలు), పాస్ పోర్ట్ ధ్రువీకరణ,ఇతర అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపాలని చెప్పారు. మీ అభిప్రాయాలు మాకెంతో విలువైనవన్నారు.

# జనవరి 11న మాదిగ కళాకారుల బస్సు యాత్రను జయప్రదం చేయండి

**- ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ**

వెంకటాపురం, (తెలంగాణ పత్రిక )జనవరి.10 ఈనెల 11 వ తేదీ నుండి ప్రారంభం కానున్న మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వెంకటాపురం మండల ఇన్చార్జ్ వావిలాల సాంబశివరావు మాదిగ అధ్యక్షతన లక్ష డబ్బులు వెయ్యి గొంతులు హైదరాబాదులో ఫిబ్రవరి 7న నిర్వహించే మహాసభకు మాదిగలు విజయవంతం చేయాలని ప్రజా సంఘాలను కోరారు. వెంకటాపురం మండలంలో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోకల శివ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది. యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా వావిలాల సాంబశివరావు మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రామ గ్రామాన డప్పు కళాకారుల యాత్ర ప్రారంభం కానున్నది తెలిపారు. వెంకటాపురం మండలంలో మాదిగ సామాజిక వర్గ ప్రజల అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఏ బి సి డి వారిగా వర్గీకరణ చేయాలని ఫిబ్రవరి 7న 1000 గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మాదిగలు హైదరాబాద్ నడిబొడ్డున డప్పు కొట్టి దండోరావేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించినట్లు తెలిపారు. మాదిగ పల్లెలకు వస్తున్న మాదిగ కళాకారులను బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వెంకటాపురం ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు యాసం మహేష్ మాదిగ, వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోకిల మల్లికార్జున్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి మాదిగ, గ్రామ అధ్యక్షులు చెన్నం వంశీ, గుగ్గిళ్ళ కళ్యాణ్ మరియు నాయకులు శ్రీను, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్...



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 10 వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేకువజామున దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ఈ నూతన సంవత్సరం రాష్ట్రంలోని ప్రజలు,సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరుకున్నారు అని తెలియజేశారు...

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ మంజూరు...

**- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**

కేసముద్రం ప్రతినిధి, జనవరి 10( తెలంగాణ పత్రిక)సిఎం రేవంత్ రెడ్డికి వేం నరేందర్ రెడ్డికి , ఎమ్మెల్యే మురళి నాయక్ కు ఎంపీ బలరాం నాయక్ చిత్రపటానికి పాలభిషేకం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, కేసముద్రం మండలానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపి, అనంతరం చిత్రపటానికి పాలభిషేకం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఏర్పాటుకు కృషిచేసిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి, ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ వసంత రావు,దామరకొండ ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ భనోత్ వెంకన్న, భూలోక రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎండీ తజొద్దీన్, రామచంద్రు, కాటం రామ్ రెడ్డి,కనుకూల రాంబాబు,కుమార్,శ్రీనివాస్,శేఖర్ రెడ్డి,హరి కృష్ణ, అరున్ తరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా రామన్నగూడెం, రాంనగర్ రహదారి



ఏటూరునాగారం జనవరి10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం,రాంనగర్ మీదుగా కమలాపురం వరకు గడిచిన సంవత్సరం వేసవి కాలంలో వేసిన తారు ,రామన్నగూడెం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కి అమర్చిన మెయిన్ పైపు లీకేజీ తో కొన్ని నెలల నుండి నీరు లేకేజీతో అక్కడ రోడ్డు మీద పెద్ద గుంత పడి రాంనగర్ మీదుగా రామన్నగూడెం ప్రారంభంలో కరకట్ట మీదుగా రోడ్డు దిగి రావాలి అక్కడ పడ్డ గుంత అటు నుండి వచ్చే వాహనాల కు సరిగా కనపడదు అదుపు తప్పి గుంతలో పడితే ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఈ విషయాన్ని గ్రామ పంచాయితీ సిబ్బంది తక్షణమే పరిష్కరించి వాహనదారులు ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జానపద నృత్య పోటీలలో జాతీయస్థాయిలో ఐదవ స్థానం పోందిన వావిలాల విద్యార్థులు...

**-విద్యార్థులకు అభినందనల వెల్లువ**




పాలకుర్తి జనవరి 10 (తెలంగాణ పత్రిక ):పాఠశాల విద్యార్థులలో జీవన నైపుణ్యాలు, సమానత్వము, విలువలు మొదలగు అంశాలపై అవగాహన ఏర్పరుస్తూ నేడు సమాజంలోని ప్రజలు వారి యొక్క జీవన విధానాలను అవగాహన చేసుకుని భవిష్యత్తులో బంగారు సమాజాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించనున్న భావిభారత పౌరులు నేటి మన విద్యార్థులు.మన తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో బాలబాలికలకు సమానత్వము, లింగ వివక్షత లేకుండా ఉండడం, జీవన నైపుణ్యాలు, సామాజిక విలువలు ,నైతిక విలువల పట్ల అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతుంది. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖరము నాటికలు ,జానపద నృత్యాలు మొదలు అంశాలపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన చేసుకునేలా ప్రోత్సహిస్తుంది.గత నెల నవంబరులో రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన సంక్షిప్త నాటిక , జానపద నృత్యం పోటీలలో జనగాం జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వావిలాల రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి గెలుచుకుంది.వీరికిజనవరి 5 తేదీ నుండి 08 వరకు జాతీయ స్థాయిలో జాతీయ విద్యా పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జాతీయ జానపద నృత్య పోటీలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ చారిత్రక నగరం గ్వాలియర్ లో వావిలాల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. జాతీయ స్థాయిలో జానపద నృత్య పోటీలలో మారుమూల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆణిముత్యాలు ఇలాంటి అవకాశాన్ని పొందడం ఆనందదాయకం.జాతీయస్థాయిలో నిర్వహించబడిన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వావిలాల విద్యార్థులు పాల్గొనడం జనగాం జిల్లాకు గర్వకారణం ,వారిని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయిని కొరియోగ్రాఫర్ కవిత, ఉపాధ్యాయ బృందం పిల్లలను తీర్చిదిద్దడంలో కృతకృతులయ్యారని అభినందించారు.రాష్ట్రస్థాయి ఉంది జాతీయ స్థాయికి వెళ్లి జానపద నృత్య పోటీలలో పాల్గొన్నందుకు అత్యుత్తమ ప్రదర్శన జాతీయస్థాయిలో ఐదవ స్థానం పొందినందుకు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ అభినందనలుతెలిపింది.ఈరోజు వావిలాల ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కొనుకటి రాణి విజేతలై పాఠశాలకు తిరిగి వచ్చిన విద్యార్థులకు ఘనమైన సన్మానం, శాలువాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను




కూడా ఈ కార్యక్రమంలో సత్కరించారు. అలాగే మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్




జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 10) జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఎ సాయి చరణ్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ఎఎంసి డైరెక్టర్లు కండెం సుజాత శేఖర్ వంశీ జాపార్ కిషన్ రాథోడ్ మల్లరెడ్డి రైకోడ్ నర్సింహులు శంకర్ పటేల్లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ ఎ సాయి చరణ్ మాట్లాడుతూ రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వ మద్దతు ధర కు మార్కెట్ లో కోనుగోలు చెస్తారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో సత్వర్ పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ వీర్ శేట్టి అశోక్ ఎడిఎ బిక్షపతి కాంగ్రెస్ నాయకులు ఉగ్గేల్లి రాములు ఖాజా మీయ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సాగిన సీతారామచంద్రస్వాముల శోభాయాత్ర

ములుగు జిల్లా బ్యూరో: రామన్నగూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వాముల ఆలయంలో శుక్రవారం రోజున నిర్వహించిన ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభోవంగా జరిగాయి.పురోహితులు పుల్లయ్య చార్యుల సమక్షంలో ఉదయం 6 గంటల నుండి అభిషేకాలు నిర్వహించగా భక్తిశ్రద్ధలతో వచ్చిన భక్తులు స్వామి వారి అభిషేక కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదం పొందారు.భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం అంత రామ స్మరణతో మార్మోగింది. అనంతరం సాయంకాలం ఉత్సవ విగ్రహాలను శోభాయాత్ర గా డప్పు చప్పులతో,కోలాటాలు నడుమ తీసుకెళ్లగా గ్రామస్థులు కొబ్బరి కాయలు కొట్టి ,హారతి పత్తి దీవెనలు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కారం పోశాలు, అయ్యప్ప స్వాముల సంఘం గురుస్వామి అల్లి శ్రీనివాస్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లే



ఆదినారాయణ,మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, కమిటీ సభ్యులు బండారి నర్సింహులు, తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కృషి వలన 2600 ఎకరాలకు సాగునీరు




**- హరీష్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన రైతులు!**

చిన్నకోడూర్. జనవరి. 10.( తెలంగాణ పత్రిక) సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం, విఠలాపూర్, గంగాపూర్ సరిహద్దులో ఉన్న రైతులకు సాగు చేసుకోవడానికి మీరు అందడం లేదని మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుకి. రైతులు విన్నవించగా సంబంధిత అధికారులతో మాట్లాడి. అదేవిధంగా కాల్వ కోసం భూములు పోయే రైతులతో మాట్లాడి ఒప్పించి కాల్వ పనులను ప్రారంభించడం సంతోషకరమని రైతులు అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్, హరీష్ రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేసి హరీష్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య పాల్గొని మాట్లాడుతూ భూములు పోతున్న రైతులకు తొందరగా డబ్బులు అందించాలని అదేవిధంగా తక్షణమే పనులు ప్రారంభించామని చెప్పగా అధికారులు జెసిబి ద్వారా వెంటనే పనులు ప్రారంభించారు. ఈ కాలువ ద్వారా 2600 ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మద్దికుంట నవీన్, యూత్ మండల అధ్యక్షుడు గుండెలి వేణు, స్థానిక రైతులు కుంటయ్య, రాములు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## పెద్ద సేవపై విహరించిన వేములవాడ రాజన్న


వేములవాడ జనవరి 10తెలంగాణ దినపత్రికవైకుంఠ ఏకాదశి సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పూజ కార్యక్రమాలు అనంతరం అంతరాలయంలో హరిహరులు పెద్ద సేవపై విహరిస్తూ.. భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు సందడిగా



మారాయి. ఆలయం పచ్చని తోరణాలు రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా దర్శనమిస్తోంది.

## ముక్కోటి ఏకాదశి.. రాజన్న ఆలయంలో విశిష్ఠ పూజలు

వేములవాడ డిసెంబర్ 10 తెలంగాణ దినపత్రిక హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉ. మంగళ వాయిద్యాలు, సుప్రభాతం, ఆలయం శుద్ధి చేసి ప్రాతఃకాల పూజ నిర్వహించారు. ఉ. 5.10 గంటలకు స్వామివారి పల్లకి సేవ ద్వారా ఉత్తర ద్వారం ప్రవేశం చేసి పెద్ద సేవపై అధిరోహణ చేశారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ అనంతరం రాజగోపురం ముందు ఏకాదశి విశిష్ఠత ప్రవచనాలు నిర్వహించారు.



# యాదగిరిగుట్టలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



-ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న భక్తులు
-నరసింహ నామస్మరణంతో మార్మోగిన ఆలయం

యాదగిరిగుట్ట, జనవరి10 యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ (ముక్కోటి )ఏకాదశి వేడుకలుఘనంగా నిర్వహించారు.దేవస్థాన ప్రధానాలయం ఉత్తర ద్వారం ద్వారా ఉదయం 5:15 గంటలకు స్వామివారు వైకుంఠనాథుడిగా గరుడ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వామువారిని కనులారా వీక్షించి తరించారు.భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ వేడుకల్లో ప్రభుత్వ బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,అనువంశిక ధర్మకర్త నరసింహామూర్తి,ఈవో భాస్కరరావు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## దైవనామస్మరణతో మారుమ్రోగిన రామాలయాలు



- వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలలో ఉత్తరద్వారదర్శనాలు,ప్రత్యేక పూజలు

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు ఉత్తరద్వారం ద్వార స్వామివారిదర్శనం కల్పించారు బలభద్రపురం గ్రామంలో ప్రతి రామాలయంలోనూ భక్తులు హరినామస్మరణతో ఏకాహాలు నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారు దర్శనమిచ్చారు ముక్కోటి ఏకాదశి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు వచ్చిన భక్తులందరికీ ఆలయ కమిటీ వారు అన్న ప్రసాద వితరణ చేశారు సాయంత్రం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది.కాలువవీధి,నడివీధి, చెరువువీధి,నందిరామాలయం,గొల్లపేట,వెలమపేట,నైలీలపేట మరియు గ్రామంలోగల అన్ని రామాలయంలోనూ దైవనామస్మరణతో మారుమ్రోగయి ఈ సందర్భంగా కాలవ వీధి రామాలయ కమిటీ సభ్యులు కోనాల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి మరియు విశిష్ట పర్వదినాలరోజుల్లో గ్రామంలో గల అన్ని రామాలయాలకు పుష్పాలంకరణచేసి,పూజలునిర్వహించి భక్తులు ఉదయం నుండి మరుసటి రోజు ఉదయం వరకు దైవ నామస్మరణతో భజనలు చేస్తారని వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తారని గ్రామ ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఇది ప్రతి సంవత్సరం కొనసాగుతుందని తెలియజేశారు

# బాలిక కిడ్నాప్ కేసులో ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ ఛాలెంజింగ్ గా తీసుకొని చేధించిన రాజన్న సిరిసిల్ల పోలీసులు

- సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ముగ్గురు నిందుతుల అరెస్ట్..
- బాలిక కిడ్నాప్ కేసును చేధించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.
- బాలికను జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులకు అప్పగించిన జిల్లా ఎస్పీ.



సిరిసిల్ల, జనవరి 10,(తెలంగాణ పత్రిక) జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.నిందుతుల వివరాలు...%ూా% 1:శ్రీరామోజీ వెంకట నరసమ్మ %ఃు/శీ% వెంకట రామ్ నరసయ్య, 50 %ఎతీం,తీ/శీ% మిలట్రీ కాలనీ,మహబూబాబాద్.%ూా% 2: గంభీరపు అంజవ్వ జయరాజు, 40 %ఎతీం, ాజ%- మాల గోనుపాడు జోగులాంబ గద్వాల్ %ఎఅర్%, ప్రస్తుతం మిలటరీ కాలనీ,మహబూబాబాద్.%ూా% 3: కునపురి ఉప్పమ్మ %ఃు/శీ% ముత్తయ్య, 55 %ఎతీం%, మాల మల్యాల మహబూబాబాద్ %ఎఅర్%. ప్రస్తుతం మిలటరీ కాలనీ, మహబూబాబాద్.మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సింగారపు మధు, లాస్య అనే దంపతులు ఇద్దరు కుతురులు ఉండగా,లాస్యకు మతిస్థిమితం కారణంతో భర్తతో వ్యక్తిగత కారణాలవల్ల గత కొద్దిరోజులుగా దూరంగా ఉంటుంది.లాస్య తన కూతురు సింగారపు అద్విత (4) రాజన్న దర్శనానికి వేములవాడ వచ్చి ఇక్కడే ఉండగా మహబూబాద్ కి చెందిన ముగ్గురు మహిళలు వేములవాడ రాజేశ్వర స్వామి దేవస్థానానికి రాగా లస్యతో చనువు ఏర్పడి అందరు కలిసి దాదాపు 5 రోజులుగా వేములవాడ గుడి ఆవరణలో నిద్ర, మొక్కులు తీర్చుకున్నారు.ఈక్రమంలో పాప యొక్క తల్లి మతిస్థిమితం కారణంతో పాపను సరిగా చుడుకోవడం లేదని గ్రహించిన ముగ్గురు అనుమానిత మహిళలు పాపాని దగ్గరకి తీసుకొని పరిచయం పెంచుకొని నమ్మించారు.పాప యొక్క తల్లి సరిగా పట్టించుకోవట్లేదని గ్రహించిన ఆముగ్గురు మహిళలు అదే అదనుగా భావించి తేదీ:23/12/2024 రోజున వారితో పాటే పాపను తీసుకెళ్లగా ఇట్టి సంఘటనపై పాప మేన మామ అయిన పలమారు గంగస్వామి, %=/శీ%. బాలరాజుపల్లీ అతను సంఘటన జరిగిన వారం రోజులకు 30/12/2024 రోజున వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా బాలిక తల్లి మతిస్థిమితం లేని కారణంగా ఎలాంటి విషయలు చెప్పకపోవడంతో ఎలాంటీ ఆధారాలు లేనప్పటికీ జిల్లా పోలీస్ యంత్రాంగం ఛాలెంజింగ్ గా తీసుకొని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో వేములవాడ టౌన్ సి.ఐ వీరప్రసాద్, టాస్కోఫర్స్ సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ లు సుధాకర్,రమేష్, జునైద్,సిబ్బంది తిరుపతి,రాజేష్,అక్షర్, శ్రీనివాస్,మహిపాల్,ఇమ్రాన్,గోపాల్,బాబాయ్ లతో ఏడూ స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి ఎస్పీ పర్యవేక్షణలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాజరాజేశ్వర దేవస్థానం,బస్టాండ్లో,రైల్వే స్టేషన్లు,హైదరాబాద్,కరీంనగర్ , వరంగల్, ఖమ్మం,విజయవాడ,కోదాడ పరిసర ప్రాంతాలలో గల సిసి కెమెరాలు పరిశీలించి ఆధునిక సాంకేతికను ఉపయోగించి నిందితులు మహబూబాబాద్ జిల్లా ఒక గ్రామంలో ఉన్నట్లు తెలుసుకొని ఆ గ్రామ ఉప సర్పంచ్ సహాయంతో నిందుతులు అయిన శ్రీరామోజీ వెంకట నరసమ్మ,గంభీరపు అంజవ్వ,కునపురి ఉప్పమ్మ ల వద్ద నుండి పాపాను కాపాడి %జఔజ%(బాల రక్షక భవన్) చైర్మన్ అంజయ్య అప్పజెప్పడం జరిగిందని తదుపరి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగుందని, నిందుతులు అయిన ముగ్గురు మహిళలను ఈరోజు రిమాండ్ కి తరలించాడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.సంఘటన జరిగిన ఏడు రోజులకు పిద్యాదు అందినప్పటికి



తల్లి మతిస్థిమితం లేమి కారణంగా ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ ఛాలెంజింగ్ గా తీసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియెగిస్తూ అద్విత అపహరణ కేసును ఛేదించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,వేములవాడ టౌన్ సి.ఐ వీరప్రసాద్,టాస్కోఫర్స్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్,ఎస్ఐలు సుధాకర్, రమేష్ ,జునైద్ మరియు సిబ్బంది తిరుపతి,రాజేష్, అక్షర్, శ్రీనివాస్, మహిపాల్, ఇమ్రాన్, గోపాల్,బాబాయ్ లను అభినందించి ప్రశంశ పత్రాలు అందించడం జరిగింది.మీడియా సవేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్ ,సదన్ కుమార్, ఎస్.ఐ లు సుధాకర్, రమేష్, జునైద్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కామారెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా

- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం)
- కామారెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా, వినతిపత్రం అందజేత




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 10: ఆశ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ మీకు మేం అందజేసిన వినతి పత్రాన్ని మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కి అందజేయాలని, మా సమస్యలపైన తమరు రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్సిడ్ వేతనం రూ.18,000 లు ప్రకటనతో పాటు ఇతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా తమరు కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఆయనకు ఇచ్చిన వినతి పత్రంలో తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18,000/-లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశామని, సమ్మె సందర్భంగా (ది. 09-10-2023న) హైదరాబాద్, కోటి లో గల కమీషనర్ కార్యాలయం ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించాం. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్ధిష్టమైన హామీలు ఇచ్చారన్నారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.పై హామీల్లో ప్రింటెడ్ రిజిష్టర్స్ ఇచ్చారు. స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారు. నిరంతరం ఆందోళనా - పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నామన్నారు. కావున పై అంశాలను పరిశీలించి, మా న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని, ఈ క్రింది డిమాండ్స్ను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. డిమాండ్స్ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000 లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి.12 ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలి. గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9న జూలై 30న డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సి తదితర టార్గెట్స్ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి. 6 నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలి. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. ఆశాలకు పూనమ్ క్లాత్తోతో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. 2021 జూలై నుండి డిశెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి.2022, 2023, 2024 సం?ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి. 2024 మార్చి 3-5 వరకు 3 రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి. ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్రూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలి. ఆశాలకు పని భారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు మై న్యాయమైన నియమాలను పరిష్కరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు ఇందిర, కార్యదర్శి రాజశ్రీ, పిహెచ్సి అధ్యక్ష కార్యదర్శులు మమత, ప్రమీల, పద్మ, లావణ్య, రాజమణి, మణెమ్మ, భాగ్యలక్ష్మి, లావణ్య, పద్మ, జిల్లాలోని ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మల్లాపూర్: జనవరి 10 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శు క్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మెరకు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో, వి.వి రావు పేట లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో, వాల్గొండా గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు వందలాది సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను



చెల్లించుకున్నారు. కాగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



# వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో

# రాత్రి రాత్రికే 99 రిజిస్ట్రేషన్లు

## - సబ్ రిజిస్టర్ డి.రామచంద్రయ్య..




**తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (జనవరి 10):** వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం వేదిక రాత్రి సమయంలో జరిగిన రిజిస్ట్రేషన్లుబి స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో కలకల రేపింది కొద్ది రోజుల క్రితం వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఒక్కరోజే రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు లేఅవుట్ క్రమబద్ధీకరంగా (ఎల్ఆర్ఎస్)ఆమోదం పొందని స్థిరాస్తి ప్లాటుకు 99, రిజిస్ట్రేషన్లు చేసినట్టు తెలిసింది ఖమ్మం నగర పాలక సంస్థ సరిహద్దు ఉండే వైరా పురపాలక సంఘంతో పాటు కొణిజర్ల మండలంలో పరిధిలోని స్థిరాస్తి వెంచర్లు ఉన్నాయి వీటిలో కొన్ని (ఎల్ఆర్ఎస్ ) దరఖాస్తు చేసినవి ఉండగా అనుమతులు ఇంకా రాలేదు అనుమతులు లేని ఫ్లాటుకు సబ్ రిజిస్టర్ ఏకంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం చర్చి చర్చనీయాంశంగా

మారింది ఖమ్మం- వైరా రోడ్ ప్రధాన రహదారిలో వ్యాపారానికి మంచి డిమాండ్ ఉంది కొనిజర్ల మండలంలో తనికెళ్ళ, అమ్మపాలెం గ్రామంలో తదితర ప్రాంతంలో వెంచర్లు వెలిశాయి వైరా కొనిజర్ల మండలాలకు కొన్ని వెంచర్లకు నిబంధనలు విరుద్ధంగా పాటించలేదన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి అనుమతులు లేని లేఔట్లలోని స్థలాలు రిజిస్ట్రేషన్లు చేయకుండా ప్రభుత్వ నిబంధన జారీ చేసింది ఈ క్రమంలో వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు నిబ్బందులకు విరుద్ధంగా పక్కకు తోసి (ఎల్ఆర్ఎస్) లేని వాటికి గోప్యంగా రిజిస్ట్రేషన్ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం వైరా సబ్ రిజిస్టర్ కు ఫోన్ చేసి మండిపడ్డారు

## జై హనుమాన్‌లో రానా?.. కథను మలుపుతిప్పే పాత్రేనా?



'జై హనుమాన్' సినిమాపై అంతకంతకూ అంచనాలు పెంచేస్తున్నాడు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. ఇటీవలే ఇందులో హనుమాన్‌గా 'కాంతార'ఫేం రిషబ్‌శెట్టిని పరిచయం చేస్తూ విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆడియన్స్‌ని ఓ రేంజ్‌లో ఆకట్టుకున్నది. తాజాగా ఇప్పుడు మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు ప్రశాంత్‌వర్మ. నటుడు రానా, రిషబ్‌శెట్టితో కలిసి దిగిన ఫొటోను తన ఎక్స్(ట్విటర్)లో పంచుకుంటూ.. దానికి 'జై జై హనుమాన్' అని క్యాప్షన్ జోడించి, రిషబ్‌శెట్టి, రానా దగ్గుబాటి, ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌ను కోట్ చేశారు. దీంతో ఇప్పుడు ఈ ఫొటో ఫిల్మ్ సర్కిల్స్‌లో చర్చనీయాంశమైంది. రానా ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవుతున్నాడని ఈ పోస్ట్ చెప్పకనే చెప్పింది. ఒక వేళ చేస్తే అది కథను మలుపుతిప్పే పాత్రే అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభాస్ 'స్పిరిట్'లో

# డబుల్ ధమాకా...



ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తూ ఉంటే అందరికీ మైండ్ బ్లాంక్ అవుతుందేమో. సలార్, కల్కి 2898 ఏడీ అంటూ చాలా తక్కువ గ్యాప్‌లో తీసుకు వచ్చిన ప్రభాస్ 2025లో రాజాసాబ్, ఫౌజీ సినిమాలతో సందడి చేయనున్నాడు. ప్రభాస్ సినిమాల గురించి రోజూ ఏదో ఒక వార్త మీడియాలో చక్కర్లు కొడుతూనే ఉంది. ప్రభాస్ చాలా సినిమాలు చేస్తున్నా ఎక్కువ శాతం మంది సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో చేయబోతున్న 'స్పిరిట్' కోసం వెయిట్ చేస్తున్నారు. అర్జున్ రెడ్డి, యానిమల్‌తో ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి 'స్పిరిట్'ను సైతం అదే తరహాలో వైల్డ్‌గా రూపొందించే అవకాశాలు ఉన్నాయి. ప్రభాస్‌ను ఇప్పటి వరకు చూసిన దానికి పూర్తి విభిన్నంగా స్పిరిట్‌లో చూసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా ఒక పోలీస్ స్టోరీ అంటూ దర్శకుడు అధికారికంగా క్లారిటీ ఇచ్చారు. ఇదే సమయంలో సినిమాలో ప్రభాస్ డ్యుయెల్ రోల్ అనే వార్తలు వస్తున్నాయి. డ్యుయెల్ రోల్ గురించి ఇంకా అధికారికంగా క్లారిటీ రాలేదు. అప్పడే హీరోయిన్స్ విషయమై మీడియా వర్గాల్లో, ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ మొదలైంది. స్పిరిట్ కోసం దర్శకుడు సందీప్ ఇద్దరు హీరోయిన్స్‌తో చర్చలు జరుపుతున్నాడట. ప్రభాస్ రెండు ఏజ్ గ్రూప్ పాత్రల్లో కనిపించబోతున్నాడని, అందుకే ఒక పాత్రకు జోడీ లేడీ సూపర్ స్టార్ నయనతారను, మరో పాత్రకు జోడీగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నాను ఎంపిక చేసేందుకు చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. నయనతారతో ప్రభాస్ 'యోగి' అంటూ సందడి చేశాడు.

ఇక సందీప్ గత చిత్రం యానిమల్‌లో రణబీర్ కపూర్ కి జోడీగా రష్మిక మందన్నా నటించింది. కనుక ఆమెను రిపీట్ చేయాలని సందీప్ భావిస్తున్నాడట. ఇప్పటి వరకు హీరోయిన్స్ విషయమై యూనిట్ సభ్యుల నుంచి ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.. కానీ చర్చలు జరుగుతున్నట్లుగా లీక్‌లు ఇస్తున్నారు. స్పిరిట్ షూటింగ్ మామూలుగా అయితే ఈ ఏడాదిలోనే షురూ కావాల్సి ఉంది. ఆగస్ట్ వరకే స్క్రిప్ట్ పూర్తవుతుందని, షూటింగ్ కూడా స్టార్ట్ చేస్తామని అప్పట్లో సందీప్ రెడ్డి సోదరుడు అన్నాడు. కానీ ఇంత వరకు స్పిరిట్ గురించి, షూటింగ్ అప్డేట్ గురించి అధికారికంగా అప్డేట్ ఇవ్వలేదు.




## 17 ఏండ్ల తర్వాత.. ప్రభాస్‌తో జతకట్టనున్న నయనతార..?

సూపర్‌స్టార్లకు జోడీగా సూపర్‌స్టారే ఉండాలి. అప్పుడే తెరకు నిండుదనం. నయనతార ఇంటికి నిర్మాతలు క్యూ కట్టేది కూడా అందుకే. షారుక్, రజనీకాంత్ లాంటి సూపర్‌స్టార్లకు సరైన జోడీ నయనతారే అని ఇప్పుడు చాలామంది దర్శక, నిర్మాతల భావన. అందుకే దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కూడా రీసెంట్‌గా నయనతారను కలిశారట. 'స్పిరిట్' కథ కూడా వినిపించాడట. ఆమెక్కూడా కథ, పాత్ర బాగా నచ్చాయని వినికిడి. ప్రభాస్ 'స్పిరిట్'లో నయన్ నటించనున్నట్టు గతంలోనే వార్తలొచ్చాయి. అయితే.. అందులో నిజం ఎంతుందో తెలీక, అది రూమర్‌గానే మిగిలిపోయింది. ఇప్పుడైతే ఆ వార్త గట్టిగానే వినిపిస్తున్నది. సాధారణంగా సందీప్‌రెడ్డి కథల్లో కథానాయిక పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. పాత్ర తీరుతెన్నులు కూడా కొత్తగా ఉంటాయి. అందుకే నయన్ జాక్‌పాట్ కొట్టేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2007లో వచ్చిన 'యోగి' సినిమాలో ప్రభాస్‌తో జతకట్టింది నయనతార. ఇప్పుడు 'స్పిరిట్'లో ఆమె నటిస్తే.. 17ఏండ్ల తర్వాత ప్రభాస్ తో నటించినట్టవుతుంది.

## బరువు పెరగండి అంటూ నెటిజన్ కామెంట్..

# సీరియస్ అయిన సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకుంది. అనారోగ్య సమస్యల కారణంగా ఏడాదికాలంగా సినిమాలకు బ్రేక్ తీసుకున్న సామ్.. ప్రస్తుతం మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌లో బిజీ అవుతోంది. తాను నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఇందులో భాగంగా సోమవారం తన ఇన్‌స్టా వేదికగా ఆస్క్ మీ ఎనీ థింగ్ సెషన్ నిర్వహించింది. అభిమానులతో సరదాగా కాసేపు ముచ్చటించింది. అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చి ంది. ఈ క్రమంలో ఓ నెటిజన్ సమంతను ఆసక్తికర ప్రశ్న వేశారు. కాస్త బరువు పెరగాలని విజ్ఞప్తి చేశారు. 'ప్లీజ్ మేడం, కాస్త బరువు పెరగండి' అంటూ నమస్కరిస్తున్న ఎమోజీతో కామెంట్ పెట్టారు. సదరు అభిమాని రిక్వెస్ట్‌పై సమంత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. 'మళ్ళీ బరువు గురించే ప్రశ్న. మయోసైటిస్ కారణంగా వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం నేను చాలా స్ట్రిక్ట్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నాను. అందువల్లే నా బరువు ఇలా ఉంది. నా ఆరోగ్య పరిస్థితుల వల్ల నేను ఇలానే ఉండాలి. ఇతరులను జడ్జ్ చేయడం ఆపండి. మనం2024లో ఉన్నాం. దయచేసిన అవతలి వాళ్లను కూడా బతకనివ్వండి' అంటూ గట్టిగా సమాధానం ఇచ్చింది. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. సమంత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న స్పై యాక్షన్ సిరీస్ "సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్ రాబోతుంది. ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వేదికగా నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ఎంపీటీసీ తిరుపతిని పరామర్శించిన హరీశ్ రావు



నంగునూరు, జనవరి 10 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం అక్కనపల్లి - సిద్దన్న పేట మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతికి హైదరాబాద్ లోని రెనోవో ఆస్పత్రిలో గుండె శస్త్ర చికిత్స జరుగుతున్న విషయాన్నీ తెల్సుకొని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. తిరుపతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. తిరుపతికి, అతని కుటుంబ సభ్యులకు అధైర్య పడకండి ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని ఇచ్చారు.

## ఆటో నడవక ఆదాయం రాక -అప్పుల బాధతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య



నంగునూరు, జనవరి 10 (తెలంగాణ పత్రిక):ఆటో నడవక ఆదాయం సరిగా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చ లేక తీవ్ర మనస్థాపానికి గురైన ఆటో డ్రైవర్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జరిగింది. రాజగోపాల్పేట ఎస్సై అసిఫ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన జంగిటి నరసింహులు(36) గత రెండు సంవత్సరాల క్రితం నూతనంగా ఇల్లు కట్టడంతో ఐదు లక్షల వరకు అప్పు అయ్యింది. దీంతో ఆటో నడుపుతూ అప్పులు తీర్చలేక పోయారని, ఆటో సరిగా నడవక ఆదాయం లేక అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో రాత్రి సమయంలో ఫ్యానుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి భార్య భవాని, కూతురు, కుమారుడు ఉన్నారు. భార్య భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నంగునూరు, జనవరి 10 (తెలంగాణ పత్రిక):అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్ పేట ఎస్సై ఆసిఫ్ తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామ శివారులో పెట్రోలిగ్ చేస్తుండగా నంగునూరు గ్రామం రామచద్రపురం కాలనీ కి చెందిన మోతె సాయి తరుణ్ తన ట్రాలీ ఆటో (టీఎస్ 36 టిఏ 5850 నెంబర్ గలది) లో అక్రమంగా రేషన్ కార్డు దారులకు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన రేషన్ బియ్యం సేకరించి, దగ్గర్లోని ఫౌల్ట్రీ ఫారం లకు అధిక ధరలకు అమ్మడానికి రవాణా చేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో దాదాపు 30 క్వింటళ్ల బియ్యం పట్టుకొని పిఎస్ కు తరలించినట్లు తెలిపారు. సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు సాయి తరుణ్ మీద కేసు నమోదు చేసినట్టు రాజగోపాల్పెట ఎస్సై అసిఫ్ వివరించారు.

## మృతుని కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం

నంగునూరు, జనవరి 10 (తెలంగాణ పత్రిక):ఇటీవల వరి పొలంలో వ్యవసాయం చేస్తూ గుండెపోటుతో మరణించిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామానికి చెందిన నిరుపేద రైతు రవీందర్ కుటుంబాన్ని ప్రముఖ వ్యాపార వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రవీందర్ పిల్లలు చిన్న వాళ్లు కావడంతో వారికి అన్ని విధాల అండగా ఉంటానని అధైర్యపడద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గట్టు శ్రీనివాస్,బలమల్లు, కొండల్, భాస్కర్ రెడ్డి, సత్తయ్య, గణేష్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో పి ఎన్ మూర్తి క్లాత్ స్టోర్స్ సహకారంతో సంక్రాతి ముగ్గుల పోటీలా నిర్వహణ



కమలాపూర్ తెలంగాణ పత్రిక (జనవరి 10) కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో పి ఎన్.మూర్తి క్లాత్ స్టోర్స్ హనుమకొండ వారి సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ ముగ్గుల పోటీలకు ము ఖ్య అతిథులుగా కమలాపూర్ సిఐ హరికృష్ణ ,రిటైర్డ్ డిఎస్పి పుల్ల సంజీవ రావు, ఎక్స్ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి , డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ,కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తౌటం ఝాన్సీరాణి - రవీందర్ లు విచ్చేశారు. ముగ్గుల పోటీలో దాదాపు యాభై మంది పాల్గొని చక్కని ముగ్గులతో పోటీలో పాల్గొన్నారు.మహిళల వేసిన ముగ్గులకు స్థానిక గర్ల్స్ అండ్ బాయ్స్ హై స్కూల్ నుండి విచ్చేసిన ఉపాధ్యాయురాలు న్యాయ నిర్ణేతలు గా ఉండి విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు అతిథులు బహుమతులు మొదటి బహుమతి నందికొండ అనుషా, 10,116/- విలువగల పట్టుచీర రెండవ బహుమతి పుల్ల హేమలత 5,116/-ల విలువగల పట్టుచీర మూడవ బహుమతి మౌటం లావణ్య 3,116 /-విలువల పట్టు చీర మరియు 10 మందికి కన్సోలేషన్ బహుమతులుగా ఒక్కొక్కరికి 1,116 /-రూపాయల విలువగల పట్టు చీరలను బహుకరించడం జరిగింది. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్సులు బహుమతిగా అందజేయ డం జరిగింది. నిర్వాహకులు అతిధులకు న్యాయ నిర్ణేతలు కు శాలువాతో సన్మానించారుదీనితో పాటు పుల్ల ఫ్యామిలీ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ వారు మూడు వందలా మందికి కంటి పరీక్షలు చేసి అవసరం అయినా వారికి కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పుల్ల ఫామిలీస్ సభ్యులు పుల్ల కొమురయ్య , పుల్ల ఎడ్వర్డ్, పుల్ల సుధాకర్, పుల్ల సంజీవ్ , పుల్ల యొసెబు, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్ , పుల్ల ఐలయ్య , పుల్ల శంకర్ , పుల్ల వినోద్ , పుల్ల కుమార్ , పుల్ల రాజు ,పుల్ల నవీన్ , పుల్ల రాజేష్, పుల్ల శ్రీకాంత్, పుల్ల వర్సిత్, పుల్ల రాధ,పుల్ల బుజ్జమ్మా,పుల్ల గీత, పుల్ల విజయ, పుల్ల హైమా, పుల్ల ఉమా , పుల్ల రాజేంద్ర లు ,మండల ప్రజలు ముగ్గుల పోటీదారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 50 క్వింటళ్ళు పిడిఎస్ బియ్యం పట్టివేత

### -: వాహన యజమానులపై కేసు నమోదు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 10:అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న రెండు వాహనాలను గురువారం రాత్రి పోలీసు లు పట్టుకున్నారు చౌటకుర్ మండలం తార్డన్ పల్లి గ్రామంలో ఏపీ 28 టిఈ 1685 నెంబర్ గల డీసీఎం లోకి టీఎస్ 15 యూడి 0984 నంబర్ గల మహేంద్ర వాహనంలో నీ బియ్యం బస్తాలను లోడ్ చేస్తున్నారు నమ్మకమైన సమాచారం మేరకు పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు రెండు వాహనాలలో పిడిఎస్ బియ్యం పట్టుబడగా 50 క్వింటళ్ళు ఉన్నట్లుగా నిర్ధారించారు పట్టుబడిన బియ్యం బస్తాలను అదే వాహనలలో అందోల్ లోని మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ కు తరలించినట్లు ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ తెలిపారు ఈ మేరకు వానాల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు




# తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించాలి

### - డిఆర్సి కేంద్రంలో తడి, పొడి చెత్త వేరు చెయ్యడం లో నిర్లక్ష్యం వద్దు.

### - పురపాలక కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్



దుబ్బాక ప్రతినిధి, జనవరి10(తెలంగాణ పత్రిక):దుబ్బాక పురపాలికలోని పలు వార్డులలో ఇండ్ల నుంచి తడి పొడి, చెత్తను విడివిడిగా సేకరించాలని పారిశుద్ధ్య సిబ్బందికి శుక్రవారం దుబ్బాక పురపాలక కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ సూచించారు.పురపాలికలోని లచ్చపేట వార్డులో నిర్మించిన డిఆర్సి సి కేంద్రాన్ని సిబ్బందితో కలిసి పరిశీ లించారు.పారిశుద్ధ్య సిబ్బంది ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేయడం పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిఆర్సిసి కేంద్రంలో ఏర్పాటు చేసిన తొట్టెల్లో విడివిడిగా తడి, పొడి చెత్తలను వేరు వేసి ఎరువులను తయారు చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. పురపాలికలో రహదారులపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా, చెత్త సేకరణ వాహనాలలో మాత్ర మే వేయాలని కోరారు.డిఆర్సిసి కేంద్రంలో తడి- పొడి చెత్త వేరు చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం వద్దని, ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చవద్ద ని సూచించారు.అనంతరం లచ్చపేట 11వ వార్డులోని రజక వాడలో రూపాయలు 2.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న 300 మీటర్ల మట్టి రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పురపాలిక సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బుస్సా ప్రవీణ్, బారాస నాయకుడు నందాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మల్లన్న, కొండపోచమ్మ సాగర్ నుండి నీళ్లను విడుదల చేయాలి గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):మల్లన్న సాగర్ కెనాల్ నుండి హల్దీ వాగులోకి కొండపోచమ్మ సాగర్ కెనాల్ నుండి కూడవెల్లి వాగులోకి, తుర్కపల్లి కెనాల్ లోకి వెంటనే గోదావరి జలాలను విడుదల చేయాలని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు వరి నార్లు పోసుకొని సాగునీరు కోసం ఇతర పంటలు వేసుకుని సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని సీజన్ ప్రారంభమై ఎన్నో రోజులైనప్పటికీ రైతులకు కాలువల ద్వారా నీటిని విడుదల చెయ్యకపోవడం చాలా దురదృష్టకారం అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే కాలువల లోకి గోదావరి జలాలను పంపి రైతులకు సాగునీరు అందించాలని రైతుల పక్షాన కోరారు. గత కేసిఆర్ ప్రభుత్వం రైతులకు నారుమల్లు పోసుకున్న వెంటనే సకాలంలో సాగునీరు అందించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే సాగునీరు అందించాలని



డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాదిమంది రైతులతో కలిసి కాలువలోకి సాగునీరును వదులుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అధికారులను ఆయన హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతు పొలాలకు సాగర్లలో పుష్కలంగా నీళ్లు ఉన్న సాగుకు అందించకపోవడం బాధాకరమన్నారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి, నియోజకవర్గ స్థాయి నేతలు కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి దంపతులు, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి దంపతులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారుమాట్లాడుతూ తెలంగాణ ప్రాం తంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించుకున్నట్లు



తెలిపారు. రాష్ట్రం పాడి పంటలతో తులతూగి సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు స్పష్టం చేశారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా వెంకటరామిరెడ్డి



నంగునూరు, జనవరి 10 (తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల అధ్యక్షునిగా నంగునూరు మండల కేంద్రానికి చెందిన వెంకట్రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. వెంకట్రాంరెడ్డి అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఇది రెండవసారి. తన ఎన్నిక పట్ల వెంకట్రామిరెడ్డి పార్టీ కార్యకర్తలకు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగారి మోహన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## మన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 10(తెలంగాణ పత్రిక):వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియ చేస్తూ మనవార్త రిపోర్టర్ కొడెపాక శ్రీకాంత్ నిర్వహిస్తున్న మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలువడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షాన ఉండి అందరికంటే ముందు ఉండాలని మన వార్త పత్రిక అని అన్నారు మనవార్త యజమాన్యానికి జిల్లా యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు సోదా కిరణ్, కొండపాక రఘు, నైమ్, కృష్ణ, వీరు, శ్రీకాంత్, నరేందర్ తదివరులు పాల్గొన్నారు.

## బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షులుగా పంజాల అశోక్ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులుగా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన పంజాల అశోక్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంజాల అశోక్ గౌడ్ బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఇది రెండవసారి. తన ఎన్నిక పట్ల అశోక్ గౌడ్ బీజేపీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, ఎంపీ మాధవనేని రఘునందన్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అశోక్ గౌడ్ తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర జూనియర్ కలశాలలో ముంధస్తు సంక్రాంతి సంబరాలు



కొడిమ్యాల జనవరి 10.తెలంగాణ పత్రిక.. ఎస్ వి జె సి.బాలికల కలశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహి%శీ%చారు.ధీనిలో భాగంగా బాలికలు ఆట పాటలతో సందడి చేశారు.ముందుగా కలాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్రెడ్డి భోగిమంటలు వెలిగించి సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి విద్యార్థులకి ముగ్గుల పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేసారు వివిధ రంగవల్లులథో కలశాల ప్రాంగణం అంధరిని ఆకట్టుకుంది పండుగ సందర్బంగా కళాశాల యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేసారు.

## ఖాసింపేటలో స్వయం కృషి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



చివ్వేంల జనవరి 10 (తెలంగాణ పత్రిక ): మండలం లోని ఖాసింపేట గ్రామంలో స్వయంకృషి సొసైటీ, శ్రీరాజే శ్వరి ఛారిటబుల్ ట్రస్ట్, నార్కట్‌పల్లి కామి నేని ఆసుపత్రి సమన్వయంతో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 25 మందికి నేత్ర పరీక్షలు చేశారు. 25 మందికి కంటి ఆపరేషన్లు చేయను న్నట్లు తెలిపారు. దీంతో పాటు వివిధ రకాల ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్వయం కృషి సొసైటీ చైర్మన్ నెమ్మాది సంజీవయ్య,క్యాంపు నిర్వాహకులు మురళి కృష్ణ, వివిధ రకాల వైద్య బృందం, మున్సిపల్ పరిధిలోని పెద్దలు పి రాములు,చెడపంగి ప్రసాద్, సంస్థ డైరెక్టర్ గడ్డం సాంబశివరావు, నెమ్మాది వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కూనంనేనికి పాలాభిషేకం.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 10(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటుకు కృషి చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి అభినందన సభ మరియు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేసిన అఖిల భారత యువజన సమాఖ్య( సిపిఐ) జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం. ఈ కార్యక్రమంలో సిపిఐ యువజన సంఘం జిల్లా నాయకులు మజ్జిగ రణధీర్, రసూల్, నారాజు, అజీమ్, వెంకట్, సోహెల్, శివ, గిరిప్రసాద్, హేమంత్, సతీష్,

## 54 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతం




కోరుట్ల తెలంగాణ పత్రిక (జనవరి 10).జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రం నుండి కోరుట్ల ప్రెస్ క్లబ్ మరియు లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నుండి 54 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతమయ్యాని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఉపాధ్యక్షులు,నేత్రవైద్య నిపుణులు మరియు మాఐకేర్ నిర్వాహకులు లయన్ ముబీన్ తెలిపారు.వీరందరని కోరుట్లలో శుక్రవారం దింపామన్నారు.ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ డా.అనూప్ రావు,నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,డా.అనురాగ్ పవార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, మొహమ్మద్ అహ్మద్ పాల్గొన్నారు.

## కేజీ అవుతున్న వాటర్ ట్యాంక్ కి మరమ్మత్తులు చేయించిన బట్టు శ్రీనివాస్



యాచారం జనవరి 10 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డులో వాటర్ ట్యాంక్ లీక్ అవుతుండడంతో మాల్ గ్రామానికి చెందిన చెల్లి దేవేందర్,బెల్లీ ఇంద్రమ్మ తన దృష్టికి తేవడంతో ఒకటవ వార్డు ప్రజల కోరిక మేరకు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ 5000/- లు తన సొంత ఖర్చులతో లీకేజీ కి మరమ్మత్తులు చేయించి కలరు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ మాల్ గ్రామ ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో నిమ్మరాజు అంజయ్య,ఐతగోని సత్యనారాయణ,చౌదర్ పల్లి శేఖర్,చౌదర్ పల్లి నరసింహ,చౌదర్ పల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి15 వరకు మార్కెట్ కుసెలవులు

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 10: వారాంతము,సంక్రాంతి పండుగ పురస్కరించుకుని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు నేటి(శనివారం) నుంచి బుధవారం వరకు 5 రోజులు సెలవులుగా ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపినట్లు ఎఎంసి ఇనుగుర్తి డైరెక్టర్ కొట్టం రాము తెలిపారు. 11శనివారం12ఆదివారం వారాంతము సెలవులు కాగా 13న,భోగి పండుగ,14న మకర సంక్రాంతి,15న కనుమసెలవులుగా పేర్కొన్నారు. 16న పునః ప్రారంభమవుతుంది.రైతులు తమ ఉత్పత్తులను సెలవు రోజులలో తీసుకువచ్చి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. వ్యాపారస్తులు,దడువాయి, గుమస్తాలు,కార్మికులు సహకరించాలని కోరారు.

# సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణము కొరకు శంకుస్థాపన

## రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 10 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియాలోని ఎన్టీఆర్ నగర్ వద్ద గల చాకలి ఐలమ్మ మోడ్రన్ ధోబి ఘాట్ ప్రక్కన సింగరేణి వ్యవసాయ గోదాం శంకుస్థాపన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా గౌరవనీయులు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో ఆపరేషన్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు విశిష్ట అతిధిగా సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి మట్టారాగమై గార్లు పాల్గొన్నారు. ముందుగా ముఖ్యఅతిథి మరియు విశిష్ట అతిధులకు కొత్తగూడెం ఏరియా జిఎం గారు పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో ఆపరేషన్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ దాదాపు 34 లక్షల వ్యయంతో సింగరేణి సంస్థ వ్యవసాయదారులకు వారి పంటను దాచుకొనే సౌకర్యార్థం ఈ వ్యవసాయ గోదాం ను నిర్మిస్తున్నారని, దీనిని వ్యవసాయదారులందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు అలాగే సత్తుపల్లిలో కావాల్సిన వివిధ సౌకర్యాలను సింగరేణి వారు చేసేలా చూడాలని ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులకు మరియు ఏరియా జిఎం కి కూడా తెలియజేశారు. అలాగే మునుముందు కూడా గ్రామ అభివృద్ధి సింగరేణి యాజమాన్యం వారు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా జిఎం ని కోరారు. ఇంకా ఏమైనా మౌలిక సదుపాయాలు కావాల్సిన పక్షంలో వారి తరపున ఉన్నతాధికారులతో చర్చించి ఆ సౌకర్యాలను తీర్చేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి ప్రతినిధిగా సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, జె.వి.ఆర్.ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, జే.వి.ఆర్. ఓసి సీనియర్ పిఓ కే దేవదాస్ ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు

## హరిత హోటల్ లో ప్రేమ జంట ఆత్మహత్య....

### -గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని బలవన్మరణం...
### -సింగూరు వద్ద బుసారెడ్డిపల్లిలో ఘటన...
### -కేసు నమోదు... దర్యాప్తు చేస్తున్న పోలీసులు...



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక,జనవరి 10: సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుసారెడ్డి పల్లి వద్ద ఉన్న హరిత రెస్టారెంట్ లో ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్య కు పాల్పడ్డారు. గురువారం మధ్యాహ్న సమయంలో హరిత రెస్టారెంట్ లోని ఓ గదిని అద్దెకు తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో గదిని ఖాళీ చేయాల్సి ఉండగా, హోటల్ సిబ్బంది వెళ్లి డోర్ ను తట్టారు. ఎంతసేపటికి డోరు తెరవకపోగా లోపల నుంచి ఎలాంటి చప్పుడు రాకపోవడంతో అనుమానం వచ్చి, గదికి ఉన్న కిటికీలోంచి చూడగా ఆ ప్రేమ జంట ఫ్యాన్ కు వేలాడుతూ విగత జీవులుగా కనిపించారు. ఈ విషయాన్ని మునిపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది రెస్టారెంట్ లోని గది డోరును తీసి విగతా జీవులుగా ఉన్న వారిని పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించారు. అయితే వీరు నారాయణఖేడ్ సమీపంలోని నిజాంపేట్ కు చెందిన వారుగా పోలీసులు



చెబుతున్నారు. మృతుడు ఉదయ్ కాగా, మృతురాలి పేరు తెలియాలిసి ఉంది. వీరిద్దరూ గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారని, వీరి పెళ్లికి ఇరువురి కుటుంబాలు అడ్డు చెప్పడంతో బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటికే ఇరువురి కుటుంబాలకు సమాచారం అందించినట్లు పోలీసులు చెబుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు గత 30 ఏళ్లుగా కృషి చేస్తున్న సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల హసంపర్తి ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 10(తెలంగాణ పత్రిక):పర్యావరణ సంరక్షణ గతి విధి ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ అనే సంస్థ వారు పర్యావరణ అవగాహన పై సోషల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం తేదీ 26 అక్టోబ ర్ 2024 నుండి 28 డిసెంబర్ 2024 వరకు 9 వారాల పాటు జాతీయ స్థాయిలో ఆన్లైన్లో నిర్వహించిన పర్యావరణ అవగాహన కార్యక్రమంలో 66 డివిజన్ కేంద్రం సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసంపర్తి ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ పాల్గొన్నారు. సుమారు 500 మంది పాల్గొన్న ఈ జాతీయ స్థాయి పర్యావరణ అవగాహన కార్యక్రమంలో శాంతరాం కర్ణ కు పర్యావరణ అవార్డు రావడం జరిగింది. ఇట్టి అవార్డును హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా తేదీ 9 -01 2025 రోజున కలెక్టర్ ఛాంబర్ లో అందుకోవడం జరిగినది ఈ సందర్భంగా కలెక్టర్ ఆకుతోట శాంతరాం కర్ణ నీ అభినందిస్తూ ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక వాతావరణ సమస్యలకు పరిష్కారం పర్యావరణాన్ని కాపాడుకోవడమేనని అందుకు మీరు చేస్తున్న కృషికి ఈ అవార్డు దర్పణం అని పేర్కొన్నారు ఆకుతోటి శాంతరాం కర్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం సంరక్షించడం మట్టి వినాయక విగ్రహాల తయారీ ఇతర కార్యక్రమాల ద్వారా చేస్తున్న కృషికి వ్యక్తిగతంగా సుమారు 50 అవార్డులు వచ్చినవని ఈ అవార్డు మరింత స్ఫూర్తిదాయకంగా పర్యావరణ కార్యక్రమాలను నిర్వహణకు తోడ్పడుతుందని మా సుజాత విద్యా నికేతన్ పాఠశాల పర్యావరణ




మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు గాను పాఠశాలకు సుమారు 60 వేల అవార్డులు/ బహుమతులు రావడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఇద్దరు గవర్నర్లు ఐదుగురు కేంద్ర మంత్రులు ఒక్క ముఖ్యమంత్రులు రాష్ట్ర మంత్రులు అధికారులు స్వచ్ఛంద సంస్థల నుండి అవార్డులు స్వీకరించినామని తెలిపినారు ఇకముందు కూడా పర్యావరణ పరిరక్షణకు మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేస్తామని తెలిపినారుపాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆకుతోట శాంతారామ్ కర్ణ నీ సత్కరించడం జరిగింది.

## అక్రమ భూ కబ్జాదారుల నుండి మాభూమి మాకు ఇప్పించండి

ధర్మసాగర్ జనవరి 10 (తెలంగాణ పత్రిక): అక్రమ భూ కబ్జాదారుల నుండి మా 20 గుంటల భూమిని మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని మండల రెవెన్యూ అధికారులకు ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన పయ్యావుల మల్లయ్య సంపత్ పత్రికాముఖంగా శుక్రవారం తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1146/ఎ సర్వే నెంబర్ లో గల వ్యవసాయ భూమిని మొత్తం 4 ఎకరాల 10 గుంటలు తమ తండ్రి ఓదెలు తుమ్మనపల్లి రాఘవయ్య తండ్రి కొమరయ్య దగ్గర కొనుగోలు చేశాడని 3 ఎకరాల 30 గుంటల భూమి మా పేరు మీద రిజిస్ట్రేషన్ అయినదని మిగిలిన 20 గుంటల వ్యవసాయ భూమి ఇతరులు కబ్జా చేశారని మాభూమి మాకు తిరిగి ఇప్పించాలని తహసిల్దార్ కి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని మేము కోర్టు దాక కూడా వెళ్లి వచ్చామనీ. కోర్టు మా వాదనను అంగీకరించిందని రెవెన్యూ అధికారులకు కూడా భూమినీ గుర్తించి హద్దులు నిర్ణయించమని చెప్పిందని అయినా



ఇంతవరకు మాభూమి మాకు కేటాయించలేదని దయచేసి రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కబ్జాదారుల నుంచి మా భూమి విడిపించి మా భూమిని మాకు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని పత్రికా ముఖంగా వెల్లడించారు.

## ఆర్టీసీ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి కి 14 రోజుల రిమాండ్ టూ టౌన్ ఎస్.ఐ.రాంబాబు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 10:ఆర్టీసీ డ్రైవర్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్.వివరాల ప్రకారం గత నెల 18 వ తారీఖు నాడు మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ లో హైదరాబాదు- మిర్యాలగూడ డిపో బస్సు ను ప్లాట్ ఫాం-03 మీద కు బస్సు డ్రైవర్ గండికోట శ్రీనివాస్ ప్రయాణీకులను తీసుకెళ్ళుటకు తీసుకువస్తుండగా ప్లాట్ ఫాం మీద నూనావత్ అఖిల్ తన బైక్ ని అడ్డంగా పెట్టగా, సదరు బస్ డ్రైవర్ ప్రక్కకు తీయమన్నందుకు డ్రైవర్ ను దుర్భాషలడుతూ తన యొక్క విధులకు ఆటంకం కలిగించి దాడి చేసి తీవ్రంగా గాయ పరచిన నునావత్ అఖిల్ పై ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్‌లు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా,మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగర్జున తెలిపారు.కానిస్టబుల్స్ లక్ష్మణ్, సమద్ లు రైటర్ లు అక్బర్,రామకృష్ణ,నరేష్ సిబ్బంది ఎస్ఐ వెంట ఉన్నారు.

## తారకరామా నగర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం




సిరిసిల్ల, జనవరి 10,(తెలంగాణ పత్రిక) :రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ తారకరామా నగర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి దూస రఘుపతి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మోతిలాల్ , ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు సురేష్, లత, జ్యోతి, నాగలక్ష్మి మరియు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండల విద్యాధికారి దూసరఘుపతి మాట్లాడుతూ పౌష్టికాహారం , సాంప్రదాయ ఆహార పదార్థాల యొక్క ప్రాధాన్యతను వివరించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మోతిలాల్ మాట్లాడుతూ పిల్లల శారీరక ఎదుగుదలకు, మానసిక పరిపక్వతకు చక్కని ఆరోగ్యానికి ఈ పౌష్టికాహారం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా వివరించారు. అలాగే ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం తో పాటు ముగ్గుల పోటీలు మరియు కైట్ ఫెస్టివల్ ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కోరుట్ల తెలంగాణ పత్రిక (జనవరి 10). జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలములోని ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ పాల్గొని టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్యామ్ రాజ్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడకారులకు తన ప్రోత్సహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం చేపూరి నాగరాజు మాట్లాడుతూక్రీడల వల్ల ఆరోగ్యం మానసిక ఉత్సహం కలుగుతుందనిటెక్నాలాజి యుగంలో యువత ఒత్తిడి కి గురుకాకుండా క్రీడలు మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మకిలి ఇజ్రాయిల్, టోర్నమెంట్ నిర్వహకులు మగ్రిపెల్లి రాజాగౌడ్, బండారి రమేష్, చిపిరిశెట్టి లింగారెడ్డి, బండారి నరేష్, తోపారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరిపై ఆ వైకుంఠ వాసుడు దివ్య ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ నర్సంపేట వెంకటేశ్వర స్వామి వారిని ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ . ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవండ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు..



## సీతారామచంద్రస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 ( తెలంగాణ పత్రిక)శుక్రవా రం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉప్పల్ శ్రీ రామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, తూర్పు కళ్యాణ్ పురి ఉప్పల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,బన్నాల గీత ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజలు చేసినారు. ఆలయ ధర్మకర్తలు నిర్వాహకులు మోత్కూరు రాఘవ దాసు కృష్ణ శర్మ (దేవి ప్రసన్న శర్మ) ప్రధాన అర్చకులు వేంకటేశ్వర శర్మ , ప్రసాద్ శర్మ విజయేంద్ర హరీశ్ కుమార్ శర్మ అక్షయ శర్మ ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు నిర్వహించారు.

## ఘనంగా వివి రావు పేట లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు



మల్లాపూర్: జనవరి 10 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం వి.విరావు పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ మండపంలో దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూదాతల సహాయంతో శుద్ధ ఏకాదశి అయినా ఈ రోజున ఉదయం నాలుగు గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం 11.31 ని"లకు మీనా లగ్న పుష్కరాంశ సుముహూర్తం లో శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది అని అలాగే రేపు ఉదయము 8:30 ని"లకు కూడార్తై కలశపూజ (108 కళాశాలతో) నిర్వహించడం జరుగుతుంది కాబట్టి భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

## జమ్మికుంట గుమస్తాలా సంఘం ఆర్థిక సహాయం..



హుజురాబాద్ జనవరి 10 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలో గుమస్తాగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ అనారోగ్యంతో మృతిచెందగా గుమస్తాల సంఘం అధ్యక్షులు పోశాల వెంకన్న ఆధ్వర్యంలో గుమస్తాలు అందరూ కలిసి అత్తిదారుల సహాయంతో 53000 కలెక్ట్ చేసి వాటి రూపాయలను మృతుడి కూతురైన అన్విత శ్రీ పేరుమీద సుకన్య యోజన పథకంలో పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. తనతో పని చేసిన గుమస్తాకు అండగా తాము ఉన్నామని తెలియజేస్తూ ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతని అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు..

### నారాయణుడి నామఃస్మరణలతో మార్మోగుతున్న ఆలయాలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 10 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో కొలువై ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది . ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం దగ్గర బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఉదయం నుంచే దర్శనానికి అనుమతినిచ్చారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. స్వామి వారికి గరుడ సేవోత్సవం, తిరువీధి సేవ ఊరేగించారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది మేనేజర్ పి వి రమణ తదితరులు పాల్గొన్నారు.



## అర్చకునినని మోసం చేసిన


# వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**దేవాలయ అభివృద్ధి కోటిన్నర కు పైగా వసూళ్లు చేసాడని పిర్యాదు**

**కుటుంబ సభ్యులందరి బ్యాంకు స్టేట్మెంట్ తీసి వసూలు చేసిన నగదు దేవాలయానికి అప్పగించాలని డిమాండ్**

**విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు గంగాధర సత్యనారాయణ**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 10(తెలంగాణ పత్రిక ): అర్చకుడనని నమ్మించి దేవాలయంలో మోసపూరితంగా చేరి, దేవాలయానికి వచ్చిన భక్తులను అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడిన నందయ్య అలియాస్ నందీశ్వర శర్మ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు గంగాధర సత్యనారాయణ గురువారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరకేశ్వరాలయంలో అర్చకునిగా చేరిన నందయ్య దేవాలయ అభివృద్ధి పేరుతో సుమారు కోటిన్నర పైగా వసూళు చేశారని బాధితుల ద్వారా తెలిసిందన్నారు. గత ఆగస్టు నెలలో గ్రామ పెద్దల సమక్షంలో నందయ్య ను నిలదీయగా 3 రోజుల్లో లెక్క చెప్తానని రాత్రికి రాత్రే పరారైనట్లు చెప్పారు. ఇటీవల మళ్ళీ తిరిగి వచ్చేందుకు ప్రయత్నం చేస్తూ దేవాలయంలో పని చేస్తున్న సంతోష్ శర్మ పై దౌర్జన్యం చేసి గుడి తాళం చేతులు లాక్కున్నారన్నారు. రూ.8000 చెల్లించే జీతం కోసం లక్షల రూపాయల ఖర్చు చేస్తూ గ్రామంలో వర్గ విబేధాలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న నందయ్య అలియాస్



నందీశ్వర శర్మ పై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయనతో పాటు భార్య, కుమారుని మొత్తం అకౌంట్ల స్టేట్మెంట్ తీసి విచారణ చేసి వసూళ్ళు చేసిన డబ్బులను దేవాలయ అభివృద్ధికి వినియోగించేలన్నారు. అనంతరం రూరల్ సీఐ రాజశేఖర్, డీఎస్పీ రవి లకు పిర్యాదు అందించి సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నవాబుపేటలో ప్రారంభమైన క్రికెట్ పోటీలు

**- ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలి...**

**- ప్రైస్ డోనర్స్ ఇనగాల శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి...**



చిగురుమామిడి,జనవరి10 (తెలంగాణ పత్రిక):సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రాష్ట్రస్థాయిలో రాణించాలని ప్రైస్ డోనర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,అపోలో టైర్స్ డీలర్ శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డిలు క్రీడాకారులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 5క్రికెట్ పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి,మానసిక ప్రశాంతతకు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని చెప్పారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతూ, ఆన్లైన్ గేమ్ లు ఆడుతూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా క్రీడలను విజయవంతం చేయాలని వారు కోరారు. క్రికెట్ పోటీలను భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైస్ డోనర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్,ఆర్గనైజర్లు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బత్తిని సురేందర్ గౌడ్, బోయిని వేణుగోపాల్, బోయిని శ్రీనివాస్, బోయిని సాగర్, ఠాగూర్ రాణా ప్రతాప్ సింగ్, గొట్టె రఘుబాబు, బొల్లి శ్రీకాంత్, దాతలు ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్,దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి, గూళ్ల రాజు, బోయిని వంశీకృష్ణ,మహమ్మద్ షాబుద్దీన్, మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, నాయకులు ఠాగూర్ నరేందర్ సింగ్, మాడ శ్రీనివాస్,దిలీప్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు మా రోడ్డు ను మర్చిపోయారు....

### మా రొడ్డును కొంచెం పట్టించుకోవాలి అంటున్న ఆదివాసిలు

దమ్మపేట జనవరి 10 (తెలంగాణ పత్రిక)దమ్మపేట మండలం మారెప్పగూడెం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి జలవాగు గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు పర్యటించారు, నాయకులు తంబళ్ల రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నప్పుడు మెటల్ రోడ్డు పోసారని చాలా కాలం అవుతున్నది దానిని అధికారులు గాలికి వదిలేశారనీ, ఇప్పటివరకు ఆ రోడ్డును పట్టించుకున్న వారు లేరు రోడ్డు మొత్తం రాళ్ళు తెలి వాహనదారులకు గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నది,కొత్త ప్రభుత్వం ఏర్పడితే రోడ్లు వస్తాయని ఆశతో బతుకుతున్న ఆదివాసీలకు ఇంకా అది కల గానే మిగిలి ఉన్నదనీ, ఇరు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు ఈ దారి ప్రధానమైనది, దారి సరిగా లేకపోవడం వల్ల వృద్ధులకు, పేషంట్లకు,బడికి వెళ్ళే బడి పిల్లలకు,రైతులకు బాగా



ఇబ్బందిగా మారిందని,కావున స్థానిక ఎమ్మెల్యే మరియు %=ఒదీ% అధికారులు చొరవ తీసుకొని రోడ్డు ఏర్పాటు చేయాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు,ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ, వాసం పోలయ్య,కాంతారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి బయాలజీ మోడల్ పేపర్ బుక్లెట్ ఆవిష్కరణ

### ముఖ్య అతిథి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని

పెబ్బేరు ప్రతినిధి,జనవరి 10 (తెలంగాణ పత్రిక )రెండు నెలలలో జరగబోయే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయడంలో, ప్రేరణ కలిగించడంలో తన వంతు పాత్రగా నిరంతరం శ్రమించే జెడ్పిహెచ్ఎస్, వై శాఖాపూర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ టీ మల్లికార్జున్" ఎస్ ఎస్ సి బయాలజీ గ్రేడ్ బూస్టర్ " పేరుతో రూపొందించిన, పదవ తరగతి బయాలజీ మోడల్ పేపర్స్ బుక్ లెట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ గని శుక్రవారం రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి మల్లికార్జున్ చేస్తున్న కృషిని అభినందిస్తూ , ఈ జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులలో వారు ఒకరని కితాబునిచ్చారు. డిసిఇబి సెక్రటరీ శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ



విద్యార్థులను పదవ తరగతి పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయడానికి యాక్షన్ ప్లాన్ అమలవుతున్న టైం లో వారు రూపొందించిన ఈ పుస్తకం కచ్చితంగా విద్యార్థుల గ్రేడును పెంచుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,ఏసి జి ఈ గణేష్ కుమార్, ఏ ఎం ఓ మహానంది,వనపర్తి ఎం ఈ ఓమద్దిలేటి, జి హెచ్ ఎం లు శంకరయ్య, ఉమాదేవి,సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీ శేఖర్ , డీ ఎస్ ఓ శ్రీనివాసులు బయో సైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ప్రతాప్ రెడ్డి , శ్రీమతి పద్మ, శ్రీధర్ రెడ్డి గార్లు పాల్గొన్నారు.

## హెల్మెట్ రక్షణ కవచం:ఎం వి ఐ, జె శ్రీనివాసరావు




తెలంగాణ పత్రిక ఖమ్మం: సత్తుపల్లి (జనవరి 10) సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాస రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు భాగంగా పురస్కరించుకుని స్థానిక శుక్రవారం,త్రివేణి పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యము గల వారిని మాత్రమే బస్సు డ్రైవర్లుగా నియమించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొందిన తర్వాత వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సింగిల్ లైట్లు ,హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రయోజనాలు గురించి విద్యార్థులకు వివరించారు. అతివేగం అనర్థానికి దారితీస్తుంది అన్నారు. రహదారి భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని అన్నారు ప్రతి ఒక్కరు బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని సూచించారు . ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్, త్రివేణి పాఠశాల నిర్వాహకులు వంశీ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## రిటైర్ సింగరేణి కార్మికులకు ఫిబ్రవరిలో కొత్త పెన్షన్



మందమర్రి టౌన్ జనవరి 10 (తెలంగాణ పత్రిక)2021 నుంచి 2024 మధ్యలో సింగరేణిలో రిటైర్మెంట్ అయినా కార్మికులకు 11వ వేజ్ బోర్డు పెన్షన్తో పాటు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని మందమర్రి సింగరేణి రిటైర్మెంట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రీజినల్ కమిషనర్ పచోరి కి వినతి పత్రాన్ని అందజేశారు అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ పోయిన నెల 19వ తారీఖున మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయానికి విచ్చేసినప్పుడు మొదటిగా సింగరేణి. రిటైర్మెంట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది అప్పుడు పది రోజుల్లో చెల్లించేందుకు ఆయన మాట ఇచ్చారు కానీ ఇచ్చిన గడువు దాటిపోయిన కూడా కార్మికులకు చెల్లించకపోవడంతో నిన్న గోదావరిఖనిలో ఆయన చాంబర్లో కలిసి మళ్ళీ ఒకసారి గుర్తు చేయడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఫిబ్రవరి నెలలో కొత్త పెన్షన్ తో పాటు ఏరియాస్ ను కూడా చెల్లించేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గోదావరిఖని రీసన్లలో సుమారు నాలుగువేల పెన్షన్లు ఉంటే అవి ఇప్పటివరకు రెండు వేలు మాత్రమే. వెరిఫికేషన్ చేశారు మిగతావి కూడా పూర్తిచేసి ఫిబ్రవరిలో చెల్లించేందుకు కృషి చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వినతిపత్రం అందించిన వారిలో సింగరేణి. రిటైర్మెంట్ కార్మిక సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షుడు వాసాల శంకర్. వైస్ ప్రెసిడెంట్ జక్కం రాజయ్య అలాగే శనిగారపు రాజేష్. ప్రచార కార్యదర్శి లు దాసరి ఎల్లారం. నాయిని శంకర్. కోశాధికారి ఆసం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు



నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నేడు వేకువ జామున కుటుంబ సమేతంగా దర్శించుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... శ్రీవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని అన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో దశావతారుని వైకుంఠ ఉత్తర ద్వారం దర్శనం

పెబ్బేరు ప్రతినిధి, జనవరి 10 (తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపాలిటీ,(చెలిమిల్ల,కిష్టారెడ్డిపేట)వైకుంఠ ఏకాదశి పర్వదినం వేడుకలు, ముక్కోటి ఏకాదశిగా పిలువబడే విశేషమైనటువంటి శుక్రవారం రోజున పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల కిష్టారెడ్డిపేటలో గల కొలువుతీరినటువంటి అతి ప్రాచీనమైన 250 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రాత కాల సమయం ఉదయం నాలుగు గంటల ప్రారంభ సమయమును సుప్రభాత సేవతో,విష్ణు సహస్రనామ పారాయణతో ఆరాధన కైంకర్యాలు ముగించుకొని ఐదు గంటలకు ఉత్తర ద్వారం గుండా,ద్వారానికి ఆరాధన చేసుకొని ప్రవేశించి స్వామివారికి శాంతియులై మొదలగు కైంకర్యాలు చేసుకొని అనంతరం భక్తాదులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ దేవాలయం ఎంతో ప్రాచీనమైన దేవాలయంగాను నిత్య కైంకర్యాలు అందుకుంటున్న ఏకైక దేవాలయంగా పేరుగాంచినది. ఇట్టి కార్యక్రమానికి పుష్పాలంకరణ దాతగా చెలిమిల్ల కిష్టారెడ్డిపేట మాజీ సర్పంచ్ సురగౌని రామన్ గౌడ్ దమయంతి, పూజా కైంకర్య దాత గా బుక్క సత్యనారాయణ నిర్మల మరియు కాషాయ జెండాలు ప్రసాద,దాతగా పెద్ది కొట్లనేషరాములు ఓంకారమ్మ వారి సహకారంతో మరియు గ్రామ ప్రజల సౌజన్యంతో ఉత్తర ద్వారా దర్శనం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలు ఆలయ పూజారి కిట్టు స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధి లోగల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వరంగల్ నిట్ లో టెక్నాలజీ ట్రాన్స్ఫర్ అగ్రిమెంట్ ఈవెంట్

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 10(తెలంగాణ పత్రిక): నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్లో సెమినార్ హాల్స్ కాంప్లెక్స్లోని బోస్ హాల్లో ఈ ఉదయం టెక్నాలజీ ట్రాన్స్ఫర్ అగ్రిమెంట్ ఈవెంట్ను నిర్వహించారు. టెక్నాలజీని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ప్రాజెక్ట్లో భాగంగా భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిధులు సమకూర్చింది. భువనేష్ కుమార్, ఐఏఎస్, అదనపు కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మరియు సీఈఓ, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా మైటి కి చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్రూప్ కో..ఆర్డినేటర్ సునీత వర్మ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజీవ్ అహుజా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అతిథులుగా విచ్చేశారు. "కాపర్ కంటే సిల్వర్ మంచి విద్యుత్ వాడకం "అనే టెక్నాలజీ ని వసంతబాలకి ఫంక్షనల్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు కెమాటికో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కి ఎన్ఐటీ వరంగల్ మరియు ఐఐటీ రోపర్ వారి సమక్షంలో బదిలీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, ఎన్ఐటీ వరంగల్ ఇటీవల సాధించిన విజయాలను పంచుకున్నారు మరియు ఎన్ఐటీ వరంగల్ చాలా పేటెంట్లు మరియు స్టార్టప్లను అభివృద్ధి చేయడానికి ఆసక్తిగా ఉందని అన్నారు. వచ్చే ఏడాది కాలంలో ఎన్ఐటీ వరంగల్ క్యాంపస్లో స్టార్టప్ ఎకోసిస్టమ్ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని, విద్యార్థులు, అధ్యాపకులను కంపెనీలను ప్రారంభించేలా ప్రోత్సహిస్తామన్నారు. ఐఐటీ రోపర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజీవ్ అహుజా ప్రాథమిక శాస్త్రాలు మరియు సాంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులను అధ్యయనం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సెమీ కండక్టర్లను అభివృద్ధి చేసే అతిపెద్ద దేశాల్లో ఒకటిగా అవతరించేందుకు భారతదేశం ఆసక్తి



చూపుతోందని, అందువల్ల ప్రాథమిక శాస్త్రాలు మరియు మెటీరియల్లలో మనకు చాలా నైపుణ్యం కలిగిన వనరులు అవసరమని ఆయన అన్నారు. సమాజ ప్రభావానికి దారితీసే పరిశోధనలను ప్రోత్సహించడం పై మెయిటీ దృష్టి సారించిందని ఈ మరియు ఐ టి గ్రూప్ డైరెక్టర్ సునీతా వర్మ తెలిపారు. "ఈ ప్రాజెక్ట్లో అభివృద్ధి చేయబడిన సాంకేతికత ఇప్పుడు మార్కెట్లోకి రావడం మాకు చాలా సంతోషంగా ఉంది" అని ఆమె చెప్పారు. భువనేష్ కుమార్, ఐ ఎ ఎస్ అదనపు కార్యదర్శి, మాట్లాడుతూ సంస్థలు సహకరించడం మరియు కలిసి పనిచేయడం చాలా ముఖ్యం. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లో అందించే అనేక అవకాశాలపై ఆయన మాట్లాడారు. పరిశోధనలు సమాజానికి చేరుకోవడంలో సహాయపడటంలో చాలా దృష్టి కేంద్రీకరించిందని మరియు స్టార్టప్లు మరియు సాంకేతికతను ఆయన అభినందించారు. అటువంటి సహకారాన్ని ప్రోత్సహించడానికి మెయిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కో..ఆర్డినేటర్లు, ప్రొఫెసర్ శిరీష్ సోనవానే, నిట్ వరంగల్, ప్రొఫెసర్ కె ఎస్ రాజ్ మోహన్, వరంగల్ ప్రొఫెసర్ సారంగ్ గుంఫేకర్, ఐఐటి రోపర్, సురేంద్ర గోథర్వాల్, మేయిటీ డీన్స్, హెడ్స్, ఫ్యాకల్టీ మరియు రీసెర్చ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# మరో ముగ్గురు పోలీసులకు లోకాయుక్త నోటీసులు

## ఈనెల 22న ఉదయం 10:30 గంటలకు

## హాజరుకావాలని ఎస్సై, ఏ ఎస్ ఐ, కానిస్టేబుల్ కు ఆదేశాలు.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10 :గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన గొడవలో తనకు సంబంధం లేకున్నా తప్పుడు కే సు బనాయించార ని బాధితుడు లోకాయుక్త ను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిజామాబాద్ నగరంలోని ఓ స్టేషన్ ఎస్సై, ఏ ఎస్ ఐ తో పాటు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ కు లోకా యుక్త నోటీసులు జారీ చేసింది. ఈనెల 22వ తేదీన ఉదయం 10:30 గంటలకు లోకాయుక్త ముందు హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు. వరుస లోకాయుక్త నోటీసులతో నిజామాబాద్ పోలీస్ శాఖ లో చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది సెప్టెంబర్ మాసంలో గణేష్ నిమజ్జనంలో గొడవకు బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్తున్నారు. ఆ సమయంలో కోటగల్లి నుండి బైక్ పై వెళుతున్న వ్యక్తి అతనిని ఎందుకు అరెస్ట్ చేసి తీసుకెళ్తున్నారని సంబంధిత టౌన్ ఎస్ఐ ని ప్రశ్నించాడు. దీంతో ఆ వ్యక్తిని ఎస్ఐ తో పాటు ఏ ఎస్ ఐ, నానా దుర్భాషలాడుతూ బూతులు తిట్టారు. అంతేకాకుండా పోలీసులను ప్రశ్నించిన వ్యక్తిపై గణేష్ నిమజ్జనంలో జరిగిన ఘర్షణలో అతనికి సంబంధం లేకున్నా ప్రమేయం ఉన్నట్లు కేసు నమోదు చేశారు.

అంతేకాకుండా ఈ కేసులో 21 మంది పై కేసు నమోదు చేయగా పోలీసులను ప్రశ్నించిన వ్యక్తిని ఏ 2 గా చేర్చడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అదేవిధంగా తనపై తప్పుడు కేసు నమోదు చేశారని పోలీసు ఉన్నతాధికారులకు పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేశాడు. దీంతో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ వాట్సప్ కాల్ చేసి సదరు వ్యక్తిని బూతులు తిడుతూ



బెదిరించాడని, దీనికి సంబంధించిన ఆడియో కాల్ తో పాటు వాట్సప్ కాల్ ఆధారాలతో సహా లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఆ యువకుడిని పోలీస్ స్టేషన్కు పిలిపించి అతని సెల్ ఫోన్ లాక్కొని వ్యక్తిగత సమాచారాన్ని డిలీట్ చేస్తూ, ఆధార్ కార్డుతో పాటు బలవంతంగా ఆరు సంతకాలు తీసుకున్నారు. పోలీసుల కక్ష సాధింపు చర్యలపై బాధితుడు రెండు మాసాల క్రితం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన లోకాయుక్త సదరు ఎస్సై, ఏఎస్ ఐ, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ కు శుక్రవారం నోటీసులు అందాయి. ఈనెల 22న ముందు హాజరుకావాలని ఆదేశాలు జారి చేశారు. ఇదిలా ఉండగా ఈనెల 3వ తేదీన నిజామాబాదులోని సీఐ, ఎస్సై తో పాటు నిఘా విభాగం హెడ్ కానిస్టేబుల్ కు లోకాయుక్త నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోసారి ఎస్సై, ఏఎస్ఐ, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ కు లోకాయుక్త నోటీసులు జారీ కావడం పోలీస్ శాఖలో కలకలం రేపింది.

# ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

## - నియోజకవర్గ స్థాయిలో సత్తా చాటాలన్న మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి..

చిగురుమామిడి,జనవరి 10(తెలంగాణ పత్రిక):సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అందమైన రంగవల్లులను ఎంతో ఉత్సాహంగా వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రామస్థాయి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన దాదాపు 50మంది మహిళలు మండల స్థాయి పోటీల్లో పాల్గొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ముగ్గుల్లో వేసి ఆకట్టుకున్నారు.మహిళలు వేసిన ముగ్గులతో సంక్రాంతి పండుగ ఉట్టి పడింది. మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గులను తిలకించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా తహసిల్దార్ రమేష్,



ఎంపీడీవో మధుసూదన్,మండల పరిషత్ సూపర్డెంట్ కాజా మోహినుద్దీన్,ఏపీఎం మట్టేల సంపత్,మండల సమైక్య అధ్యక్షురాలు కోల హరిని,కాంగ్రెస్ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి, పూదరి వేణుగోపాల్ గౌడ్,పోటు మల్లారెడ్డి,సీసీలు వివిధ గ్రామాల వివోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్వామి వివేకానంద

# జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## - విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

## - ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్.







నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆద్వర్యంలో నర్సంపేటలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 12 స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ అవేర్నెస్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్, బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఏఓ. సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేల్పుల రాజుకుమార్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతినీ చాటి చెప్పారని, హిందుత్వాన్ని జాగృత పరిచారని, ఆయన జీవితాన్ని ప్రతి విద్యార్థి కూడా ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు అలాగే నేటి కాలంలో మాదకద్రవ్యాలు విద్యార్థుల ప్రాణాల మీదికి తెస్తున్నాయని, రోజురోజుకు డ్రగ్స్ స్మగ్లింగ్ పెరిగిపోతుందని, ప్రభుత్వాలు ఎంత కట్టడి చేసినా ఆగడం లేదని, మాదకద్రవ్యాలకు బానిసలై ఎంతో మంది యువకులు తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారని, డ్రగ్స్ వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని, విద్యార్థులు యువకులు, మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు, విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులను, స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని తమ జీవితంలో ఎదగాలని విద్యార్థులను కోరారు, ప్రతి విద్యార్థి కూడా జాతీయ భావాలతో దేశాన్ని కాపాడుకోవాలని, విదేశీ విష సంస్కృతిని విడనాడి స్వదేశీ సంస్కృతిని పాటించాలని కోరారు, అలాగే కళాశాల ఏఓ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువులపై దృష్టి పెట్టాలని, విష సంస్కృతులను దూరంగా పెట్టి జీవితాన్ని ముందుకు సాగించాలని, అలాగే ట్రాఫిక్ రూల్స్ మరియు ప్రభుత్వ అధికారుల సూచనలు క్రమం తప్పకుండా పాటించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిప్పారపు గణేష్, నెక్కొండ జాయింట్ సెక్రెటరీ దాసరి గణేష్, కార్యకర్తలు సాయి, ప్రణయ్, అభి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వృత్తి నిబద్ధతతో పని చేయండి....

# విద్యార్థులను తీర్చిదిద్దండి..

## - స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య...-నూతనంగా సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్ అందజేత..

కేసముద్రపు ప్రతినిధి, జనవరి 10( తెలంగాణ పత్రిక):వృత్తి నిబద్ధతతో పనిచేయండి... విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దండి అని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు.తాళ్ల పూస పెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో నూతనంగా విధులలో చేరిన ఐదుగురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుక్రవారం కాంప్లెక్స్ తరఫున ఆహ్వానం పలుకుతూ వారికి సర్వీస్ బుక్కులు అందజేశారు.ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య డీఎస్సీ 2024 ద్వారా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, వారికి నాణ్యమైన విద్య అందించి ప్రతి విద్యార్థి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ గోపాల శ్రీధర్ మాట్లాడుతూ..వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్కులు



అందజేయడం శుభసూచకం అన్నారు. ఓపెన్ చేసి కాంప్లెక్స్ కు మంచి పేరు తేవాలని కోరారు. బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు జీవితకాలం గుర్తుండే సర్వీస్ పుస్తకం ఇవ్వడం చాలా గొప్ప విషయమని, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్యను ఉపాధ్యాయులు జీవితంలో మరచిపోలేరని అన్నారు. బత్తుల శ్రీధర్ ,ప్రమీల,వెంకన్న, గోపికృష్ణ , శ్రీనివాస్, సీఆర్పీ నేరెళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో నికాన్ కెమెరా వర్క్ షాప్ కార్యక్రమం

నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు 10 జనవరి 2025 శుక్రవారం రోజున ఐఎంఏ శుభకార్య వేదిక ప్రాంగణం యందు నర్సంపేట మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గిరాగాని దుర్గేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సహకారంతో ఢిల్లీ నుండి నికాన్ కంపెనీ వారు నిర్వహించిన వర్క్ షాపు విజయవంతం చేయడం జరిగింది ,ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఫోటో కెమెరా పితామహులు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల జ్యోతి ప్రజల చేయగా మండల ఫోటోగ్రాఫర్ల సమక్షంలో మాట్లాడుతూ.. నికాన్ వారు కెమెరా ముందు భవిష్యత్తు విధానం ఫోటోగ్రాఫర్లు పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని వృత్తిలో క్రమశిక్షణ బాధ్యత వహించాలని సమస్త ప్రజలకు వినియోగదారులకి నాణ్యత ఇవ్వాలని అన్నారు. తదుపరి నికాన్ కంపెనీ బాధ్యులు నిర్వహించిన వర్క్ షాప్ లో నికాన్ కంపెనీ మెరోరియల్స్ కెమెరాస్ సింప్లెక్స్ కంపెనీ లైట్స్ పై వెడ్డింగ్ ఫోటోగ్రఫీ వర్క్ షాప్ వివరిస్తూ నికాన్ కంపెనీ టెక్నాలజీ ట్రేడింగ్ కెమెరాస్ గురించి ఫోటోగ్రాఫర్ అందరికీ



శిక్షణ ఇస్తూ వారి సందేహాలు తీర్చడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు శరత్ సాగర్ బాలాజీ గిరగాని దుర్గేష్ గౌడ్, బండారి సురేష్, తక్కలపేల్లి సోమేశ్వర్, దొంతి సంతోష్ కుమార్ గౌడ్, కుసుమ శంకర్, బేతి భాస్కర్, బేతి కన్నయ్య తాటికొండ శివ ఆకుల రాజు వేణు సతీష్ సదానందం బానోతు వెంకన్న ఇతర ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# స్కూల్స్, కాలేజ్ లు, ఆకస్మికంగా తనిఖీ

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) :మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు మున్సిపాలిటీ,పెద్ద వంగర మండలలోని శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో విస్తృతంగా పర్యటించారు.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు) ప్రభుత్వ బాలికల ఉన్నత సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు ) వసతి గృహం, కాలేజ్ , మహాత్మ జ్యోతిరావు పూలే టిబిసి డబ్ల్యూ ఆర్, స్కూల్ (బాయ్స్) లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాలు , కాలేజిలు పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, స్టడీ రూమ్, స్టాక్ రిజిస్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల, హాజరు పట్టికలను సందర్శించి తనిఖీ చేశారు.ప్రభుత్వ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ లను రుచికరంగా ఏర్పాటు చేయాలని సూచించారు.వంటలు సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని తెలిపారు.జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధనలు అందించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన వంటకం అందించడం జరుగుతుందని పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని వసతి గృహాలు పాఠశాలల పరిసరాల్లో సానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని,పాఠశాలలు,వసతి గృహాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపల్స్ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని, నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థులను గమనిస్తూ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డెన్లు ప్రిన్సిపల్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



# సిద్దిపేటలో ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 10 (తెలంగాణ పత్రిక): జనహృదయనేత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే జననేత జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని సిద్దిపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పూజల హరికృష్ణ అన్నారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు సాగి ఆనంద్ మహమ్మద్ రియాజుద్దీన్ ఆలకుంట మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరికృష్ణతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. అసెంబ్లీ టైగర్, పబ్లిక్ లీడర్, నిరంతరం పేద ప్రజల కోసం తపించే జనహృదయనేత జన్మదిన వేడుకలు తాము జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు.

నిరంతరం రక్తదాన శిబిరాలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడే గొప్ప నాయకుడని కొనియాడారు. తనకు పదవుల కంటే ప్రజలే ముఖ్యమని ప్రజాక్షేత్రంలో ప్రజా నాయకునిగా ముందుకు సాగుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, సీనియర్ నాయకులు గంప మహేందర్ పలువురు కాంగ్రెస్ శ్రేణులు, యువజన నాయకులు, మహిళలు, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కోరమండల్ సహకారంతో ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం పెంబట్లలో ముగ్గుల పోటీలు



సారంగపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక)జనవరి 10 సారంగపూర్ మండలం పెంబట్ల గ్రామములో కోరమండల్ సంస్థ సహకారంతోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం వారి అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భం గా మహిళలు పాల్గోని వారి నైపుణ్యాన్ని ప్రధర్శించారు. ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం గంగారాం కోరమండల్ జూనియర్ అగ్రనమిస్ట్ పృధ్వి విజయతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం గంగారాం, మహేష్ కోరమండల్ జూనియర్ అగ్రనమిస్ట్ పృధ్వీ, ఎం. డి.టి సంపత్,ఆచా మహేష్,మహిళలు,రైతులు తదితరులు పల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కత్తి కార్తిక గౌడ్



దుబ్బాక ప్రతినిధి, జనవరి10(తెలంగాణ పత్రిక):వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దుబ్బాక పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ వెంకటేశ్వర స్వామిని కత్తి కార్తీక కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలేశం గౌడ్, సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, కొత్త దేవి రెడ్డి, మల్లాయిపల్లి మాజీ ఉప సర్పంచ్ రాములు,కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉదండాపూర్ బాధితులకు అండగా నిలిచిన నాయకులు. కోర్టుకు హాజరైన అఖిలపక్ష నాయకులు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 11 మహబూబ్నగర్ జిల్లా ఎచ్చర్ల నియోజక వర్గం. ఉదండాపూర్ రైతుల పక్షాన మద్దతుగా నిలబడి ధర్నా చేసిన కేసులో ధర్నా చేసిన అఖిలపక్ష నాయకులు నిన్న శుక్రవారం కోర్టుకు హాజరయ్యారు. 2018 సంవత్సరంలో ఉదండాపూర్ బాధితులకు నష్టపరిహారం పెంచాలని ధర్నా చేసిన నాయకులపై అప్పటి కెసిఆర్ ప్రభుత్వం కేసు నమోదు చేయడం జరిగింది. అట్టి కేసులో ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,రాంప్రసాద్, నిత్యానందం మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, రామ్ మోహన్ ఖయ్యుమ్ నందా కిషోర్ ఉమాయున్ తదితరులు నేడు కోర్టుకు హాజరు అయినారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల పక్షాన నిలబడి న్యాయబద్ధంగా ధర్నా చేసినందున్న అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వన్ని కోరుతున్నారు. ప్రభుత్వం ఉదండాపూర్ రైతులకు నష్టపరిహారం పెంచాలని, మాపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని అదేవిదంగా ముంపు రైతులకు నాయ్యం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

## మెకానిక్ రంజిత్ చే రావి మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్లో బైక్ పాయింట్ షాప్ నందు నూతన సంవత్సరం ను పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిధ్య అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య బైక్ మెకానిక్ రంజిత్ వారిచే రావి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు జీవులకు చెట్లే జీవనాధారం అన్నారు. పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్రతి ఇంటి ఆవరణలో గాని పెరట్లో గాని మొక్కలు నాటి చెట్లను పెంచడం వల్ల మంచి వాతావరణం అందించడానికి ఉపయోగపడతాయని వన ప్రేమికుడు సమ్మయ్య వివరించి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చారకొండ నరేష్ తాటికాయల మధు ఊడుగుల రాంబాబు గౌడ్ అందే వేణు దినకరన్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు



# అడవిలో జోరుగా పోడు భూముల సాగు
# రోజురోజుకు అంతరించిపోతున్న అడవులు

### అడవులపై ఫారెస్ట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే దీనంతటికి కారణమా?





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలలో పలుచోట్ల అటవీ ప్రాంతంలో మళ్లీ పోడు భూముల సాగు జోరుగా సాగుతుంది. 2020 వ సంవత్సరం వరకు సాగులో ఉన్న పోడు భూములకు (పట్టాలను) అటవీ హక్కు పత్రాలను జారీ చేసిన ప్రభుత్వం. ఇకమీదట అడవులను నరికి, కొత్తగా పోడు భూమి ఒక్క గుంట కూడా సాగు చేయకూడదని, సాగు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అధికారులపై కఠిన చర్యలు తీవ్రతరంలో ఉంటాయని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో కూడా, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలలో, కొత్తగా పోడు భూముల సాగు జోరందుతుందని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈమధ్య వారం పది రోజుల లోగడ, గూడూరు మండల ప్రాంతంలోని రెండు మూడు గ్రామాల పరిధి అటవీ ప్రాంతం రెండు కంపార్ట్ మెంట్లలో , 40 ఎకరాల పోడు భూమి కొత్తగా సాగు అయినట్లు, అందులో భావులను సైతం తవ్వినట్టు, ఫారెస్ట్ ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో, ఆ ప్రాంతాలకు వెళ్లి నిజనిర్ధారణ చేసుకున్న అధికారులు. కొత్తగా పోడు భూమి సాగవుతున్న తరుణంలో, స్థానిక బీట్ ఆఫీసర్లు అధికారుల దృష్టికి తీసుకురాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు.కొత్తగా పోడు భూము చేసిన వారికి సహకరించినట్లు, పలు అనుమానాలు వ్యక్తమైన నేపథ్యంలో, వారిపై చర్యలకు ఉపక్రమించి, ఇద్దరు బీట్ ఆఫీసర్లను సస్పెండ్ చేసిన ఎఫ్ ఆర్ ఓ. జోష్నాదేవి. ఇలా వెలుగులోనికి వచ్చిన సంఘటన ఒకటి మాత్రమే? వెలుగులోనికి రానివి మరిఇంకెన్నో? ఉన్నాయని ఇలాంటి సంఘటనలు జరగకుండా విధినిర్మాణ చేయాల్సిన అధికారులే! చేనుకు కంచెను ఏర్పాటు చేస్తే! కంచె చేనును మేసిన చందంగా, ఫారెస్ట్ అధికారుల తీరు ఉన్నదని? వారి ప్రయోజనం కోసం లాలూచీపడి,ఆర్థికంగా స్థిరపడడానికి, అడవులు సైతం అంతరించి పోవడానికి కారణం అవుతున్నారని, ఇప్పటికే అడవులు అంతరించిపోయాయని, ఉన్న కాస్త ఈ అడవి ప్రాంతాన్నైనా సౌరక్షించాల్సిన ఫారెస్ట్ అధికారులే, సక్రమంగా విధులు నిర్వహించకుండా, అడవులు అంతరించి పోవడానికి కారణం అవుతున్నారని, మేధావులు విద్యావేత్తలు రాజకీయ విశ్లేషకులు, మూడు మండలాల ప్రజానికం నిశితంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మహబూబాబాద్ జిల్లా ఫారెస్ట్ ఉన్నతాధికారులు, నిద్రమత్తును వదిలి, పర్యవేక్షణలను విస్తృతంగా చేపట్టి, అటవీ ప్రాంతాలను పరిరక్షించాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## నాగారం మండలం కేంద్రం గా సహకరించాలి

### సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ శ్రీనివాస్ నాయక్

నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ పిసిసి సభ్యులు నెక్కొండ మండల ముద్దుబిడ్డ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా తెలంగాణ సామాజిక జాతీయ భావం గల నికార్సైన ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ దుశ్శాల్వతో సన్మానిస్తూ ... అభివృద్ధికి వెలివేయబడ్డ గ్రామం నాగారం పరిసర గ్రామాలను కలుపుకొని మండల కేంద్రం చేయాలని సవినయంగా విన్నవించానని రంజిత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.. నాగారం అంటే ఒకప్పుడు ఆర్థిక పరిపుష్టి కాకతీయ గ్రామీణ బ్యాంకు తో జలసిరి సంపద ఉన్న గ్రామం అని, ఈరోజు అభివృద్ధి దేవుడెరుగు?? నేడు నిరుద్యోగ దుర్భర, దారిద్రానికి దిగజారిందని అంతేకాకుండా మహబూబాద్, నర్సంపేట మధ్యలో హద్దుగా ఉందని ఈ కష్టాలు తెలిసి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తో పాటు గ్రామ అల్లుళ్ళు పెద్ది



సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి మండల కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తారని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ తో పాటు నాగారం గ్రామ ప్రజలు సవినయంగా కోరుతూ ఆశిస్తున్నారు.

# గోవా కట్టే మేసేల్లతో ప్రత్యేక సమావేశం అయినా శంషాబాద్ మండల సిపిఐ పార్టీ నాయకులు

### బిల్డింగ్లపై పనిచేస్తున్న మేస్త్రిలు తప్పనిసరిగా సేఫ్టీ గాడు (సేఫ్టీ బెల్ట్, హెల్మెట్) వాడాలి

### శంషాబాద్ మండల కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్రగిరి

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో శంషాబాద్ మండల పరిధిలో గోవా కట్టే వద్ద సిపిఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్రగిరి,యూనియన్ మండల కార్యదర్శి గిలక రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం. కార్యక్రమంలో,పాల్గొన్నవారు,వెంకటయ్య, హనుమంతు, శీను, సత్తయ్య, రవి,తదితరులు.సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు:బిల్డింగ్లపై పనిచేస్తున్న మేస్త్రిలు తప్పనిసరిగా సేఫ్టీ గాడు (సేఫ్టీ బెల్ట్, హెల్మెట్) వాడాలని స్పష్టం చేశారు. ప్రమాదాల సమయంలో బాధ్యత ప్రభుత్వంతో పాటు కార్మిక సంఘాలదని గుర్తు చేశారు.ప్రతి కార్మికుడు వ్యక్తిగత బీమా (ఇన్సూరెన్స్) చేయించుకోవాలని, అది వారి కుటుంబాలకు భద్రతగా నిలుస్తుందని సూచించారు.,కార్మికులకు న్యాయమైన వేతనం, మెరుగైన పనివాతావరణం, మరియు పౌష్టికాహారం అందించాలన్న డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని నిర్ణయించారు.మండలంలోని ప్రస్తుత సమస్యలు, కార్మికుల ఆర్థిక భద్రతపై,ప్రత్యేకంగా,చర్చించారు.భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, కార్మికుల సమస్యల పరిష్కారానికి



ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించారు.సిపిఐ పార్టీపై విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశం ద్వారా కార్మికుల అభివృద్ధికి, వారి హక్కుల కోసం మరింత చైతన్యకరమైన కార్యక్రమాలకు పునాది వేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తి చేయాలి

### - మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేట, జనవరి 10 (తెలంగాణ పత్రిక): గత కొన్ని రోజులుగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఎల్1 లాగిన్ యందు పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ అన్నారు. సిబ్బంది పది రోజులలో ఎల్1 లాగిన్ లోని అప్లికేషన్లు అన్నీ కూడా పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నారని, సుమారు 32 మంది గ్రూప్ ఫోర్ నందు నియమింపబడ్డారని.. అందరూ కూడా ఉన్నత విద్యావంతులు ఉన్నారని..వారందరినీ ఉపయోగించుకుని రోజు అధికంగా అప్లికేషన్లను పరిష్కరించవచ్చునని తెలిపారు. గతంలో ప్రజలు ఇది నిరంతరం జరిగే కార్యక్రమంగా భావించటం జరిగింది... మార్చి 31 లోగా పూర్తి చేయవలసి ఉందన్నారు. సీడిఎంఏ మరియు డిటీసీపి ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన పనులను 31 మార్చి 2025 లోపు పూర్తి చేయాలని చెప్పారు. పట్టణ ప్రజలు సకాలంలో ఫీజు చెల్లించడంలో మరియు వారి దరఖాస్తు పరిష్కరించుకోవడంలో విఫలమైతే.. ఆ తరువాత రెండు మూడు రేట్లు ఫీజు చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. పుర ప్రజలంతా మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ త్వరితగతిన తమకు సంబంధించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రుసుము చెల్లించి పూర్తి చేసుకోవాలని కమిషనర్ సూచించారు. అవసరమైనన్ని లాగిన్ లను ఎల్1 నందు తీసుకోవడం జరుగుతుందని మరియు ఎల్2 లాగిన్ లో అప్లికేషన్లోని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన నోడల్ అధికారి

మల్లాపూర్ జనవరి 10 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు అలాగే మత్తు పదార్థాలకు బానిస కావద్దని వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు అదేవిధంగా విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే విధంగా ఎక్కువగా శ్రమపడి వాటి ఫలితాలను సాధించి మీ తల్లిదండ్రులకు ఊరికి మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే రాబోయే వార్షిక పరీక్షలకు అందరూ సన్నద్ధమై ఉండాలని ఇష్టపడి కష్టపడాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సమయాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ప్రతి నిమిషం సద్వినియోగపరుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి తెలంగాణలో సంక్రాతి పండుగ సెలవులు.





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 10)తెలంగాణ రాష్టంలో పాఠశాలలకు జనవరి 11-01-2025 నుండి ప్రభుత్వం ప్రకటించిన సంక్రాతి సెలవులు ప్రారంభంకాన్నునాయి 14 బోగి 15 మకర సంక్రాతి 16 కనుమ సందర్బంగా పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసి ప్రకటించారు శనివారం నాడు ఈసారి ఏకంగా 8 రోజులు సెలవులు ప్రకటించారు. తిరిగి పాఠశాలలు 20-01-2025 సోమవారం నాడు ప్రారంభంకాన్నునాయి

## వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 10 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కేంద్రంలోని అతి పురాతన దేవస్థానం గా భారత దేశంలోనే 700 సంవత్సరాలుగా అఖండ దీపంతో వెలుగుతున్న శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ఉదయం 4 గంటల సమయం నుండి భక్తులుకు ఉత్తర ముఖం ద్వారా స్వామివారు దర్శనమిచ్చారు ఉదయం నుండే మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శనం చేసుకున్నారు ఈ పర్వదినాన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూల అలంకరణతో ఆలయాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దారు ఆలయానికి వచ్చిన భక్తుల కోసం పాలు పండ్లు అందించారు అనంతరం ఆలయ చైర్మన్ మల్లుగారి నర్సాయ గౌడ్ మాట్లాడుతూ ఈ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని అతివృష్టి అనావృష్టి రాకుండా చూడాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలాగా శ్రీ సీతారామచంద్ర ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నానని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మల్లుగారి నర్సయ్య గారు అన్నారు

## ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి ముగ్గులు

కేసముద్రం ప్రతినిధి, జనవరి 10( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల యందు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఎంతో అంగరంగ వైభవంగా పాఠశాల ఆవరణంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. అందులో భాగంగా సంక్రాంతి సాంప్రదాయాలు గంగిరెద్దులు భోగిమంటలు గొబ్బెమ్మలు తో అలంకరించి విద్యార్థుల నృత్యాలను తిలకించారు. ఉత్తరాయణం నుంచి దక్షిణాయంలోకి ప్రవేశించి మకర రాశిలోకి రావడంలో సంక్రాంతి పండుగ చాలా గొప్పదని మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ పాఠశాల చైర్మన్ శిరీష స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్, బండారు దయాకర్, గండి శ్రీనివాస్, చందా గోపి, ఉపాధ్యాయులు నరసయ్య సురేందర్ వీరబాబు దుర్గాప్రసాద్ చంద్రశేఖర్ శ్వేత శ్రీదేవి ప్రవళిక కరుణాపాయి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

**20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన.**
**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 10 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తథ్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ గౌరవ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గారికి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం



చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు. విమానాశ్రయం ఏర్పాటు కోసం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రహదారులు, భవనాల శాఖ మంత్రి గౌరవ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారి సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేందుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## తల్లి తండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఆర్థిక సహాయం...



మల్లాపూర్ జనవరి 10 2025 (తెలంగా పత్రిక)స్థానిక మల్లాపూర్ మోడల్ స్కూల్ నందు టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులు రామ నిఖిల మరియు మానాల సాయి హర్షిని ఇద్దరు విద్యార్థినిలు వాళ్ల తండ్రులను వేర్వేరు ప్రమాదాలలో కోల్పోవడం జరిగింది ఆ కుటుంబానికి బాసటగా మోడల్ స్కూల్ సిబ్బంది మరియు పిల్లలుకలిసి చెరో 12 వేల ఆర్థిక సహాయం చేశారు.మొత్తం 24 వేల ఆర్థిక సహాయాన్ని ప్రిన్సిపల్ భూమేష్ మరియు సిబ్బంది అందజేశారు .. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్ వెంకటేష్ మధుమోహన్ షబ్బీర్ లో పాల్గొన్నారు

## బీజేపీ నర్సంపేట రూరల్ పట్టణ అధ్యక్షులు గ తనుగుల అంబేద్కర్ నియామకం



నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వం -2024లో భాగంగా నర్సంపేట పట్టణ నూతన అధ్యక్ష పదవి ఎన్నికలో నాపై నమ్మకం ఉంచి సహకరించిన నన్ను ఎన్నుకున్న నర్సంపేట రూరల్ నుండి బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు మరియు పార్టీ నాయకులకు అలాగే నాపై నమ్మకం వుంచి నన్ను నియమించిన వరంగల్ జిల్లా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేముల నరేందర్ రావు అన్నకి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి కి, బంగారు శృతి అక్క కి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ కి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కి అందరికీ పేరు పేరున నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు.

## జమ్మికుంట శివాలయంలో ఎసిపి దంపతుల ప్రత్యేక పూజలు



హుజురాబాద్ జనవరి 10 (తెలంగాణ పత్రిక)ముక్కోటి ఏకాదశి సందర్భంగా జమ్మికుంట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శివాలయంలో నిర్వహించబడుచున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ దంపతులు మరియు జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. తదనంతరం అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు హుజురాబాద్ ఏసిపి కి మరియు జమ్మికుంట సిఐ కి శాలువాలతో సన్మానించడం జరిగినది.

## ఆలయ చైర్మన్ శింగిరి కొండ మాధవశంకర్ ఇరుముడి స్వీకరణ



నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం యందు ఈరోజు జనవరి 10 2025 శుక్రవారం రోజున ఉదయం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ అర్చకులు ఫ్రాన్స్ సతీష్ తివారి పూజ నిర్వాహణలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఇరుముడి స్వీకరించడం జరిగింది 45 రోజులు మాల దీక్షలో ఆలయం నందు తెలంగాణ స్టేట్ పలు జిల్లాల గ్రామాల నివాసితులు ఇతర దేశాల యందు అనేక విధాలుగా ఉన్న భక్తులు మన తెలంగాణ రాష్ట్రం జిల్లాల గ్రామాల భక్తులకి మాలదర స్వాములకు అనేక దాతలుచే 43 రోజులు మహా అన్నదానం నిర్వహిస్తూ పడిపూజలు పల్లి వేట పంపారట్టు శబరిమలై మురిపిస్తూ కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది చే విజయవంతంగా ముగించుకొని ఈరోజు ఇరుముడి స్వీకరించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు శింగిరికొండ ఆండాలమ్మ రజని శీతల్ మాదరాపు చంద్రశేఖర్ గుప్తా దోమకుంట్ల సదానందం సింగిరికొండ రామ్ రాజ్ చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా వజినే పెల్లి వెంకటేశ్వర్లు శారద శ్రీనివాస్ చెంచారావు మల్యాల రాజు దేశి రాము లచ్చమ్మ కన్నయ్య పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ గ్రామం డెవలప్ మెంట్ కొరకు 20 లక్షలు మంజూరు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10అంకాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కి కృతజ్ఞతలుతెలియజేస్తూ 20లక్షలు మంజూరు అయింది అని 10లక్షల రూపాయలతో స్మశాన వాటికకు సీసీ రోడ్డు వేయడం జరుగుతుందని మిగతా పది లక్షలతో సిసి రోడ్లు లేని కాలనీలోకి రోడ్డు వేయడం జరుగుతుందని అంకపూర్ గ్రామానికి ఎమ్మెల్యే ఎల్లవేళలా అండగా ఉంటారని తెలిపారనినాయకులు తెలిపారుఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు సల్ల మోహన్ రెడ్డి,కార్యదర్శి సాగర్,సర్బిర్యల్ రాజా రెడ్డి,బద్దం నర్సారెడ్డి,పైడి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సుందరగిరిలో వైభవంగా
# ముక్కోటి ఏకాదశి వేడుకలు

**- ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శనం**
**- జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు.**





చిగురుమామిడి,జనవరి10(తెలంగాణ పత్రిక):ముక్కోటి ఏకాదశి వేడుకలు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఈవో కొండపర్తి రాజ్ కుమార్,ఆలయ చైర్మన్ చొల్లేటి శంకరయ్యల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శేషం నర్సింహాచార్యులు,అర్చకులు సుధీర్ చార్యులు,నవీన్ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. శుక్రవారం ఉదయం 4 గంటల నుండే స్వామి వారి దర్శనానికి భక్తులు భారీ ఎత్తున బారులు తీరారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు,ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల అపారనమ్మకం ఉండడంతో ఈ పుణ్య రోజున వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని దర్శించుకుంటే అన్ని శుభాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు.
స్వామి వారిని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో బాస మధుసూదన్, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు యాదవ్,మాజీఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి,ఆలయ ధర్మకర్తలు గందె రాజయ్య,పూల లచ్చిరెడ్డి, దుబాల శ్రీనివాస్,బంక గట్టుమల్లు యాదవ్,మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సింగల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో బాస మధుసూదన్, సైదాపూర్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు చందా శ్రీనివాస్,దేవస్థానం మాజీ చైర్మన్ లు తాళ్ళపల్లి రాజయ్య,తాళ్ళపల్లి సంపత్,గందె సంపత్,సింగల్ విండో డైరెక్టర్ తాళ్ళపల్లి తిరుపతి గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్,జిల్లా నాయకులు ముత్యాల సంజీవరెడ్డి,వంగర మల్లేశం,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల మల్లికార్జున్,ఎనగందుల శివకుమార్, పైడిపల్లి అంజయ్య, నిజానం శ్రీనివాస్, గుండెకారి మాధవ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వడియాల సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీకి న్యూట్రిషన్ కిట్ పంపిణీ చేసిన కత్తి కార్తిక



దుబ్బాక ప్రతినిధి, జనవరి10(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన ఎయ్యా శిరీష గర్భిణి స్త్రీకి శుక్రవారం టీమ్ కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీర సారేతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ న్యూట్రిషన్ కిట్ అందించారు. ఈ సంధర్భంగా కత్తి కార్తిక మాట్లాడుతూగర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఉండి తల్లి ఆరోగ్యంతో పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలన్నారు.ఈకార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మనాభుని పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, శ్రీనివాస్, లింగం, శ్రీకాంత్, భాస్కర్, కామోజీ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలు, గారడి గ్యారంటీలతో కాలయాపన



నంగునూరు, జనవరి 10 (తెలంగాణ పత్రిక):అబద్ధపు హామీలు, గారడి గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి అన్నారు. తెలంగాణలో రైతులు ఎదురకొంటున్న సమస్యలపై బిజెపి కిసాన్ మోర్చా నంగునూర్ మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో గారడి గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి రైతులకు ఇచ్చినహామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు.తక్షణమే రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసి, రైతులకు ఇస్తానన్న రైతు భరోసా రూ. 15000 లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలుచేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టి ప్రభుత్వాన్ని గద్ద దింపే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జె. రజినికర్ రెడ్డి, అమిరిశెట్టి ప్రవీణ్, కొల సతీష్ గౌడ్, యాదయ్య, గంధం పరమేశ్వర రెడ్డి, కత్తుల పరమేశ్వర రెడ్డి, భాస్కర్ గౌడ్, గుంటిపల్లి రాజశేఖర్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మార్కంటి ఏగొండ, గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, పంజా బాలయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం ఎటువంటి అంశాలు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ పూర్తి చేయాలని, ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసా విడుదల చేయాలని, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు చెల్లించాలని, రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్, గజ్వేల్ మండల కిసాన్ మోర్చా పంజా బాలయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమ రాణి, మహిళా మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు మంతూరి మమత, భక్తమాల, మోర్చా జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు నాయని సందీప్, మైస విజయ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి అయిల మహేందర్, కిసాన్ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు గుంటూరు రమేష్, స్వరోజి, బీజేపీ నాయకులు ప్రభాకర్, బాలకోటి, గజ్వేల్ పట్టణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ సాయి గౌడ్ అనిల్ బజరంగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దర్జీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నర్సారెడ్డి





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని మేరు (దర్జీ) సంఘం అధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తోముకుంట నర్సారెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దర్జీ సంఘం ప్రతినిధులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుపల్లి జెడ్పిహెచ్ఎస్ లో విజ్ఞాన ప్రదర్శన
## - టీవైఆర్ ఫౌండేషన్ విజ్ఞాన దర్శిని ఆర్వర్యంలో

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీవైఆర్ ఫౌండేషన్ విజ్ఞాన దర్శిని ఆర్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలు, బీరువాలు అందిస్తున్నమని అన్నారు. వీటి ద్వారా పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శినిరాష్ట్ర అధ్యక్షులు రమేశ్ సమాజంలో జరుగుతున్న మూడ ఆచారాలు, మూడ నమ్మకాలు వాటిని నిర్మూలించుటకు పలు విజ్ఞాన ప్రదర్శన ఎర్పాటు చేసి విద్యార్థలను చైతన్య పరిచారు. టివైఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టా రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ,శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అర్జున్, అబ్దుల్ రిఫిక్, కవిత, ప్రసన్నలక్ష్మి, విద్యార్థిని విదార్థులు పాల్గొన్నారు.



# ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యం

### - మోకు దెబ్బ నూతన సంవత్సరం 2025 క్యాలెండరు ఆవిష్కరణ
### - మోకు దెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తులు ఐక్య పోరాటాలు చేసినప్పుడే తమ హక్కులు సాధ్యమవుతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నల్లబెల్లి మండల కేంద్రం లోని గౌడ కులస్తుల ఆరాధ్యుడైనా శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం ఆవరణలో మోకు దెబ్బ నూతన సంవత్సరం 2025-25 క్యాలెండరు ను శుక్రవారం మోకుదెబ్బ రమేష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు తమ సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ వెన్నంటి ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు అత్యధిక స్థానల్లో పోటీ చేయడంతో పాటు గెలిచి తమ సత్తా చాటాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే గౌడ అభ్యర్థులను గౌడ కులస్తులు ఓటీసి గెలిపించి ఐక్యతను చాటాలాన్నారు. గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ కృషి చేస్తుందని పేర్కొన్నారు. గౌడ కులస్తులు రాజకీయ, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాల్సిన అవసరం ఎంతయినా ఉ ందన్నారు. నియోజకవర్గంలో బీసీ లలో మెజారిటీ సామాజిక వర్గమైన గౌడ కులస్తులు ఐక్యత లేని కారణంగా అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యంగా ఉండి మన హక్కులు మనం సాధించుకోవాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. మోకుదెబ్బనల్లబెల్లి మండల అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్, జిల్లా నాయకులు తడుక అశోక్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చిక రవీందర్ గౌడ్,మండల కోశాధికారి ముత్యాల కుమార్ గౌడ్,కోటగిరి నారాయణ గౌడ్,పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రచార కార్యదర్శి ముత్యాల రాజేందర్ గౌడ్, నాగపూరి సాగర్ గౌడ్, సట్ల రమేష్ గౌడ్,చిర్ర రమేష్ గౌడ్,నల్ల బెల్లి, నాగరాజు పల్లి, కన్నారావు పేట, రామతీర్థం, గుండ్ల పహాడ్,గాదెగోని రమేష్ గౌడ్, ఉట్కూరి రమేష్ గౌడ్,సట్ల వెంకట్ గౌడ్,తండ రాజు గౌడ్,కంకటి రమేష్ గౌడ్, ముత్యాల సాంబయ్య గౌడ్, ఎరుకొండ రాజాలు గౌడ్, తడుక బీం గౌడ్, మేడిపల్లి ఐలయ్య గౌడ్, నాతి రాజేందర్ గౌడ్, చుక్క సాంబయ్య గౌడ్, గాదెగోని శ్రీధర్ గౌడ్, కొయ్యల అశోక్ గౌడ్, బూర రామన్న గౌడ్, సుధగాని శంకర్ గౌడ్,నాతి వినయ్ గౌడ్, మేడిపల్లి లక్ష్మయ్య గౌడ్, ఉట్కూరి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత







**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 10)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వలన ప్రజలకు ,ముఖ్యముగా ఆడ బిడ్డలకు ప్రయాణం అసౌకర్యం గా మారింది మరియు పై చదువుల కోసం వందల మంది విద్యార్థులు ప్రైవేటు వాహనాలలో వెళ్లి రావడం జరుగుతుంది .మన ప్రజా ప్రభుత్వం లో ఆడబిడ్డల కోసం మహాలక్ష్మి పథకం లో భాగముగామా గ్రామ ఆడబిడ్డల కు బస్సు సౌకర్యం లేనందున ఎటువం టి లబ్ధి జరుగుతలేదు కావున మా యందు దయతలచి వేములవాడ నుండి అయ్యోరుపల్లి ,రామన్నపేట, రత్నంపేట, దేశాయిపల్లి నుండి కరీంనగర్ వరకు రోజు 3 ట్రిప్ లు ఉదయం , మధ్యానం సాయంత్రం ,బడి,కాలేజీ పిల్లలు మరియు గ్రామ ఆడబిడ్డలు మరియు వయోజన వృద్దులప్రయాణ సౌకర్యం కోసం తక్షణమే బస్సును ఏర్పాటు చేయగల రుని గ్రామ ప్రజల తరుపున మనవి. రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ ఆధ్వర్యం లో వేములవాడ డిపో మేనేజర్ కి గ్రామస్థుల తో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.స్ సీనియర్ నాయకులు గడ్డి మల్లేశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు అక్కనపల్లి ఉపేందర్, టీజీస్ ఆర్టీసీ ఆఫీసర్ ఆర్ లక్ష్మిరాజం, కార్యదర్శి ఎన్ బాలరాజు, కన్నం లచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డి ఆనందం, భక్తపురం వీరేశం, యాస అనిల్, గడ్డి శ్రీకాంత్,గోల్కొండ రాకేష్, గడ్డి కమలాకర్, లింగంపల్లి సతీష్,ఉగిలే పవన్ కల్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# శంషిబాద్ మున్సిపాలిటీలోని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

### విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ తమ ప్రతిభను చాటాలి
### ప్రిన్సిపల్ ఫాదర్ బి. ఆనంద్





**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్** మున్సిపాలిటీలోని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు,నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ బి. ఆనంద్ ఆధ్వర్యంలో జరిగినవి. ఈ సందర్భంగా, విద్యార్థినులు రూపొందించిన రంగవల్లికలు (ముగ్గులు) అందరినీ ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు, పతంగులు అందజేయడం జరిగింది. ఫాదర్ బి. ఆనంద్ మాట్లాడుతూ, "విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ తమ ప్రతిభను చాటాలని" సూచించారు. ఆయన చెప్పారు, "పట్టుదల మరియు ఉన్నత లక్ష్యాలు విద్యార్థి దశ నుంచే ఏర్పరచుకుని, వాటిని సాధించాలని" ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మకతను ప్రదర్శించే ప్రత్యేక వేదికగా నిలిచింది. సంక్రాంతి పండుగ ఆనందానికి, సంస్కృతి పరిరక్షణకు కూడా ఒక చక్కని అవధానమైంది. పాల్గొన్న వారు..ఫాదర్ బి. ఆనంద్, పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులుఈ కార్యక్రమం స్కూల్లో ఆనందాన్ని మరియు సంస్కృతిని పెంచే ఒక ప్రత్యేక అవకాశమైంది.

# ఆరుగురు నిందితుల రిమాండ్



**నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 10 ఆర్మూర్:** ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు కేసుల్లో ఆరుగురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ బస్వారెడ్డి తెలిపారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 8న ఆర్మూర్ కమల నెహ్రూ కాలనీలో మైలారం సోమేష్ అనే వ్యక్తిని హత్య చేసిన ఘటనలో సత్యనారాయణ, రవి, రాజులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 8న ఆర్మూర్ లోని ఓ వైన్స్ షాపు షెట్టర్ పగులగొట్టిన ఘటనలో ఆదిలాబాద్ కు చెందిన రవి, షేక్ షూబ్, గణేశ్ ముగ్గురు నిందితుల అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ముగ్గురు డిచ్ పల్లి, జగిత్యాల్, ఆర్మూర్ ప్రాంతాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి ఒక కారు, రెండు బైకులు, రూ. 2వేల నగదు, విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని డీసీపీ తెలిపారు.

సమావేశంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సై తిరునగర్ గోవింద్, మహేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పతంగుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10** నగరంలోని పతంగుల దుకాణాలపై శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రెండో టౌన్ పరిధిలోని పలు షాపులపై సీఐ అంజయ్య, సిబ్బంది దాడిచేసి 10 చైనా మాంజా బాబిన్లను స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం టూ టౌన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

# హామీలను విస్మరిస్తే ప్రజాక్షేత్రంలో పోరు ఉధృతం. కాంగ్రెస్ పాలనలో ఆగమైన ఆదివాసి గూడేలు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10**కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఆదివాసి గూడేలు ఆగమయ్యాయని, అనేక సమస్యల సుడిగుండంలో ఆదివాసీలు జీవిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కేవలం హామీలు ఇవ్వడం, ప్రకటనలు చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆదివాసి హక్కులు, సమస్యలపై పోరాట ఫలితంగానే శుక్రవారం నాడు ఆదివాసి సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారని తెలిపారు. తూతూ మంత్రంగా హామీలు ఇచ్చి చేతులు దులుపుకోవద్దని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఆదివాసిల విద్యా , వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ప్రధానంగా అనేక సీజనల్ వ్యాధులతో ఆదివాసీలు సతమతమవుతున్నారని, కానీ వారికి సకాలంలో వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధుల కారణంగా అనేకమంది మరణించినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని అన్నారు. ఆదివాసీ పిల్లలకు విద్యను అందించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాలు కుదేలయ్యాయని, దాంతో గురుకులాల్లో చదువుకోవాలంటే విద్యార్థులు భయపడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. మరి ముఖ్యంగా గురుకులల్లో విషాహారం తిని విద్యార్థులు మృతి చెందుతున్న కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఐటిడిఏ వ్యవస్థను పటిష్టం చేసి ఆదివాసి బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల కోసం, వారి సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసిన ఎస్సై అరుణ్ కుమార్

### -ఎన్ ఆర్ ఐ దాసరి రాజారెడ్డి...డి ఆర్ ఆర్ ఫౌండేషన్



**నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా నర్సంపేట మండలం దాసరి పల్లె గ్రామానికి చెందిన ఎన్నారై దాసరి రాజారెడ్డి...డి ఆర్ ఆర్ ఫౌండేషన్ స్థాపించి గత మూడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా గ్రామంలోని నిరుపేద వృద్ధులకు చలికి తట్టుకునే విధంగా దుప్పట్లను రూరల్ ఎస్సై అరుణ్ కుమార్ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వంద మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ... వృద్ధులు చలిని తట్టుకునే విధంగా దుప్పట్లు పంపిణీ చేయడం ఫౌండేషన్ నిర్వాహకులు అభినందనీయులని... ఇలాంటి సేవా కార్యక్రమం చూసి మరి కొంతమంది కూడా సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన అన్నారు.

# రైతులకు బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రా..

### - నేలరోజులుగా రైతులకు అందని బోనస్..
### - నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట జనవరి 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**బోగస్ గా బోనస్..రైతుల నెత్తిన కుచ్చుటోపీ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం..సన్నాలకు బోనస్ అంటూ రైతులకు సున్నం పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం..ఉమ్మడి జిల్లాలో చెల్లించని 85.24 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు..33,958 మంది రైతులకు బోనస్ అందించకపోవడం కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనం..రైతు రుణమాఫీలో మోసం,రైతు భరోసా ఎగవేత,బోనస్ బోగస్ గా మారింది..కాంగ్రెస్ పాలనలో రైతన్న బ్రతుకును ఆగం అవుతుంది..నెలరోజులుగా రైతులు బోనస్ కోసం పడిగాపులు కాస్తున్నా పట్టింపులేని కాంగ్రెస్..రేవంత్ రెడ్డి సర్కారుకు రాజకీయ కక్షసాదింపు చర్యలు,పేదోళ్ళ ఇండ్ల కూల్చివేతలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు..ఇచ్చిన మాట ప్రకారం బోనస్ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలి..కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను ఆదుకోవడంలో విఫలమైంది . రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి చివరకు కేవలం వారికి సన్న రకాలకు మాత్రమే బోనస్ చెల్లిస్తామని వడ్లు కొనుగోలు చేసి నెల రోజులు గడిచిన రైతులకు ఇప్పటివరకు బోనస్ అందడం లేదు... యాసంగి పంటకాలం ప్రారంభమై రైతు వ్యవసాయం పనులు చేసుకుంటుంటే వారికి పెట్టుబడి సాయం కిందా అందవలసిన రైతు భరోసా అనేక షరతులు విధించి రేపు మాపు అంటూ ఆలస్యం చేస్తూనారు. రైతులు వర్షాకాలం పండించిన పంటలను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లిస్తా అని చెప్పి రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి బోనస్ చెల్లించకుండా మోసం చేస్తుంది. యూరియా కొరతా,కరెంటు కోత,రైతుబారోసా,బోనస్ అందక రైతులను గోసపెడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం,వ్యవసాయాన్ని నిర్లక్షం చేస్తున్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆర్మూర్ పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10** వైకుంఠ ఏకాదశి/ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గం ప్రజలకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పవిత్రంగా ఈ వైకుంఠ ఏకాదశి పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. మహావిష్ణు మూర్తి స్వయంగా గరుడ వాహన దారుడై ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి దర్శనమిస్తాడు అనేది ప్రజల విశ్వాసం అన్నారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశి లతో సమానమైన పవిత్రతను సంతరించుకుందున్న దీనిని ముక్కోటి ఏకాదశిగా జరుపుకుంటారన్నారు. ముక్కోటి దేవతల ఆశీర్వాదం, ఆర్మూర్ ప్రజలపై, తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ శ్రీవారిని వేడుకున్నట్లు. తెలుపుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు శాసనసభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

### టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 10తెలంగాణ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... శ్రీమహావిష్ణువు కృపతో ధనుర్మాస ఏకాదశి సందర్భాన్ని జరుపుకుంటున్న భక్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. భగవంతుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలకుఆయ ురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలగాలని,అందరూ సుఖసంతోషాలతో జీవించాలని శ్రీవారిని వేడుకున్నానని. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు

# స్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు..



**(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 10**: మండల కేంద్రం ఇనుగుర్తి లోని విజ్ఞాన హైస్కూల్లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని శుక్రవారం బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు పలు రంగులతో అందమైన ముగ్గులు వేశారు. అనంతరం కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య యాదవ్,స్కూల్ ఇంచార్జ్ ఇంచార్జ్ చంద్రమోహన్,టీచర్లు మద్దెల నీరజ, యనమల్ల అనిత, తోట అనిత ,బోళ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ విద్యార్థులకు పోలీసులు చేయూత

## ఏజెన్సీ విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన గూడూరు సిఐ బాబురావు






**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 10( తెలంగాణ పత్రిక)** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ బాబురావు శుక్రవారం కొత్తగూడ మండలం ఓటాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మరియు గంగారాం మండలం తిరుమలగండి గ్రామ పాఠశాల లను సందర్శించి, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన విద్యా విధానాలను సాంకేతికతను అందిపుచ్చుకోలేక, పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పోటీ పడలేకపోతున్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ, సకల సౌకర్యాలు కల్పిస్తూ, పూర్తి ఉచితంగా హాస్టల్ సౌకర్యంతో విద్యనందించే తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లయితే ఏజెన్సీ విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని, మంచి విద్యతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో మంచిగా స్థిరపడేందుకు దోహదం చేస్తుందన్న ఉద్దేశంతో, గురుకుల విద్యాలయాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష మరియు జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ తో పాటు మోడల్ టెస్ట్ పేపర్ల కు సంబంధించిన బుక్స్ ను విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. విద్యార్థులకు పాఠాలు బోధించి, ఆత్మీయ పలకరింపుతో పిల్లల్ని ఉత్సాహపరిచిన సీఐపుస్తకాల పంపిణీ అనంతరం సిఐ బాబురావు, విద్యార్థులకు కాసేపు పాఠాలు బోధించి వారిని కొన్ని జనరల్ నాలెడ్జ్ సంబంధించిన ప్రశ్నలు అడిగి, పిల్లలతో మమేకమై ఉత్సాహపరచడం జరిగింది. ఇచ్చిన మెటీరియల్ బాగా చదువుకొని ప్రవేశ పరీక్ష లో మంచి మార్కులు సాధించి గురుకుల విద్యాలయలలో సీటు సంపాదించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. మీరంతా నిరుపేద కుటుంబ నేపథ్యం కలవారని, మంచిగా చదువుకోవడం వల్ల మాత్రమే మీ యొక్క జీవితాలు ఉన్నతంగా ఉంటాయని, మంచిగా చదివే విద్యార్థులకు మా ప్రోత్సాహం తప్పకుండా అందిస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మరియు పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పాఠశాలకు, విద్యార్థులకు ఎలాంటి సహాయం కావలసిన అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడ ఎస్సై కుశ కుమార్, గంగారం ఎస్సై రవికుమార్, ప్రొబెషనరీ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కేసముద్రం ప్రతినిధి, జనవరి 10( తెలంగాణ పత్రిక)**జడ్పిహెచ్ఎస్ కే సముద్రం ( స్టేషన్ )పాఠశాలలో డి టి ఎఫ్ శ్రేణులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని, డి, టి, ఎఫ్, క్యాలెండర్ ఆవిష్కరణను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం భీముడు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు విపరీతముగా పెరిగిపోతున్నా యాని ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఐదు డిఏలు మరియు పి ఆర్ సి నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్, మెడికల్ రీయంబర్స్మెంట్ తదితర అమౌంటు రెండు సంవత్సరముల నుండి ఈ కుబేర్లకే పరిమితమై వారికి రావలసిన నగదు రాకుండా ఉద్యోగులు ఉపాధ్యాయులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నో హామీలిచ్చి వచ్చిన ఈ ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండల బాధ్యులు కీర్తి నాగయ్య మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించి సి పి ఎస్ ను ను రద్దు చేయాలని కోరారు. అలాగే ఎన్ ఈ పి 2020 పాలసీని వెంటనే విరమించు కోవాలని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకపోతే ఎన్ని రకాల ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు గంగుల శ్రీనివాసు, జిల్లా కౌన్సిలర్ కీర్తి నాగయ్య, డి. రవీందర్, ఎస రవి, వి హరికిషన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు

## ముగ్గుల పోటీలు, పతంగులు ఎగురవేసిన విద్యార్థులు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,జనవరి,10)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలను కన్నుల పండువగ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాలికలు రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు పతంగులు ఎగురవేశారు. ఆటపాటలతో భోగి మంటలు కాశారు. ముగ్గుల పోటీల్లో అత్యుత్తమ ముగ్గులను అందంగా వేసి , పతంగులు చాలా ఎత్తుకు ఎగురవేసి సంతోషంగా ముందస్తు సంక్రాతి పండుగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎచ్.ఎం.జి. గురుదేవ్,ఉపాధ్యాయుడు వి. రాజశేఖర్, మరియు అంగన్వాడీ టీచర్ భారతి, తదితరులు పాల్గొన్నారు

# నేడు కుకునూరుపల్లి మండలానికి నర్సారెడ్డి రాక



**కుకునూరుపల్లి, జనవరి 10,(తెలంగాణ పత్రిక):** గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూరుపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి రానున్నట్లు కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక్ష శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కుకునూరుపల్లి, బొబ్బాయిపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి, మడుపు భూంరెడ్డి తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎన్నిమెట్లెక్కినా..కానా రావేమయ్యా..

## మోకాళ్లపై తిరుపతి మెట్లెక్కిన ఎమ్మెల్యే.



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు/ఇనుగుర్తి జనవరి 10:** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం శుక్రవారం మోకాళ్లతో తిరుపతి మెట్లను ఎక్కి మొక్కులను తీర్చుకున్నారు.ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,అన్ని విధాలుగా నియోజకవర్గం అభివృద్ధి చెందేలా అనుగ్రహం ఉండాలని సందర్భంగా స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సన్నిహితులు తెలిపారు.

# రేపు దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ

## ముఖ్య అతిథిగా హాజరు కానున్న కేంద్ర సహాయ మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు

**సిరిసిల్ల, జనవరి 10,(తెలంగాణ పత్రిక)**దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాల పంపిణీ శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇతర ఎమ్మెల్యేలు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరుకానున్నారు. మొత్తం 675 పరికరాల కోసం ఇల్లంతకుంట, బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట చందుర్తి, వేములవాడలో గత ఆగస్టులో ప్రాథమిక పరీక్షలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు.

బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి పరికరాలు, సుగమ్య కేన్ అందుల కోసం, నడవరాని వారి కోసం శారీరక దివ్యాంగుల కోసం ఆక్సిలరీ క్రచేస్,ఎల్బో క్రచేస్ పంపిణీ చేయనున్నారు.

# ఘనంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు





**జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 10)** జహీరాబాద్ నియోజకవర్గం లోని స్థానిక ఆర్ఎల్ఆర్ పాఠశాలలో సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు నృత్యాలు చేసి అలరించారు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో పేరిచారు మరియు పాలు పొంగించి సంక్రాంతి యొక్క ప్రతిష్టను చాటారు ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ జి కవిత మరియు శ్రీదేవి మరియు తోటి ఉపాధ్యాయునిరాలు పాల్గొన్నారు

# వార్షిక పరీక్షలు రాసే పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు - నేను వ్రాసిన ఉత్తరం అందిందా...**
**- మీ బిడ్డ బాగా చదువుతుండా... - మీ పిల్లల్ని పొద్దుగాల్లా 5 గంటలకు లేపి చదివించాలి...**
**- సిద్దిపేట విద్యార్థులు పది నుండే ఉత్తమ ప్రతిభ చూపాలన్నదే నా తాపత్రాయం...**
**- అన్నిటింటిలో ఆదర్శంగా ఉన్న సిద్దిపేట పదిలో ఫస్ట్ రావాలి..**
**అందులో మీ బిడ్డ ఉత్తమ ఫలితం సాధించాలి.**
**- వచ్చే మూడు నెలల టీవీలు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచండి. - విందులు, వినోదాలు, ఫంక్షన్లు, సినిమాలకు వెళ్ళనీయొద్దు... - ప్రత్యేక తరగతుల్లో స్వంత ఖర్చులతో సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేస్తా. -**
**పది విద్యార్థుల తల్లి తండ్రులతో టెలి కాన్ఫరెన్స్లో మాట్లాడిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు**



నంగునూరు/సిద్దిపేట, జనవరి 10 (తెలంగాణ పత్రిక):మార్చిలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు తల్లిదండ్రులు లు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. సిద్దిపేట నియోజకవర్గం లోని పదవ తరగతి విద్యార్థుల తల్లి తండ్రులకు శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపదవ తరగతి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని చెప్పారు." మరి కొద్ది రోజుల్లోనే మీ పిల్లలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారు. వారి చదువులో ఇది అత్యంత కీలకమైన ఘట్టం. ఇది మంచి మార్కులతో గట్టెక్కితేనే ఉన్నత చదువుల దిశగా ముందడుగు వేసే అవకాశం ఉంటుంది. లేదంటే మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి, మీ పిల్లల చదువుకు ఎలాంటి అర్థం ఉండదు" అన్నారు."మీ పిల్లలు తమ చదువుల్లో విజయం సాధించాక మీరు ఇచ్చే అభినందన కన్నా మీ పిల్లలు పరీక్షలు వ్రాసే ముందు మీరు తీసుకొనే ప్రత్యేక శ్రద్ధ ఎంతో ముఖ్యం" అని చెప్పారు.అందుకే వార్షిక పరీక్షలు ముగిసే దాకా పిల్లలపై దృష్టి పెట్టాలని కోరారు.' 'ముఖ్యంగా సెల్ ఫోన్లకు దూరంగా ఉంచండి. విందులు, వినోదాలు, ఫంక్షన్లు, సినిమాలు, టీవీల జోలికి వెళ్లకుండా చూడండి అని సూచిం చారు. "మీ ఇంటికి సంబంధించిన పనులను, వ్యవసాయ పనులు కూడా పదవ తరగతి విద్యార్థులకు చెప్పవద్దు"ని కోరారు. పోటీ ప్రపం చంలో సాదాసీదాగా కాకుండా ప్రతిభను చా టితేనే మంచి అవకాశాలు వస్తున్నాయని. మీ ఆశలకు,మీ పిల్లల ఆశయాలకు మధ్య వారధిగా నేను నిలవాలని గత నాలుగేళ్లుగా కృషి చేస్తు న్నానని తెలిపారు. దీంతో సిద్దిపేట నియోజకవ ర్గంలో చదివిన పదో తరగతి విద్యార్థులంతా అత్యధిక మార్కులు సాధిస్తున్నారన్నారు."నూటికి నూరు శాతం పాసవుతున్నారు. ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థలోనూ సీట్లు సాధిస్తున్నారని తెలిపారు. గత ఏడాది 169 మంది విద్యార్థులు సిద్దిపేట నియోజకవర్గం నుంచి సీట్లు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఉచిత ఇంజనీరింగ్ విద్యతోపాటు మంచి ఉద్యోగాలను దక్కించుకుంటున్నారు అని చెప్పారు. మీ పిల్లలు మంచి మార్కులతో పాస్ కావలనేదే నా ఆకాంక్ష .నా తపన అని పేర్కొన్నారు."నా వంతుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులతో పాటు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నాను. జిల్లా విద్యాధికారి నుండి మీపిల్లలకు చదువు చెప్పే ప్ర ధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కూడా సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు. "వారి స్కూళ్లలో సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఒక్క మార్కు కూడా తగ్గకుండా డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రతీ సబ్జెక్టుపై అవగాహన కల్పిస్తున్నాం. అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచిన మన సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో కూడా ఆదర్శంగా నిలవాలనేదే నా తాపత్రయం"అని తెలిపారు. తాను పంపిన ఉత్తరం అందిందా అని ఆరా తీశారు. "ప్రజాప్రతినిధిగా, మీ కుటుంబం లో ఒకడిగా నా వంతు ప్రయత్నం నేను చేస్తున్నాను. మీరు కూడా మీ పిల్లలను బాగా చదివించండి. చదువుతోపాటు చేతిరాత చక్కగా ఉండేలా చూడండి. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంద"ని తెలిపారు.పదో తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి పదో తరగతి పరీక్షలలో సిద్దిపేట జిల్లాలో అగ్రస్థానంలో నిలపాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కోరా రు. సిద్దిపేట నియోజకవర్గం లో పదవ తరగతి విద్యార్థుల ప్రేపరేషన్ పై జిల్లా విద్యా అధికారి, మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతోశుక్రవారం హరీశ్ రావు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మార్చి లో పదో తరగతి పరీక్ష లు ఉన్నాయని,గతంలో మాదిరిగానే ఈ సారి కుడా అదే పంథాలో పది లో ఫస్ట్ నిలవాలని పేర్కొన్నారు. "గత ఐదు ఏళ్ల నుండి పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సిద్దిపేట నియోజకవర్గం జిల్లాలో అగ్రస్థానం స్థానం లో నిలిచింది. గత సంవత్సరం సిద్దిపేట నియోజక వర్గం 99శాతం ఉత్తీర్ణత సాదించి రాష్ట్రం లో ఆదర్శం గా నిలిచింది.ఇది మీయొక్క కృషి ఫలితమే. మీ సమిష్టి సమన్వయ చొరవకు అభినందనలు. ఇదే స్ఫూర్తి,అదే పంథాతో ముందుకు వెళ్ళాలి" అని సూచించారు.



"ఇప్పటికే విద్యార్థుల తల్లితండ్రులకు మీ ద్వారా ఉత్తరాలు పంపాను. చేరు కున్నాయ"ని కుడా తెల్సింది అన్నారు. త్వరలోనే విద్యాధికారులతో పాఠశాలల వారీగా ఒక సమీక్షా నిర్వహిస్తామని చెప్పారు.వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టండి పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి కనీసం మార్కులు సాధించేలా శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులకు త్వరలోనే అల్పాహారం స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని తెలిపారు.ప్రతి 10 మంది విద్యార్థి కి ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాలి అని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలి అని కోరారు. విద్యార్థుల ఇంటికి వెళ్లి చదివించడం, వారి తల్లి తండ్రులతో ఫోన్ లో మాట్లాడి ఉదయం లేపండి, టీవీలు, ఫోన్ లకు దూరం ఉండేలా ఉపాధ్యాయుల బాధ్యత తీసుకోవాలని చెప్పారు.ఏ సబ్జెక్ట్ లో విద్యార్థి వెనుకబడి ఉన్నాడు అనేది గుర్తించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. వచ్చే రెండు నెలలు విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం మంచి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి అని కోరారు.